వరంగల్ వార్త

వరంగల్, హనుమకొండ, మహబూబాబాద్, జయశంకర్, జనగామ, ములుగు

ఆదివారం 28, ఆగష్టు 2022 16 పేజీలు


# బీజేపీ సభ సక్సెస్

2వ పేజీలో...

## కదనోత్సాహంతో కదిలి వచ్చిన కాషాయపు దండు



# కాషాయమయం

## జన సంద్రంగా మారిన ఓరుగల్లు నగరం



- బీజేపీ శ్రేణుల్లో నూతన ఉత్తేజం
- కేసీఆర్ అవినీతి కుటుంబం ఇక జైలుకే...
- కాళేశ్వరం ప్రాజెక్టు కేసీఆర్ కుటుంబానికి ఏటీఎం
- అవినీతి కుటుంబ పాలనకు చరమ గీతం పాడండి
- తెలంగాణలో ఎగిరేది కాషాయపు జెండానే : బీజేపీ జాతీయ అధ్యక్షుడు జెపి నడ్డా
- లిక్కర్ స్కామ్‌లో భాగస్వామ్యం ఉందో లేదో చెప్పు : బండి

**హన్మకొండ, ప్రభాతవార్త ప్రతినిధి :** బీజేపీ సభతో వరంగల్ నగరం కాషాయమయమైంది. తెలంగాణ రాష్ట్ర బీజేపీ అధ్యక్షులు బండి సంజయ్ చేపట్టిన మూడో విడత ప్రజా సంగ్రామ పాదయాత్ర ముగింపు సందర్భంగా శనివారం హన్మకొండలోని ఆర్ట్స్‌అండ్ సైన్స్ కళాశాల మైదానంలో ఏర్పాటు చేసిన భారీ బహిరంగ సభకు ముఖ్య అతిథిగా జెపి నడ్డా హాజరై ప్రసంగించారు. తెలంగాణ ప్రజల ఆకాంక్షలను విస్మరించి ఉద్యమ సమయంలో ఇచ్చిన హామీలను నెరవేర్చక పోగా తెలంగాణ ప్రజలపై నిజాం నిరంకుశ రాక్షస పాలనను కొనసాగిస్తూ అవినీతికి పాల్పడుతున్న కేసీఆర్ కుటుంబం జైలుకు వెళ్లడం ఖాయమని జెపి నడ్డా అన్నారు.

2 లో..



16 లో..

## కార్పొరేట్ విద్యకు ధీటుగా ప్రభుత్వ విద్య

- నాణ్యమైన విద్య కోసం ప్రతి ఒక్కరూ పని చేయాలి
- రాష్ట్ర గిరిజన, మహిళా శిశు సంక్షేమ శాఖమంత్రి సత్యవతి రాథోడ్

## దెబ్బతిన్న రోడ్లకు వెంటనే మరమ్మతులు చేపట్టాలి

-జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా

16లో...





## నేడు పోలీస్ కానిస్టేబుల్ రిక్రూట్‌మెంట్ ..

# పోటీ పరీక్ష

- అభ్యర్థులు పరీక్ష హాలులో జాగ్రత్తగా వ్యవహరించాలి
- పరీక్ష రాసే అభ్యర్థులు సూచనలు విధిగా పాటించాలి
- ఎస్పీ సంగ్రామ్ సింగ్ జీ పాటిల్

ములుగు, ఆగస్టు 27, ప్రభాతవార్త : పోలీస్ కానిస్టేబుల్ రిక్రూట్‌మెంట్ ప్రాథమిక పరీక్షను అభ్యర్థులు తగిన జాగ్రత్తలు పాటించి విజయవంతంగా రాయాలని ములుగు ఎస్పీ సంగ్రామ్ జీ పాటిల్ అన్నారు. కానిస్టేబుల్ పోటీ పరీక్ష ఈ నెల 28న ఉదయం 10 గంటల నుండి 1 గంట వరకు జరుగుతుందని, అభ్యర్థులు ఒక రోజు ముందుగానే పరీక్షా కేంద్రం చూసుకొని సరైన సమయానికి

2 లో..

# కాషాయమయం

**(మొదటి పేజీ తరువాయి..)**

ఈ సందర్భంగా నడ్డా మాట్లాడుతూ తెలంగాణలో ప్రజాస్వామ్యబద్ధంగా ప్రజా సమస్యలను తెలుసుకొనుటకు భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్ మూడో విడత ప్రజాసంగ్రామ యాత్ర చేపడితే పాదయాత్రకు వస్తున్న బండి సంజయ్‌కు ప్రజల నుండి వస్తున్న స్పందనను ఓర్చుకోలేని సీఎం కేసిఆర్ కల్వకుంట్ల కుటుంబం బండి పాదయాత్రకు పోలీసులను ఉపయోగించి అడుగడుగున అడ్డంకులను సృష్టించారని జెపి నడ్డా మండిపడ్డారు. ఉద్యమ సమయంలో తెలంగాణ ప్రజలకు, నిరుద్యోగులకు, రైతులకు, బడుగు బలహీన వర్గాలకు, గిరిజనులకు ఇచ్చిన హామీలను కేసిఆర్ విస్మరించారని కాళేశ్వరం ప్రాజెక్టు పేరుతో లక్షలకోట్ల రూపాయలను దోచుకొని మిగులు బడ్జెట్ ఉన్న తెలంగాణ రాష్ట్రాన్ని అప్పుల రాష్ట్రంగా మార్చారని కేసిఆర్ పాలనపై జెపి నడ్డా నిప్పులు చెరిగారు. తెలంగాణ రాష్ట్ర అభివృద్ధిఖి కేంద్రం నుంచి మంజూరి చేసిన నిధులను తెలంగాణరాష్ట్ర ప్రభుత్వం తమ నిధులకు అబద్ధపుప్రచరాలు చేస్తూ తెలగాణ ప్రజలను మభ్యపెడుతూ తెలంగాణరాస్ట్రానికి మోడి ప్రపభుత్వం ఏమి చేయలేదని మోసపూరిత మాటలతో తెలంగాణ ప్రజలను కేసిఆర్ మభ్య పెడుతున్నారని జెపి నడ్డా ద్వజమెత్తారు. రైతులకు రుణమాఫీ ఏమైందని మూడు ఎస్సీలకు మూడు ఎకరాల భూమి హామీ ఏమైందని డబుల్ బెడ్ రూం ఇండ్లు అందరికి కట్టించారా అని పోడు రైతులకు ఆదివాసి గిరిజన రైతులకు పట్టాలు ఇచ్చారా అని ఇంటికో ఉద్యోగం ఇచ్చారా అని జెపి నడ్డా ప్రశ్నించారు. కేంద్రం నిధులు ఇస్తుంటే కాంట్రాక్టర్ల కమీషన్ల పేరుతో కల్వకుంట్ల కుటుంబం జేబులు నింపుకుంటున్నారని కాళేశ్వరం ప్రాజెక్టు కాస్తా కేసిఆర్ కుటుంబానికి ఏటిఎంగా మారిందని అవినీతి కేసిఆర్‌కు తెలంగాణ ప్రజలు త్వరలోనే చరమ గీతం పాడటానికి సిద్దంగా ఉన్నారని తెలంగాణ రాష్ట్రంలో బిజెపి అధికారంలోకి రావడానికి ప్రజలు సిద్దంగా ఉన్నారని బిజెపి అధికారంలోకి వస్తే తెలంగాణ ప్రల ఆకాంక్షలకు అనుగుణంగా సుపరిపాలన అందిసా_్తమని తెలంగాణ కోసంఅమరులైన విద్యార్థి నేతల ఆశయాలకు అనుగుణంగా సామాజిక తెలంగాణ ద్యేయంగా ప్రజలకు సుస్థిరమైన పరిపాలన ఇస్తామని జెపి నడ్డా అన్నారు.

**ఓరుగల్లు నగరానికి కేసిఆర్ ఏం చేశాడో చెప్పాలి : కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి**

సభలో పాల్గొన్న కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రానికి, అన్ని ప్రాంతాల అభివృద్ధికి సమానంగా ప్రధానమంత్రి మోడి నిధులు కేటాయించడంలో భాగంగా రాష్ట్ర అభివృద్ధికి వేల కోట్ల రూపాయలు కేంద్రం ఇస్తే అట్టి నిధులను దారి మళ్లిస్తున్నారని తెలంగాణ రాష్ట్ర అభివృద్ధికి ప్రధానమంత్రి మోడి కేటాయించిన నిధులపై చర్చకు మేం సిద్ధం మీరు సిద్దమా అని సీఎం కేసిఆర్‌కు కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి సవాలు విసిరారు. ముఖ్యంగా హైదరాబాద్ నుండి యాదాద్రి నుండి వరంగల్‌కు వరంగల్ చుట్టు పక్కల రహదారులకు వరంగల్ ఉమ్మడి జిల్లాలను కలిపే జాతీయ రహదారులకు కేంద్రం 20వేల కోట్ల రూపాయల నిధులను ఖర్చు చేసిందని కిషన్‌రెడ్డి వివరించారు. చారిత్రాత్మకమైన ఓరుగల్లును స్మార్ట్ సిటిగా ప్రకటించి నగరాభివృద్ధికి 196 కోట్ల రూపాయలు కేంద్రం కేటాయిస్తే అవి ఎక్కడ ఖర్చు చేశారో చెప్పాలని కేంద్ర మంత్రి రాష్ట్ర ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. ఎరువులపై కేంద్రం సబ్సిడి ఇవ్వడం నిజం కాదా రాష్ట్రానికి గిరిజన యూనివర్సిటిని మంజూరి చేయడానికి కేంద్రం సిద్దంగా ఉందని దాని స్థల సేకరణలో రాష్ట్ర ప్రభుత్వం విఫలమైందని, కాకతీయుల చారిత్రాత్మక కట్టడాల అభివృద్ధికి టూరిజం అభివృద్ధికి కేంద్రం నిధులు కేటాయించడే కాకుండా రామప్ప కట్టడాలను యునెస్కో గుర్తించడం కేంద్ర ప్రభుత్వం కృషి అన్నారు. హన్మకొండ నగరంలోని చారిత్రాత్మకమైన వెయ్యి స్థంబాల ఆలయ ప్రాంగణంలోని మండపం శిథిలం అయితే రాష్ట్రంలో పరిపాలించిన గత ప్రభుత్వాలు కాని నేడు ఎనిమిదేండ్లుగా పరిపాలిస్తున్న టిఆర్ఎస్ ప్రభుత్వం కాని పట్టించుకోలేదని మండప నిర్మాణానికి కేంద్రం నిధులు కేటాయించి నిర్మాణం చేపట్టిందని డిసెంబర్ లోపల మండపాన్ని పూర్తి చేసి ఓరుగల్లు ప్రజలకు కానుకగా ఇవ్వడానికి కేంద్రం సిద్దంగా ఉందన్నారు. బిజెపి పార్టీ మత విద్వేశాలను రెచ్చగొడుతుందని కేసిఆర్ కుటుంబం టిఆర్ఎస్ పార్టీ కా ంగ్రెస్ పార్టీలు అబద్దపు ప్రచారాలు చేస్తూ తెలంగాణ ప్రజలను పక్కదారి పట్టిస్తున్నారని హిందు సమాజాన్ని కించపరిచే విధంగా ఎంఐఎంతో కేసిఆర్ దోస్తు చేస్తూ హైదరాబాద్ నగరంలో మత కలహాల కొట్టాటలకు కేసిఆర్ ప్రభుత్వం ఆధ్యం పోస్తుందని కిషన్ రెడ్డి దుయ్యబట్టారు. చారిత్రాత్మకమైన ఉద్యమాల కిల్ల పోరాటాల గడ్డ అయిన ఓరుగల్లు వేదిక నుండి పోరాటాల గడ్డ అయిన ఈ ఓరుగల్లు సభ వేదిక నుండి కేంద్రం తెలంగాణ రాష్ట్రానికి ఇస్తున్న నిధులపై చర్చకు మీ సిద్దం మీరు సిద్దమా అని కేసిఆర్ ప్రభుత్వానికి సవాలు విసిరారు. ఎన్ని అడ్డంకులు సృష్టించిన తెలంగాణలో బిజెపి పార్టీ ఎదుగుదలను అడ్డుకోలేరని కేసిఆర్ కుటుంబం చేస్తున్న అవినీతి స్కామ్‌లను పక్కదారి పట్టించడానికే సీఎం కేసిఆర్ కుట్రలు చేస్తున్నారని ఈ కుట్రలకు తెలంగాణ ప్రజలు తిప్ప కొట్టాలని కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి ప్రజలకు పిలుపునిచ్చారు.

**లిక్కర్ స్కామ్‌లో భాగస్వామ్యం ఉందో లేదో చెప్పుఎన్ని అడ్డంకులు సృష్టించిన యాత్రను ఆపలేరు : బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు బండి సంజయ్**

తెలంగాణ రాష్ట్ర సీఎం కేసిఆర్ అవినీతిపై రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్ తీవ్ర స్థాయిలో విమర్శలు గుప్పించారు. కేసిఆర్ కబర్దార్ లిక్కర్ స్కామ్‌లో నీ కూతురు కవిత భాగస్వామ ్యం ఉందో లేదో దమ్ముంటే చెప్పాలని, ఈడీ దాడులు చేసే ప్రతి కంపెనీల్లో నీ కుటుంబ హస్తం ఉందా లేదా అని కేసిఆర్‌కు రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్ ప్రశ్నించారు. మూడో విడుత ప్రా సంగ్రామ యాత్ర ముగింపు సందర్భంగా మొదటగా వరంగల్ భద్రకాళి జాతీయ అధ్యక్షులు జెపి నడ్డాతో కలిసి భద్రకాళి అమ్మవారికి మూడో విడుత యాత్రను బహిరంగ సభలో పాల్గొన్న బండి సంజయ్ అషేశ ప్రజానీకాన్ని ఉద్దేశించి మాట్లాడుతూ 21 రోజులుగా చేపట్టిన మూడో విడుత ప్రజాసాంగ్రామ పాదయాత్ర సజావుగా సాగిందని కాని ఇటీవలనే సీఎం కేసిఆర్ కూతురు కల్వకుంట్ల కవితపై ఈ లిక్కర్ స్కామ్ ఆరోపణలు వస్తున్న నేపథ్యంలో తెలంగాణ రాష్ట్ర ప్రజలను పక్కదారి పటి ్టంచి తన కుటుంబ అవినీతి నుండి తమ కుటుంబాన్ని రక్షించుకోవడానికి తాను చేస్తున్న పాదయాత్రను అడ్డుకోవాలనే అడ్డ ంకులు సృష్టించారని బండి కేసిఆర్ కుటుంబంపై ద్వజమెత్తారు. ప్రజాస్వామ్యంగా చేస్తున్న పాదయాత్ర ధర్మయుద్దంగా భావించే పాదయాత్రకు కోర్టు అనుమతి తీసుకోవాలా ఇదేనా ప్రజాస్వామ్యం అని బిజెపి కార్యకర్తలపై పోలీసులను ఉసిగొలిపి లాటి చార్జి చేయించడం బిపిపి శ్రేణులను భయబ్రాంతులకు గురి చేయడమే లక్ష్యంగా చేసుకొని సీఎం కేసిఆర్ పోలీసు వ్యవస్థను తమ జేబు సంస్థగా వాడుకుంటున్నారని తెలంగాణ ప్రజల ఆశీర్వాదంతో రాభోయే 2023 అసెంబ్లీ ఎన్నికల్లో తెలంగాణపై కాషాయపు జెండా రెపరెపలాడుతుందని కేసిఆర్ కుటుంబం అవినీతి స్కామ్‌లో జైలుకు వెళ్లడం కాయమని అనేక కుంబకోణాల కేసులు సిద్దంగా ఉన్నాయని జైలు కూడా సిద్దంగా ఉంది కాచుకో కేసిఆర్ అని బండి సంజయ్ తీవ్ర స్థాయిలో ద్వజమెత్తారు. హిందుమతాన్ని కించపరిచే విధంగా సీతా రాములను తిడుతున్న వారిని తెలంగాణలో రప్పించి 2వేల మందిని బందోబస్తును పెట్టి ముస్లిం మతాన్ని ప్రోత్సహిస్తూ హిందువులను కించపరిచే విధంగా రాక్షస పాలనను కొనసాగిస్తున్నాడని బండి ద్వజమెత్తారు. కరీంనగర్, సిద్దిపేట, బలింసా,నల్గొండ జిల్లాల్లో బిజెపి కార్యకర్తలపై తప్పుడు కేసులు పెడుతూ అక్రమ కేసులతో నిర్బంధిస్తూ మైనర్‌లని చూడకుండా పీడీ యాక్టు సైతం అక్రమ కేసులు బనాయిస్తున్నారని అక్రమ కేసులకు బయపడేదే లేదని మీరు ఎన్ని నిర్బందాలు పెట్టిన అంతకు రెట్టింపుగా బిజెపి శ్రేణులు సైనికుల్లా పనిచేసి ప్రధానమంత్రి మోడి అమీద్‌షా, జాతీయ అధ్యక్షులు నడ్డా నాయకత్వంలో తెలంగాణ రాష్ట్రంలో బిజెపి ప్రభుత్వాన్ని గద్దెనెక్కించడానికి కాషాయపు దండు సిద్దంగా ఉందని నిజాం నిరంకుశ పరిపాలనను గద్దె దించిన తెలంగాణ పౌరుషం ఉన్న ఉద్యమాల గడ్డ కాకతీయుల గడ్డ నుండి ప్రతి బిజెపి కార్యకర్త కేసిఆర్ అవినీతి పాలనను అంతమొదించడానికి కంకణ బద్దులు కావాలని బండి సంజయ్ పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. బిజెపి కార్యకర్తలకు కేసిఆర్ తాటాకు చప్పుళ్లకు పోలీసు నిర్బందాలకు లాఠీచార్జీలకు జైల్లకు బయపడరని ఇందుకు నిదర్శనమే నేడు ఓరుగల్లు సభకు ఉవ్వెత్తును కదిలివచ్చిన జన సంద్రమే నిదర్శనమని బండి అన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణరాష్ట్ర బిజెపి ఇన్‌చార్జి సునిల్ బన్సాలా, రాష్ట్ర బిజెపి నేతలు విజయశాంతి, వివేక్ వెంకటస్వామి, గరికపాటి మోహన్‌రావు, జాతీయ నాయకులు మురళీధర్‌రావు, ఎమ్మెల్యేలు రఘునందన్‌రావు, కోమటిరెడ్డి రాజుగోపాల్‌రెడ్డి, బాబుమోహన్, సినీనటి జీవిత, ఏనుగు రాకేష్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యేలు ధర్మారావు, రేవూరి ప్రకాష్‌రెడ్డి, హన్మకొండ జిల్లా అధ్యక్షురాలు రావుపద్మ, వరంగల్ జిల్లా అధ్యక్షులు మాజీ ఎమె ్మల్యే గుండేటి శ్రీధర్, రాష్ట్ర బిజెపి నేతలు కళాకారులు, బిజెపి శ్రేణులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# బీజేపీ సభ సక్సెస్

**హన్మకొండ, ప్రభాతవార్త ప్రతినిధి:**

రాష్ట్ర బీజేపీ అధ్యక్షుడు బండి సంజయ్ చేపట్టిన మూడో విడత ప్రజా సంగ్రామ పాదయాత్ర అనేక అడ్డంకులు, అవరోధాల మధ్య సాగిన యాత్ర ఎట్టకేలకు హైకోర్టు అనుమతులతో శనివారం ఓరుగల్లులోని భద్రకాళి అమ్మవారి సన్నిధిలో విజయవంతంగా ముగిసింది. జాతీయ అధ్యక్షుడు నడ్డా, కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి, ఓరుగల్లు ఉమ్మడి జిల్లా బిజెపి నేతలు రాష్ట్ర నేతలతో కలిసి బండి సంజయ్ భద్రకాళి అమ్మవారికి మొక్కులు సమర్పించిన అనంతరం తెలంగాణ ఉద్యమ నేత ప్రొఫేసర్ కూరపాటి వెంకటనారాయణ నివాసానికి చేరుకొని ప్రస్తుతం తెలంగాణలో కొనసాగుతున్న కేసిఆర్ పాలనపై ఉద్యమ నేత వెంకటనారాయణతో చర్చించారు. గత ఎనిమిదేళ్లుగా కేసిఆర్ రాష్ట్రంలో నిజాం నిరంకుశ పాలనను కొనసాగిస్తున్నారని తెలంగాణ ప్రజల ఆకాంక్షలను విస్మరించారని సామాజిక తెలంగాణ కోరుకుంటున్నారని కేసిఆర్ కుటుంబ పాలన వల్ల తెలంగాణలో ఎన్నో ఆటుపోట్లు ఎదుర్కొని ఉద్యమన్ని ఊగ్రూతులూగించిన మేదావులను, కవులు కళాకారులను కేసిఆర్ విస్మరించారని ఉద్యమనేతలకు తెలంగాణ ప్రజలకు తాము అధికారంలోకి వస్తే న్యాయం చేస్తామని తెలంగాణ ఉద్యమ మేదావులు విద్యార్థులు బిజెపి అండగా నిలువాలని నడ్డా ఉద్యమనేతలను, మేదావులను కోరారు. పలు విషాలపై ప్రొఫేసర్ వెంకటనారాయణతో తెలంగాణ ప్రస్తుత పరిస్థితులపై చర్చించారు. కాగా ఈ సందర్భంగా వెంకటనారాయణ మాట్లాడుతూ ప్రజల ఆకాంక్షలు విద్యార్థి ఉద్యమ నేతల త్యాగాలు ఫలించే విధంగా ప్రస్తుతం పరిపాలన కొనసాగడం లేదనే అభిప్రాయాన్ని మేదావులు వ్యక్తం చేస్తున్నారని వెంకటనారాయణ నడ్డా దృష్టికి తీసుకెళ్లారు. అనంతరం ఆర్ట్ ్స అండ్ సైన్స్ కళాశాల మైదానంలో జరిగిన సభలో లక్షలాదిగా తరళివచ్చిన బిజెపి శ్రేణులను ఉద్దేశించి బండి సంజయ్ మాట్లాడుతూ చారిత్రాత్మకమైన ఓరుగల్లు ఉమ్మడి జిల్లాలో తాను చేపట్టిన యాత్రకు కేసిఆర్ కుట్రలు చేసిన చివరికి ప్రజల పక్షాన ధర్మమే గెలిచిందని లక్షలాదిగా తరళివచ్చిన ప్రజలే ందుకు నిదర్శనమని మన సభను జనసంగ్రామాన్ని చూసిన సీఎం కేసిఆర్‌కు, టిఆర్ఎస్, కా ంగ్రెస్ శ్రేణులకు ముచ్చెమటలు పడుతున్నాయని బండి సంజయ్ అన్నారు. నిజాంనిరంకుష పాలనపై ఎదరొడ్డిన నిలిచిన తెలంగాణ ప్రాంతంలోని పోరాటాల గడ్డ అయిన కాకతీయ నగరం గత ఉద్యమాలను స్పూర్తిగా తీసుకొని కేసిఆర్ కుటుంబ అవినీతిని అంతమొందించడానికి ప్రజలను చైతన్యవంతం చేయడానికి బిజెపి కార్యకర్తలు ప్రజాస్వామ ్య యుతంగా ధర్మయుద్దం చేయాలని బండి సంజయ్ పిలుపునిచ్చారు. తెలంగాణ ప్రజల ఆకాంక్షలను సీఎం కేసిఆర్ తన ఎనిమిదేళ్ల పాలనలో నెరవేర్చారా ఉద్యమ సమయంలో దళితున్ని ముఖ్యమంత్రిని చేస్తానన్నారు. చేశారా? దళితులకు మూడు ఎకరాల భూమి ఇస్తానన్నాడు ఇచ్చాడు? ఇంటికో ఉద్యోగం ఇచ్చారా? గిరిజన పోడు రైతులకు సాగుపై హక్కులు కల్పించి పట్టాలు ఇస్తానని చెప్పిన మాట ఏమైంది..? లక్ష రూపాయల రైతు రుణమాఫి ఎక్కడ పోయిందని, డబుల్ బెడ్‌రూం ఇండ్లు ఎక్కడ కట్టారో ఎందరికి ఇచ్చారో చెప్పాలని బండి సంజయ్ కేసిఆర్ ప్రభుత్వంపై నిప్పులు చెరిగారు. ప్రతి కంపెనీలో కేంద్రబృందాలు ఈడి చేపట్టిన ప్రతి కంపెనీల్లో అక్రమాల్లో నీ కొడుకు కేటిఆర్‌కు బాగస్వామ్యం లేదా అని బండిప్రశ్నించారు. డిల్లీ లిక్కర్ స్కామ్‌కు నీ కూతురు కవితకు భాగస్వామ్యం ఉంది నిజం కాదా అని, బండి సీఎం కేసిఆర్‌ను ప్రశ్నించారు. ఎందరో విద్యార్థుల ఉద్యమ నేతలు ఆత్మబలిదానాలు చేసుకుంటే కేంద్రంలో బిజెపి ప్రభుత్వం మద్దతుతో సంబండ వర్గాల పోరాటంతో సాధించిన తెలంగాణ రాష్ట్రం కల్వకుంట్ల కుటుంబం ఒక్కడికి సొత్తు కాదని సీఎం కేసిఆర్ గుర్తుంచుకోవాలన్నారు. నాడు పార్లమెంట్‌లో బిజెపి మద్దతు లేంది తెలంగాణ వచ్చిందా అని కేసిఆర్‌ను బండి ప్రశ్నించారు. సాధించుకున్న తెలంగాణను అప్పుల రాష్ట్రంగా మారుస్తూ కుటుంబ ఖజానా కోసం ప్రాజెక్టులపై కమీషన్‌పై కకృత్తి పడుతూ లక్షల కోట్ల రూపాయలను దండుకున్నది నిజం కాదా నాడు ఉద్యమ సమయంలో నీ కుటుంబ ఆస్తులెన్ని ఇప్పుడు మీ ఆస్తులెన్నో తెలంగాణ ప్రజలకు చెప్పాలని బండి సంజయ్‌కు చెప్పాలన్నారు. త్వరలోనే అవినీతి కుట్రలు బయటపెడుతామని కేసిఆర్ కుటుంబం జైలుకు పోవడానికి సిద్దంగా ఉండాలని బండి విరుచుకుపట్టాడు. ఊహించనంత ఓరుగల్లు భహిరంగ సభకు భారీగా ప్రజలు తరళి రావడంతో ఓరుగల్లు సభ సూపర్ హిట్ అయింది. దారులన్ని బిజెపి ఓరుగల్లు సభ వైపే ఓరుగల్లు నగరమంతా కాశాయమై వేలాదిగా కాశాయదండు కదిలిరావడంతో సభ సక్సెస్‌తో బిజెపి శ్రేణుల్లో నూతన ఉత్తేజం అలుముకుంది.

# నేడు పోలీస్ కానిస్టేబుల్ రిక్రూట్‌మెంట్ పోటీ పరీక్ష

**(మొదటి పేజీ తరువాయి..)**

చేరుకునేట్లు రవాణా ఏర్పాట్లు చేసుకోవాలని ఉదయం 9 గంటల వరకే పరీక్షా కేంద్రానికి చేరుకోవాలని ఆయన తెలిపారు. ఒక్క నిమిషం ఆలస్యమైనా అభ్యర్థులను పరీక్షా కేంద్రంలోకి అనుమతించబోమని, పరీక్షా కేంద్రానికి బ్యాగులు, సెల్ ఫోన్లు, స్మార్ట్ ఫోన్లు, వాచ్‌లు, క్యాలిక్యూటేటర్లు ఇతర ఎలక్ట్రానిక్ పరికరాలు తీసుకురావద్దని అన్నారు. పరీక్షా రాసే అభ్యర్థులు తమ వెంట పరీక్ష హాల్ టికెట్ పై పాస్ పోర్టు సైజ్ అంటించుకోవాలని, హాల్ట్ టికెట్‌లో అన్ని వివరాలు సరిచూసుకోవాలని, హాల్ టికెట్‌తో పాటు ఇతర ఐడింటిటి ప్రూఫ్‌లు అవసరం లేదని, పరీక్షకు హాజరైన అభ్యర్థులు విధిగా బయోమెట్రిక్ హాజరు వేయాల్సి ఉంటుందని ఆయన పేర్కొన్నారు. బయోమెట్రిక్ హాజరు వేయాల్సి ఉన్నందున అభ్యర్థులు మెహందీ, టాటూలు, పెట్టుకోవద్దని పరీక్షలో 200 అబ్జెక్టివ్ ప్రశ్నలుంటాయని, వాటికి 200 మార్కులు కేటాయిస్తారని, తప్పుగా గుర్తించిన సమాధానాలకు నెగిటివ్ మార్కులు ఉంటాయని, అభ్యర్థులు తమ రూమ్‌కు చేరుకొని ప్రశ్న పత్రాల కోడ్‌ను పరిశీలించుకోవాలని తెలిపారు. అభ్యర్థులు తాగేందుకు పరిశుభ్రమైన నీరు హాలుకు దగ్గరలో ఉంచుతారని, పరీక్ష వేళలు ముగిసే వరకు హాలులోనే ఉండాలని, పరీక్షా సమయంలో నిర్దారిత వేళల్లో బిగ్గరగా బెల్ కొట్టిస్తారని,ఇన్విజిలెటర్లు అభ్యర్థులకు ప్రకటిస్తుంటారని ఆయన వివరించారు. పరీక్షా ముగిశాక అందరి ఓఎంఆర్ షీట్ తీసుకున్నాక అందరి బయోమెట్రిక్ అటెండెన్స్ పూర్తయ్యాకనే అందరిని ఒకేసారి బయటకు పంపిస్తారని ఎస్పీ తెలిపారు. కోవిడ్ నిబంధనల మేరకు విద్యార్థులు మాస్క్ ధరించాలని, థర్మల్ స్క్రీనింగ్, సానిటైజర్‌తో చేతులు శుభ్రం చేసుకున్నాకనే కేంద్రంలోకి ప్రవేశించాలని ఆయన సూచించారు.

# అయ్యప్ప దేవాలయంలో చోరీ

**మరిపెడ, ఆగస్టు 27, ప్రభాతవార్త:**
మున్సిపాలిటీ కేంద్రంలోని అయ్యప్ప దేవాలయంలో గుర్తు తెలియని వ్యక్తులు చోరీకి పాల్పడినట్లు ఆలయ అర్చకులు నవీన్ కుమార్ తెలిపారు. శనివారం స్థానిక పోలీస్ స్టేషన్‌లో ఈ మేరకు ఫిర్యాదు చేయగా ఎస్సై పవన్ కేసు నమోదు చేసుకొని క్లూస్‌టీం సహాయంతో దర్యాప్తు చేస్తున్నారు. ఈ చోరీలో 5 తులాల మొలతాడు, 10 తులాల వినాయక విగ్రహం, 2 గ్రాముల బంగారం, హుండీలోని 10 వేల రూపాయలు, వీటి విలువ సుమారు మొత్తం 50 వేల రూపాయలు ఉంటుందన్నారు.



# విద్యుత్‌షాక్‌తో కాడెద్దు మృతి

**నెల్లికుదురు,ఆగష్టు 27,ప్రభాతవార్త**
విద్యుత్‌షాక్‌కు గురై మండలంలోని నర్సింహులగూడెం గ్రామానికి చెందిన వనగండ్ల నిరంజన్ కాడెద్దు మృతి చెందిన సంఘటన చోటు చేసుకుంది.వివరాల్లోకి వెళితే బాదితుడు నిరంజన్ తెలిపిన వివరాల ప్రకారం...శనివారం సాయింత్రం వరకు పత్తిచేను పాటుచేసి,అప్పుడే ఇంటివద్దకు వచ్చిన క్రమంలో విద్యుత్‌షాక్‌కు గురై అక్కడిక్కడే మృతి చెందినట్లు తెలిపారు.దుక్కిదున్నే కాడెద్దు మృతి చెందటంతో రైతు నిరంజన్ తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు.కాగ విషయం తెలుసుకున్న స్థానిక సర్పంచ్ ఎల్తూరి ఉప్పలయ్య సంఘటన స్థలాన్ని పరిశీలించి,ప్రభుత్వం ఆదుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ వెంకన్న,నాయకులు చంద్రయ్య,నరేందర్,నవీన్ తదితరులు పాల్గొన్నారు.

**నర్సింహులపేటలో...**
మండలంలోని రెండు వేర్వేరు సంఘటనల్లో నాలుగు ఎద్దులు మృతి చెందిన సంఘటన శనివారం చోటు చేసుకుంది.వివరాల్లోకి వెళితే మండలంలోని జగ్గుతండాకు చెందిన బాదితుడు ఆజ్మీర రంగా రైతు మాట్లాడుతూ...తన రోజువారి పనుల మాదిరిగాను శనివారం చెలుక పనులు చేస్తుండగా ఒక్కసారిగా ఉరుములతో కూడిన పిడుగు పడటంతో రెండు కాడెడ్లు మృతి చెందినట్లు తెలిపారు.అదే విదంగా మండలంలోని జయపురం గ్రామానికి చెందిన రైతు మందుల లింగయ్య పాడి ఆవు,లేగ దూడ విద్యుత్‌షాక్‌కు గురై మృతి చెందినట్లు బాదితుడు తెలిపారు.కాగ నష్టపోయిన రైతులను ఆదుకోవాలని కోరుతున్నారన్నారు.





# పోలీస్ కానిస్టేబుల్ పరీక్ష అభ్యర్థులకు ఎమ్మెల్యే శుభాకాంక్షలు



**నర్సంపేట, ఆగస్టు 27, ప్రభాతవార్త**
తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిన ఉద్యోగ నోటిఫిషన్లలో భాగంగా నేడు జరుగనున్న పోలీస్ కానిస్టేబుల్ పరీక్షకు హాజరుకున్న నర్సంపేట నియోజకవర్గ అభ్యర్థులకు ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి శుభాకాంక్షలు తెలియజేశారు. గడిచిన వేసవి కాలంలో రెండు నెలల పాటు కాంపిటేటివ్ అభ్యర్థుల కొరకు ఎమ్మెల్యే పెద్ది ఫ్రీ కోచింగ్ క్యాంపు నిర్వహించిన విషయం తెలిసిందే. అనేక మంది విద్యార్థులు పోటీ పరీక్షకు సంబందించిన శిక్షణను పూర్తి చేసుకొని ఎమ్మెల్యే అందేసిన ఫ్రీ స్టడీ మెటిరియల్‌ను పొంది ఉన్నారు. ముఖ్యంగా కానిస్టేబుల్ ఉద్యోగాల కొరకు ఎక్కువ మంది అభ్యర్థులు శిక్షణ పొంది ఉన్నారు. ఇటీవలే కాక గతంలో 2018న సంవత్సరంలో ఎమ్మెల్యే ఈ ప్రాంత నిరుద్యోగుల కొరకు మొదటగా ఏర్పాటు చేసిన పెద్ది ఫ్రీ కోచింగ్ పూర్తి చేసుకున్న విద్యార్థుల్లో ఎక్కువ మంది కానిస్టేబుల్‌తో పాటు బ్యాంకింగ్ ఇతరాత్ర ఉద్యోగాలు సాధించారు. ఈ ప్రాంతపు నిరుద్యోగ అభ్యర్థులకు లబ్ధి చేకూర్చే విధంగా స్కిల్ డెవలప్మెంట్ ప్రోగ్రామ్స్‌తో పాటు ఎమ్మెల్యే కృషికి ఫలితంగా ఇటీవల బీసీ, ఎస్సీ స్టడీ సర్కిల్స్‌ను కూడా మంజూరి చేయించారు. ఈ ప్రాంతపు బిడ్డలు నిరుద్యోగ యువకులు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిన నోటిఫికేషన్లలోఉద్యోగాలు సాధించి జీవితాల్లో స్థిరపడాలని శుభాకాంక్షలు తెలిపారు.

# మృతుల కుటుంబాలను పరామర్శించిన కడియం

**జఫర్గడ్, ఆగస్టు27, ప్రభాతవార్త:**
మండలంలోని పలు గ్రామాల్లో మృతిచెందిన వారి కుటుంబాలను ఎమ్మెల్సీ కడియం శ్రీహరి పరామర్శించారు. ఈసందర్భంగా జఫర్‌గడ్ మండలంలోని రఘునాథపల్లి గ్రామంలో బొమ్మినేని నరసింహారెడ్డి తల్లి జానమ్మ ఇటీవల మరణించగా వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. అదేగ్రామానికిచెందిన చల్లా వెంకటమ్మ మరణించడంతో వారికుటుంబ సభ్యులను పరామర్శించారు. అనంతరం ఉప్పుగల్ గ్రామంలో నందుబైరు వెంకటయ్య మరణించగా ఆయన భౌతికకాయాన్ని సందర్శించి నివాళులర్పించారు. ఇదేగ్రామంలోని గాదెపాక అశోక్ మరణించగా ఆయన కుటుంబ పెద్దలు, పలువురు మరణించగా వారి స్వగృహాలకు వెళ్లి వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. కార్యక్రమంలో పీఏసీఎస్ చైర్మన్ కర్ణాకర్‌రావు, సర్పంచ్ గాదెపాక సువర్ణ అయోధ్య, భూమిని శ్రీదేవి పెద్దిరెడ్డి, మంద మల్లయ్య, ఎంపీటీసీ వెంకటస్వామి, నాయకులు మండల యాదగిరి, కుల మోహన్‌రావు, సుధాకర్‌బాబు, చిరంజీవి, బైరినాగరాజు పాల్గొన్నారు.



# ఎమ్మెల్సీ కవితను కలిసిన లింగాలఘణపురం తెరాస నాయకులు

**లింగాలఘణపురం, ఆగస్టు27, ప్రభాతవార్త:**
లింగాలఘణపురం మండలంలోని టీఆర్ఎస్ నాయకులు శనివారం ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవితను ఆమెనివాసంలో మర్యాదపూర్వకంగా కలిసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో తెరాస రాష్ట్ర నాయకులు,కొమురవెల్లి దేవస్థానం మాజీ చైర్మన్ సెవెల్లిసంపత్, తెరాస మండలపార్టీ అధ్యక్షులు బస్వగాని శ్రీనివాస్, సర్పంచ్ కడారి కృష్ణ, గండి యాదగిరి, గుగ్గిళ్ల హరికృష్ణ, మబ్బు కరుణాకర్, గట్టగల్ల శ్రీహరి, నల్లరాహుల్, గాదెపాక విష్ణు, దయాల గణేష్, దయ ఉపేందర్,రేగుశ్రీను, దూసరి వెంకన్న, నల్ల సుధీర్,గండి చంద్రశేఖర్ తదితరులు ఉన్నారు.



## నేరాలు-దారుణాలు



# ఇంచెంచెర్వు పల్లెలో ఎక్సైజ్ పోలీసుల దాడులు

## నాటుసారా తయారుచేస్తే పీడీ యాక్టు

## ఎక్సైజ్ సిఐ సుధీర్ కుమార్



**ములుగు, ఆగస్టు 27, ప్రభాతవార్త :**
ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ సూపరిండెంట్ భూపాలపల్లి వి. శ్రీనివాస్ ఆదేశం మేరకు ములుగు సిఐ సుధీర్ కుమార్ ఆధ్వర్యంలో ఎక్సైజ్ పోలీసులు వెంకటాపూర్ మండలంలోని ఇంచెంచెర్వు పల్లె గ్రామంలో శనివారం గుడుంబా స్థావరాలపై దాడులు నిర్వహించారు. పులియబెట్టిన సుమారు 300 లీటర్ల బెల్లం పానకాన్ని ధ్వంసం చేసి ఒక వ్యక్తిపై కేసు నమోదు చేశారు. ఈ సందర్భంగా సిఐ సుధీర్ కుమార్ మాట్లాడుతూ ఎవరైనా నాటు సారా తయారు చేసిన, నాటు సారా తమారికి అవసరమైన బెల్లం, పటిక అమ్మిన వారిపై పీడీ యాక్టు కేసు నమోదు చేస్తామని ఆయన హెచ్చరించారు. ఈ దాడుల్లో ఎకై ్సజ్ సిఐతో పాటు సిబ్బంది ఎం. రమేష్, బి. భగవాన్ నాయక్, ఆర్. రాజేశ్ తదితరులు పాల్గొన్నారు.

# కోతుల దాడిలో ఇద్దరికి గాయాలు





**నడికూడ ,ప్రభాతవార్త:**
నడికూడ మండల కేంద్రంలో కోతుల దాడిలో గ్రామానికి చెందిన పాశాలు,సంగాల లింగయ్య అనే ఇద్దరి వ్యక్తులకు గాయాలయ్యాయి.నడికూడ స్కూల్ వద్ద ఒక్కసారిగా కోతులు మీద పడి వీరిపై దాడి చేశాయి.వీరికి గాయాలవడంతో ప్రథమ చికిత్స కోసం ఆసుత్రికి వెళ్ళారు.గ్రామ పాలకులు అధికారులు పట్టించుకొని గ్రామంలో కోతుల బెడద లేకుండా చేయాలని గ్రామస్తులు కోరుతున్నారు.

**NATIONAL SEEDS CORPORATION LIMITED**
(A Government of India Undertaking)
"An ISO 9001:2015 & ISO 14001:2015 Company"
REGIONAL OFFICE, 17-11,Tukaram Gate, Lalaguda, Secunderabad-500017.(TG)
PH: 040 -27731152, 27730635, Mail ID- rm.secunderabad@indiaseeds.com

**NOTICE INVITING E-TENDER**

National Seeds Corporation Limited, Regional office, Secunderabad invites tender for Annual rate contract for transportation of Seeds and Packing materials from different places of Andhra Pradesh and Telangana under the Warangal Area office of NSC Regional office, Secunderabad to anywhere in Andhra Pradesh and Telangana from the reputed transporters through NSC e-procurement portal. Tender Document can be downloaded from **website https://indiaseeds.enivida.com from 30.08.2022, 10.00 hrs.** The Tender fee is Rs.590 and for further details visits our website **www.indiaseeds.com.** Tenders without Tender Fee and EMD will be rejected. Last Date for submission of online tender is 13.09.2022 till 14.00 hrs. and the date of opening technical bid is 13.09.2022 at 14.30 hrs. If opening date happens to be holiday, the tender will be opened on next working day. If any changes will be placed only on NSC web-site.

**No. 3(5)/MKTG/NSC- HYD/2022-23//**
**Date: 27-08-2022**

**Regional Manager**
**National Seeds Corporation**
**Secunderabad**




## అమృత్ సరోవర్ పథకంలో నిర్మించిన కొత్త కుంటను పరిశీలించిన ఎంపీపీ



**పర్వతగిరి, ఆగస్టు 27, ప్రభాతవార్త**

శనివారం మండలంలోని మంగ్యా తండా పంచాయతీలో ఆజాదీకా అమృత్ మహోత్సవ్‌లో భాగంగా అమృత్ సరోవర్ పథకంలో 9.93 లక్షలు వెచ్చించి నిర్మించిన కొత్త కుంటను ఎంపీపీ కమలాపంతులు పరిశీలించారు. వృథా నీటిని అడ్డుకట్ట వేసి ఆపి కుంటలు, చెరువులుగా చేయడం ఈ పథక ం ఉద్దేశ్యం.ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ సింగిలాల్, జిల్లా కో ఆప్టెడ్ సభ్యులు మహ్మద్ సర్వర్, వైస్ ఎంపీపీ రాజేశ్వరరావు, సర్పంచ్ ఈర్యానాయక్, ఎంపీడీవో సంతోష్ కుమార్, ఏపీఓ సుశీల్ కుమార్, ఉపసర్పంచ్, వార్డు సభ్యులు పాల్గొన్నారు.

## స్వేరోస్ ఆధ్వర్యంలో విద్యార్థినికి సత్కారం



**పర్వతగిరి, ఆగస్టు 27, ప్రభాతవార్త**

పర్వతగిరి కస్తూరిబా గాంధీ పాఠశాలలో పదవ తరగతిలో పాఠశాల స్థాయిలో ప్రథమ స్థానంలో నిలిచిన ధరవత్ జ్యోత్స్న చెరువుకొమ్ము తండాకు చెందిన విద్యార్థినికి స్వేరోస్ ఇంటర్నేషనల్ పర్వతగిరి మండల కమిటీ ఆధ్వర్యంలో సత్కార కార్యక్రమం జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన ఎంపీడీఓ చక్రాల సంతోష్ కుమార్ మాట్లాడుతూ విద్యార్థులు కష్టపడి చదివి జీవితంలో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని అన్నారు.మండల విద్యాశాఖాధికారి సత్యనారాయణరావు, నోడల్ ఆఫీసర్ లింగారెడ్డి మాటాల్డఉతూ విద్య ద్వారానే పేదరికాన్ని జయించగలమని అన్నారు.ఈ సందర్భంగా విద్యార్థిని జ్యోత్స్నను శాలువా,మెమోంటోతో సత్కరించారు.ఈ కార్యక్రమంలో కేజీబివి స్పెషల్ ఆఫీసర్ మాధవి, స్వేరోస్ ఇంటర్నేషనల్ వరంగల్ జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీ గారే జయరాజ్, మండల అధ్యక్షుడు కాసర్ల రాజు, మండల ఇన్చార్జి భూక్య ప్రవీణ్, మండల నాయకులు చిన్నపెల్లి రాజు, భానోత్ రమేష్, కేజీబీవీ సీఆర్టీలు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

## ఓబీసీ సెల్ జిల్లా వైస్‌చైర్మన్‌గా చెరుకూరి శ్రీనివాస్

**బచ్చన్నపేట, ఆగస్టు27, ప్రభాతవార్త:**

కాంగ్రెస్‌పార్టీ ఓబీసీ సెల్‌జిల్లా వైస్‌చైర్మన్‌గా మండలంలోని నక్కవాని గూడెంకు చెందిన చెరుకురి శ్రీనివాస్‌ను, అలాగే బీసీ సెల్ మండల అధ్యక్షులుగా మండలకేంద్రానికి చెందిన దాచెపల్లి నర్సింగరావును నియమిస్తు టీపీసీసీ మాజీ అధ్యక్షులు పొన్నాల లక్ష్మయ్య నియామక పత్రాలను శనివారం అందచేశారు. తమకు పదవీ బాధ్యతలు రావడానికి కృషిచేసిన పలువురు నాయకులు టీపీసీసీ మాజీ స్పోక్‌పర్సన్ ధర్మసంతోష్‌రెడ్డి, జిల్లా వర్కింగ్‌ప్రెసిడెంట్ లింగాజీ, కిసాన్‌రాష్ట్ర కోఆర్డినేటర్ నిడిగొండ శ్రీనివాస్, మండల అధ్యక్షులు వంచ మనోహర్‌రెడ్డి, పట్టణ అధ్యక్షులు మహాత్మాచారిలకు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో దాచెపల్లిరాజయ్య, భాస్కరాచారి, కొయ్యడశ్రీనివాస్, కుమారస్వామి, జంపయ్య, యాదగిరి,క్రాంతికుమార్ పాల్గొన్నారు.

# అర్హులందరికి ఆసరా పెన్షన్లు



**పరకాల, ఆగస్టు 27, ప్రభాతవార్త**

అర్హులందరికి ఆసరా పెన్షన్లు అందుతాయని ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి అన్నారు. శనివారం స్థానిక ఎమ్మెల్యే క్యాంపు కార్యాయలంలో మున్సిపాటిటి పరిధిలో మంజూరైన 663 మందికి మంజూరు పత్రాలను లబ్ధిదారులకు పంపిణి చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 70 సంవత్సరాలలో ఇవ్వని పెన్షన్లను తమ ప్రభుత్వం ఇప్పుఢు ఇస్తున్నదన్నారు.

గడిచిన 70 సంవత్సరాలుగా ప్రజలు త్రాగునీటికి, విద్యుత్‌కు ఇబ్బందులు ఎదుర్కొన్నారని, కేవలం 200 రూపాయల పెన్షనతక్ష నెట్టుకొచ్చారని తమ ప్రభుత్వ అధికారంలోకి వచ్చాక 2016 రూపాయలు పెన్షన్ ఇస్తామని ఎమ్మెల్యే తెలిపారు. పరకాల మున్సిపాలిటిలో నెల నెల 80లక్షల రూపాయల పెన్షన్ ఇస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ సోదా అనిత రామకృష్ణ, వైస్ చైర్మన్ రేగూరి విజయపాల్‌రెడ్డి, కమీషనర్ శేషు, మార్కెట్ చైర్మన్ బండి సారంగపాణి, కౌన్సిలర్లు కోఆప్షన్ సభ్యులు పట్టణ మహిళా అధ్యక్షురాలు గంట కళావతి, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## పారదర్శకంగా ఆసరా పెన్షన్ల పంపిణి

### ఎంపిపి జినుగు అనిమిరెడ్డి



**రాయపర్తి, ఆగస్టు 27, ప్రభాతవార్త**

మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన అర్హులైన వారందరికి సోమవారం నుండి పాదర్శకంగా ఆసరా పెన్షన్లు పంపిణి చేస్తామని ఎంపిపి జినుగు అనిమిరెడ్డి అన్నారు. శనివారం మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో నిర్వహించారు. ఈ ంసదర్భంగా ఆయన మాట్లాడుతూ గత కొంత కాలంగా ఆసరా పెన్షన్ల కోసం చూస్తున్న లబ్ధిదారులకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మండలానికి కొత్తగా 2593 ఆసరా పెన్షన్లు మంజూరు చేసిందని అన్నారు. వాటి కోసం ఎవ్వరు ప్రభుత్వ కార్యాలయల చుట్టు తిరగరాదని ప్రజాప్రతినిధులు గ్రామ గ్రామానికి వెళ్లి లబ్ధిదారులకు మంజూరి పత్రాలు పెన్షన్ కార్డులు అందిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జ్పిటిసి రంగుకుమార్‌గౌడ్, ఎంపిడివో జి.కిషన్‌నాయక్, ఏపివోకుమార్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## ఉత్తమ అవార్డు గ్రహితకు సన్మానం




**రాయపర్తి, ఆగస్టు 27, ప్రభాతవార్త**

నిర్మాహణలో ఉత్తమ ప్రతిభ కనబరుస్తూ మండలంలో ఎలాంటి అవాంచనీయ సంఘటనలు జరగకుండా శాంతిభద్రతలను కాపాడుతున్న స్థానిక ఎస్ఐ బండారి రాజు, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఘనంగా నిర్వహించిన 75వ స్వతంత్ర్య భారత వజ్రోత్సవాల్లో ప్రతిభ పురస్కారం అందజేయడంతో శనివారం ఎంఆర్‌పిఎస్ నాయకులు ఎస్ఐ బండారు రాజు శాలువతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎంఆర్‌పిఎస్ మండల అధ్యక్షుడు వశపాక కుమార్, ఎంఇఎఫ్ నాయకులు జెరిపోతుల యాకన్న, ఎంఆరపిఎస్ నాయకులు వశుపాక బాబు, రమేష్, నరేందర్, యాకయ్య, రాకేష్, సంతోష్, సాగర్, రాజశేఖర్ వెంకట్, రవి, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

## పూర్ణాహుతితో ముగిసిన శ్రావణమాస ఉత్సవాలు

**పాలకుర్తి, ఆగస్టు27, ప్రభాతవార్త:**

శ్రీ సోమేశ్వర లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో శ్రావణమాసం వార్షికోత్సవాలు శనివారం పూర్ణాహుతితో ముగిసాయి. శ్రీలక్ష్మీనరసింహస్వామి వారికి పురుష సూక్త విధానంగా అభిషేకం, విష్ణుసహస్ర నామపారాయణం, సుదర్శన హవనము, ఆంజనేయస్వామికి చందనం అభిషేకం, ఆకుపూజ సుబ్రహ్మణ్యేశ్వరస్వామికి పుష్పార్చన, త్రిశూలపూజ, మహా అన్నపూజ, సుబ్రహ్మణ్యేశ్వర స్వామికి పుష్పార్చన, త్రిశూల పూజ, మహా అన్నపూజ వేదపండితులు ఆలయ అర్చకులు వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఈవో రజనీకుమారి ఎంపీపీ నల్లనాగిరెడ్డి, జడ్పీటీసీ పి.శ్రీనివాసరావు, రామచంద్రయ్యశర్మ, అర్చకులు, సిబ్బంది, భక్తులు పాల్గొన్నారు.

## కళ్యాణలక్ష్మీ చెక్కుల పంపిణి



**రాయపర్తి, ఆగస్టు 27, ప్రభాతవార్త**

మండలంలోనిపానిష్‌తండాకు చెందిన కునుసోతు యాక్యకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కళ్యాణలక్ష్మి పథకం నుండి మంజూరైన ఒక లక్ష నూట పదహారు రూపాయల చెక్కును శనివారం మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయంలో అందజేశారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి రంగు కుమార్‌గౌడ్, సర్పంచ్ భూక్య భద్రునాయక్ తదితరులు పాల్గొన్నారు.

## సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి

### గన్నారంలో మెడికల్ క్యాంప్ ఏర్పాటు



**రాయపర్తి, ఆగస్టు 27, ప్రభాతవార్త**

సీజనల్ వ్యాదుల పట్ల ప్రతి ఒక్కరు అప్రమత్తంగా ఉండాలని సర్పంచ్ కుక్కల భాస్కర్ అన్నారు.

ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ శనివారం మండలంలోని గన్నారం గ్రామంలో గత కొంత కాలంగా గ్రామంలో విషజ్వరాలు రావడంతో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డా. భూఖ్య వెంకటేష్ ఆధ్వర్యంలో మెడికల్ క్యాంప్ ఏర్పాటు చేసి మందులు పంపిణి చేశారు. ప్రతి ఒక్కరు సీజనల్ వ్యాదుల పట్ల అప్రమత్తంగా ఉండాలని అన్నారు. ప్రతి ఒక్కరు ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని కోరారు. వర్షాకాలం నేపథ్యంలో ప్రజలు గోరువెచ్చని మంచినీళ్లను త్రాగాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి జినుగు అనిమిరెడ్డి, ఏఏఎన్‌ఎంలు స్వర్ణలత, వనిత, శ్యాంసుందర్, తదితరులు పాల్గొన్నారు.

## వినాయక మండపాల ఏర్పాటుకోసం అనుమతి తప్పనిసరి

**జఫర్‌గడ్, ఆగస్టు27, ప్రభాతవార్త:**

మండలపరిధిలో వినాయక విగ్రహాలు ఏర్పాటు చేసేవారు తప్పనిసరిగా అనుమతి తీసుకోవాలని స్థానిక ఎస్ఐ బి.మాధవ్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ అనుమతికోసం పోలీస్‌శాఖ వారు ఏర్పాటుచేసిన లింక్ ద్వారా ఆన్‌లైన్‌లో ఎటువంటి రుసుము చెల్లించకుండా దరఖాస్తు చేసుకోవాలని పేర్కొన్నారు. ఖచ్చితంగా ఆన్‌లైన్‌లో తమతమ వివరాలు నమోదు చేయాలని వారు కోరారు.

# టీఎస్ ఐసెట్ ఫలితాలు విడుదల

**ఎడ్యుకేషన్ కేయూ, ఆగస్టు 27, ప్రభాతవార్త:**

2022-23విద్యాసంవత్సరానికి ఎంబీఎ/ఎంసీఎ ప్రవేశాల కోసం జూలై 27,28వ తేదీలలో నిర్వహించిన టీఎస్ఐసెట్-2022 ఫలితాలను టీఎస్ఐసెట్ చైర్మన్, కాకతీయ విశ్వవిద్యాలయ వైస్ఛాన్సలర్ ఆచార్య తాటికొండ రమేష్ శనివారం కామర్స్ కళాశాల సెమినార్ హాల్లో కన్వీనర్ ఆచార్య కె.రాజిరెడ్డి, రిజిస్ట్రార్ ఆచార్య బి.వెంకట్రామిరెడ్డితో కలిసి విడుదల చేశారు. మొత్తం 75954మంది ప్రవేశ పరీక్షకు నమోదు చేసుకున్నట్లు వీరిలో బాలురు 37583, బాలికలు 38366, ట్రాన్స్జెండర్లు ఐదుగురు కాగా, వీరిలోప్రవేశ పరీక్ష రాసిన వారు బాలురు 33855, బాలికలు 34922, ట్రాన్స్జెండర్లు నలుగురు కాగా, ప్రవేశపరీక్షలు ఉత్తీర్ణత సాధించిన వారు బాలురు 30409, బాలికలు 31201, ట్రాన్స్జెండర్లు ముగ్గురు, దీంతో మొత్తం 89.58శాతం విద్యార్థులు ప్రవేశపరీక్ష ఉత్తీర్ణత సాధించినట్లు ఆచార్య రమేష్ తెలిపారు. మొదటి 20ర్యాంకులు వెల్లడించారు. వీరిలో 1వ ర్యాంక్ దంతాల పూజిత్వర్ధన్ గోరంట్ల, గుంటూరు(ఏపీ), రెండవ ర్యాంకు అంబవరం ఉమేష్చంద్రరెడ్డి, ముతరాసపల్లి, కడప(ఎపి), మూడవ ర్యాంక్ కాట్రగడ్డ జితిన్సాయి రేపల్లె గుంటూరు, నాల్గవ ర్యాంక్ ఎలిశాల కార్తిక్ కేసముద్రం, మహబూబాబాద్ (తెలంగాణ), ఐదవ ర్యాంకు ధర్మాజీ సతీస్కుమార్ హాజీపురు, మంచిర్యాల(తెలంగాణ), ఆరవ ర్యాంకు మైలవరపు అభినవ్ బొందలగడ్డ హైదరాబాద్, ఏడవ ర్యాంకు నవనీస కంపరాజు కాచిగూడ,హైదరాబాద్, ఎనిమిదవ ర్యాంకు ఎజ్జగిరి హరిప్రసాద్ శివనగర్,వరంగల్, తొమ్మిదవ ర్యాంకు నారాల మనీషారెడ్డి కామారెడ్డి, పదవ ర్యాంకు తిరువీది సువర్ణ సాత్విక ఉన్నారు. మరిన్ని వివరాలు వెబ్సైట్లో ఉంచినట్లు ఆయన తెలిపారు. కార్యక్రమంలో కన్వీనర్ కె.రాజిరెడ్డి, రిజిస్ట్రార్ ఆచార్య బి.వెంకట్రామిరెడ్డి, ప్రిన్సిపాల్ ఆచార్య పి.వరలక్ష్మి, ఆచార్య పి.అమరావేణి, ఆచార్య టి.శ్రీనివాసరావు, ఆచార్య ఎన్.వాసుదేవరెడ్డి, డాక్టర్ ఎస్.నరసింహచారి పాల్గొన్నారు.




## పత్తిపాక పాఠశాలలో తల్లిదండ్రులతో సమావేశం



**శాయంపేట, ఆగస్టు 27, ప్రభాతవార్త:**

మండలంలోని పత్తిపాక ప్రభుత్వ పాఠశాలలో శనివారం పాఠశాల ఇన్చార్జి ప్రధానోపాధ్యాయురాలు విజయ అధ్యక్షతన తల్లిదండ్రులు, టీచర్లతో సమావేశం ఏర్పాటు చేశారు. సమావేశంలో విజయ మాట్లాడుతూ పాఠశాలలో జరుగతున్న తొలిమెట్టు కార్యక్రమంపై అవగాహన, విద్యార్థుల ప్రగతి గురించి, మన ఊరు మనబడి ఆవశ్యకతను, విద్యార్థుల హాజరు పెంపుదలకోసం తల్లిదండ్రులు తీసుకోవాల్సిన చర్యల గురించి, మధ్యాహ్న భోజనం అమలు గురించి మాట్లాడారు. అదేవిధంగా పాఠశాల అభివృద్ధికి తల్లిదండ్రుల సహకారం ఎల్లప్పుడు ఉండాలని కోరారు. ప్రతీ నెల మూడ వశనివారం తల్లిదండ్రుల సమావేశం ఉంటుందని, తప్పకుండా ప్రతినెలా హాజరుకావాలని, అదేవిధంగా విద్యార్థులకు ప్రతినెల మూడవ శనివారం నోబ్యాక్ డే ఉంటుందని అన్నారు. కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, అంగన్వాడీ టీచర్లు, విద్యార్థులు, వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# టీం వర్క్తో ఏదైనా సాధ్యం




**ఎడ్యుకేషన్ కేయూ, ఆగస్టు 27, ప్రభాతవార్త:**

టీం వర్క్తో ఏదైనా సాధ్యం అని కేయూ వీసీ ఆచార్య తాటికొండ రమేష్ అన్నారు. విశ్వవిద్యాలయ సెనెట్హాల్లో రిజిస్ట్రార్ ఆచార్య బి.వెంకట్రామిరెడ్డి అధ్యక్షతన నిర్వహించిన ప్రశంసా పూర్వక సమావేశం 22వ స్నాతకోత్సవం విజయవంతం చేసిన సందర్భంలో ముఖ్య అతిథిగా పాల్గొని బోధన, బోధనేతర ఉద్యోగులను ఉద్దేశించి ప్రసంగించారు. ప్రజాస్వామ్యబద్ధంగా సమస్యలు పరిష్కరించుకుందాం అన్నారు. స్నాతకోత్సవం విజయవంతం చేయడంలోకృషిచేసిన ప్రతీ ఒక్క ఉద్యోగికి తన ధన్యవాదాలు తెలిపారు. మన ముందున్న లక్ష్యం నాక్-ఎ గ్రేడ్ అని గుర్తుచేశారు. అదే స్నాతకోత్సవ విజయస్ఫూర్తితో కొనసాగుదాం అన్నారు. కార్యక్రమంలోరిజిస్ట్రార్ ఆచార్య బి.వెంకట్రామిరెడ్డి, పరీక్షల నియంత్రణ అధికారి ఆచార్య పి.మల్లారెడ్డి మాట్లాడుతూ ప్రతీ ఒక ఉద్యోగి తమవంతు పనిచేయాలన్నారు.ఐక్యూఏసీ సంచాలకులు డాక్టర్ ఎస్.నరసింహచారి నాక్పై ఉన్నపురోగతిని వివరించారు. కార్యక్రమంలో ఆచార్య టి.శ్రీనివాస్, ఆచార్య టి.శ్రీనివాసరావు, ఆచార్యబి.సురేష్లాల్, ఆచార్యపి.వెంకటేశ్వర్లు, ఆచార్య ఆర్.మల్లికార్జున్రెడ్డి, ఆచార్యజి.షమితా, డాక్టర్సిజె.శ్రీలత, వల్లాల తిరుపతి మాట్లాడారు. ప్రజాసంబంధాల అధికారి డాక్టర్ వల్లాల పృథ్విరాజ్ వందనసమర్పణ చేశారు.

## ప్రజాసంగ్రామ యాత్ర ముగింపు సభకు బయలుదేరిన బీజేపీ నాయకులు



**నెక్కొండ, ఆగస్టు 27, ప్రభాతవార్త**

నర్సంపేట నియోజకవర్గం మాజీ ఎమ్మెల్యే భారతీయ జనతా పార్టీ నాయకులు రేవూరి ప్రకాష్ రెడ్డి పిలుపు మేరకు మాజీ ఎంపీపీ గటిక అజయ్ కుమార్ ఆధ్వర్యంలో భారతీయ జనతా పార్టీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్ మూడో విడత ప్రజా సంగ్రామ యాత్ర ముగింపు సభకు భారతీయ జనతా పార్టీ జాతీయ అధ్యక్షులు జేపీ నడ్డా ముఖ్య అతిథిగా జరగనున్న భారీ బహిరంగ సభకు దాదాపు 100 వాహనాలలో బయలుదేరిన భారతీయ జనతా పార్టీ కార్యకర్తలు మూసిన మాధవ్, సొంటిరెడ్డి వేణుగోపాల్ రెడ్డి, తోట సాంబయ్య, అంబాల గోపాల్, చల్ల నాగిరెడ్డి, పులి ప్రసాద్, లైశెట్టి వినయ్, దేవనబోయిన విజేందర్, తదితరులు పాల్గొన్నారు.

## వీఆర్ఏల న్యాయమైన సమస్యలను వెంటనే పరిష్కరించాలి



**నల్లబెల్లి, ఆగస్టు 27,ప్రభాతవార్త**

గత నెల రోజులుగా వీఆర్ఏలు తమ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ కొనసాగిస్తున్న సమ్మెలో పాల్గొన్న విశ్వబ్రాహ్మణ, విశ్వకర్మలు ప్రభుత్వం వెంటనే వీఆర్ఏల న్యాయమైన సమస్యలను పరిష్కరించి ముఖ్యమంత్రి కేసిఆర్ ఇచ్చిన హామీలను వెంటనే అమలు పరచాలని డిమాండ్ చేశారు.

ఈ నేపథ్యంలో శనివారం తహసీల్దార్ కార్యాలయం ఆవరణంలో వీఆర్ఏలు ఏర్పాటు చేసుకున్న సమ్మె శిబిరంలో పాల్గొన్న విశ్వబ్రాహ్మణ విశ్వకర్మలు మండల అధ్యక్షుడు ఆసం చంద్రమౌళి ఆధ్వర్యంలో విశ్వకర్మలు వీఆర్ఏలకు సంఘీభావం తెలిపారు. వీరి వెంట వీఆర్ఏల సంఘం సభ్యులు విశ్వబ్రాహ్మణ, విశ్వకర్మ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.




## ఆర్ట్స్ కళాశాల ఎన్సీసీ విద్యార్థులకు బహుమతులు



**ఎడ్యుకేషన్ కేయూ, ఆగస్టు 27, ప్రభాతవార్త:**

వరంగల్ పోలీస్ ట్రెయినింగ్క్యాంప్ మామునూరులో నాలుగు తెలంగాణ ఎయిర్ స్క్వాడ్రాన్ ఎన్సీసీ ఆధ్వర్యంలో వారం రోజులు జరిగిన సీఏటీసీ 4(ఐజీసీ, వివిఎస్సి) లో యూనివర్శిటి ఆర్ట్స్ అండ్ సైన్స్ కాలేజీ ఎన్సీసీ ఎయిర్వింగ్ విద్యార్థులు అయిన బి.సుజాత, మేఘన, భావన, శ్రావణి, మంచిప్రతిభను గుర్తించి బహుమతులు పొందిన విద్యార్థులకు కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్బన్న ఐలయ్య అభినందించారు. అనంతరం ప్రిన్సిపాల్ మాట్లాడుతూ ఎన్సీసీ ద్వారా ఉద్యోగం పొంది దేశసేవలో పాల్గొని కళాశాల పేరు ప్రతిష్ఠను నిలబెట్టాలన్నారు. కార్యక్రమంలో ఫ్లైయింగ్ ఆఫీసర్ డాక్టర్ బి.ప్రసాద్, లెఫ్టినెంట్ డాక్టర్ స్వామి శాడా, డాక్టర్ రవీందర్ ఒంటెరు పాల్గొన్నారు.

## ప్రణాళికసంఘం వైస్‌చైర్మన్ వినోద్‌కుమార్‌కు శుభాకాంక్షలు

### తెలిపిన కేయూ కాంట్రాక్టర్ అసిస్టెంట్ ప్రొఫెసర్ల సంఘం



**నయీంనగర్, ఆగస్టు 27, ప్రభాతవార్త:**

ప్రణాళిక సంఘం వైస్‌చైర్మన్ బోయినపల్లి వినోద్‌కుమార్‌ను హైదరాబాద్‌లోని మినిస్టర్ క్వార్టర్స్‌లో కాకతీయ యూనివర్శిటీ కాంట్రాక్టర్ అసిస్టెంట్ ప్రొఫెసర్ల సంఘం ఆధ్వర్యంలో కలిసి శుభాకాంక్షలు తెలియచేశారు. ప్రణాళికసంఘం వైస్ చైర్మన్‌గా ఆయన పదవీ కాలాన్ని పొడిగించడాన్ని పురస్కరించుకుని పుష్పగుచ్ఛం అందించారు. ఈసందర్భంగా పలుఅంశాలపై బోయినపల్లి వినోద్‌కుమార్‌తో మాట్లాడారు. కార్యక్రమంలో కేయుసీటీఎ జాక్‌చైర్మన్ డాక్టర్ పి.కరుణాకర్‌రావు, డాక్టర్‌సాధు రాజేష్,డాక్టర్ మామిడి లింగయ్య,డాక్టర్ మాదాసి కనకయ్య పాల్గొన్నారు.

## దుగ్గొండి ఎంఆర్వోను కలిసిన నమిండ్ల స్వామి

**దుగ్గొండి, ఆగస్టు 27, ప్రభాతవార్త**

దుగ్గొండి తహసీల్దార్ సంపత్‌కుమార్‌ను శనివారం వరంగల్ జిల్లా ఎస్సీ, ఎస్టీ అట్రాసిటి విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ నెంబర్ దళిత కమిటీ మెంబర్ దళిత రత్న నమిండ్ల చిన్నస్వామి మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నూతనంగా ఎన్నికైన సందర్భంగా ఎంఆర్వోను కలిశామన్నారు. ఈ నెల 30న సివిల్స్ రైట్స్‌డైకు దళిత గిరిన గ్రామాల్లో పర్యటించి ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాల గూర్చి వివరించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ ఆనందకుమార్, జూనియర్ అసిస్టెంట్ రాజు పాల్గొన్నారు.






## డాక్టరేట్ అందుకున్న చెన్నారావుపేట యువకుడు




చెన్నారావుపేట, ఆగస్టు 27, ప్రభాతవార్త

చెన్నారావుపేట గ్రామానికి చెందిన యువకుడు తెలంగాణ ఉద్యమకారుడు సూత్రపు అనిల్ డాక్టరేట్ పట్టాను అందుకున్నారు. నిరుపేద కుటుంబానికి చెందిన అనిల్ ప్రజలపైనే భారం వేసి అంచెలంచెలుగా యూనివర్సిటి స్థాయికి ఎదిగారు. ఇదే క్రమంలో కాకతీయ యూనివర్సిటిలో మానవీయ శాస్త్రంలో అంబేద్కర్ యూనివర్సిటి వైస్ చాన్సలర్ ప్రొఫేసర్ సీతారామారావు ఆధ్వర్యంలో ఇంప్లిమెంటేషన్ ఆఫ్ సోషల్ సెక్యూరిటీ మెస్యూర్స్ అండ్ లేబర్ ప్రొగ్రాం అండ్ స్టడీ అనే అంశంపై పరిశోధనలు కొనసాగిచారు. అట్టి పరిశోధనలకు గాను కాకతీయ యూనివర్సిటి 2019లో డాక్టరేట్‌కు ఎంపికయ్యారు. ఈ మేరకు యూనివర్సిటి 22వ స్నాతకోత్సవ వేడుకల్లో తెలంగాణ రాష్ట్ర గవర్నర్ తమిళసై సౌందర్యరాజన్ చేతుల మీదుగా ఇట్టి డాక్టరేట్‌ను అందుకున్నారు.

## ముదిరాజ్ కుల దైవాన్ని అవమానించిన వారిపై చర్యలు తీసుకోవాలి



నర్సంపేట, ఆగస్టు 27, ప్రభాతవార్త

పట్టణంలోని పెద్దమ్మతల్లి దేవాలయ ప్రాంగణం ముందు శుక్రవారం 22వ వార్డుకు చెందిన కొంత మంది కుల దైవాన్ని అవమానించారని వీరిపై చర్యలు తీసుకోవాలంటూ ముదిరాజ్ కుల పెద్దలు పట్టణంలో ర్యాలిని నిర్వహించారు. అమరవీరుల స్థూపం వద్ద ధర్నా నిర్వహించి అనంతరం పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ కార్యక్రమంలో ముదిరాజ్ కుల సంఘం డివిజన్ అధ్యక్షులు జినుకల కొమ్మాలు, పెద్దమనిషి కీసరి వెంకటేశ్వర్లు, బోల్ల స్వామి, ప్రధాన కార్యదర్శి మోటం రవికుమార్, మున్సిపల్ కోఆప్షన్ సభ్యురాలు నాయిని సునిత, నాయిని వేణు తదితరులు పాల్గొన్నారు.

## సివిల్ రైట్స్‌డే కొనసాగించాలి

నల్లబెల్లి, ఆగస్టు 27, ప్రభాతవార్త



ప్రతి నెల చివరి తేదిన సివిల్ రైట్స్ డే తప్పనిసరిగా కొనసాగించాలని వరంగల్ జిల్లా ఎస్సీ, ఎస్టీ, అట్రాసిటి విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీసభ్యుడు దళిత రత్న నమిండ్ల చిన్నస్వామి కోరారు. ఈ సందర్భంగా శనివారం స్థానిక తహసీల్దార్ దూలం మంజులకు వినతిపత్రం అందేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రతి గ్రామంలోని దళిత వాడలో సివిల్ రైట్స్‌డేను తప్పనిసరిగా కొనసాగించి ఎస్సీ, ఎస్టీలకు హక్కులపై అవగాహన కల్పించాలని ఆయన కోరారు. రాజ్యాంగం కల్పించిన హక్కులను తలుసుకోవడం ప్రతి వ్యక్తికి అవసరమని దీని కోసం అధికారులు తప్పనిసరిగా ప్రజలకు అవగాహన కల్పించాలనిఆయన కోరారు. ఈ నెల 30న సివిల్ రైట్స్ డే నిర్వహించాలని ఆయన తహసీల్దార్‌ను కోరారు.

## వైద్యం చేయించుకున్న నిరుపేదలకు అండగా సిఎంఆర్ నిధులు



నర్సంపేట , ఆగస్టు 27, ప్రభాతవార్త

వైద్యం చేయించుకున్న నిరుపేదలకు అండగా సిఎంఆర్ నిధుల చెక్కులు వస్తాయనీ చైర్ పర్సన్ గుంటి రజనీ కిషన్ అన్నారు. నర్సంపేట శాసన సభ్యులు పెద్ది సుదర్శన్ రెడ్డి ఆదేశాల మేరకు శనివారం పట్టణంలోని వార్డులలో సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి సహకారంతో మంజూరు చేయించిన నర్సంపేట పట్టణానికి సంబందించిన రూ.7,10,500, 21 చెక్కులను పంపీణీ కార్యక్రమం జరిగింది. లబ్ధిదారుల గృహముల వద్దకు వెళ్లి సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపీణీ కార్యక్రమము మున్సిపల్ చైర్ పర్సన్ గుంటి రజనీ కిషన్, వైస్ చైర్మన్ మునిగాల వెంకట్ రెడ్డి, టీఆర్ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు నాగేల్లి వెంకట్ నారాయణ గౌడ్ మరియు కౌన్సిలర్లు మినుముల రాజు, గోలియా నాయక్, జుర్రు రాజు యాదవ్, రామా సాయం శ్రీదేవి సుధాకర్ రెడ్డి, రాయిడి కీర్తి రెడ్డి, దుశాంత్ రెడ్డి, గందె రజిత చంద్రమౌళి, దేవోజు తిరుమల సదానందం, మాజీ కౌన్సిలర్ మండల శ్రీనివాస్, పట్టణ పార్టీతో పాటు పార్టీ ఉపాధ్యక్షులు పెరిమాండ్ల ప్రభాకర్ రెడ్డి, వార్డు అధ్యక్షులు దుగ్గి రాజు పోతురాజు బాబు, టీఆర్ఎస్ పార్టీ శ్రేణులతో కలిసి పంపీణీ కార్యక్రమం పూర్తి చేయడం జరిగింది.

## విద్యార్థుల అభ్యున్నతిపై దృష్టి సారించాలి

చెన్నారావుపేట, ఆగస్టు 27, ప్రభాతవార్త



విద్యార్థుల అభ్యున్నతిపైన్నే ఉపాధ్యాయులు దృష్టి సారించాలని పలువురు విద్యార్థుల తల్లిదండ్రులు పేర్కొన్నారు. ఈ మేరకు మండలంలోని అమీనాబాద్ ప్రభుత్వ పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు ఆంగోతు భద్రయ్య అధ్యక్షతన శనివారం పేరెంట్స్ సమావేశం ఏర్పాటు చేశారు. పాఠశాలలో అన్ని గదులను తల్లిదండ్రులు పరిశీలించారు. అలాగే వారి సమక్షంలోనే విద్యార్థుల యొక్క అభ్యాసన సామర్థా ్యలు ఎలా ఉన్నాయో తెలుసుకున్నారు. ఈ సందర్భంగా వారు పలువురికి సలహాలు సూచనలు అందించారు. ప్రభుత్వ పాఠశాలను కాపాడుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు. ముఖ్యంగా పాఠశ్యాల అభివృద్ధి విద్యార్థుల భవిష్యత్‌లో ఉపాధ్యాయులే ఎంతో కీలకమన్నారు. అనునిత్యం వారి వెంటనే ఉంటూ ప్రయోజకులను చేయాల్సిన బాధ్యత ఉపాధ్యాయులదే అన్నారు. అలాగే తమవంతుగా మన ఊరు మనబడి పాఠశాలను కాపాడుకునేందుకు కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ సిద్దెన రమేష్, ఎంపిటిసి కడారి సునిత, కడారి సాయిలు, మేడి సతీష్,బేతి కర్ణాకర్, రమ, శంకర్, అనిత, సంధ్య, తదితరులు పాల్గొన్నారు.

## పైరవీలు లేకుండా పనులు చేయించుకోవాలి : తహశీల్దార్



నల్లబెల్లి, ఆగస్టు 27, ప్రభాతవార్త

తహసీల్దార్ కార్యాలయంలో ఎంలాంటి మధ్యవర్తిత్వం లేకుండా పైరవీలు లేకుండ నేరుగా మీ సేవలో ధరఖాస్తు చేసుకొని పనులు చేయించుకోవాలని స్థానిక తహసీల్దార్ దూలం మంజుల మండల ప్రజలకు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా శనివారం ఆమె మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల వృద్దాప్య పెన్షన్ కోసం దరఖాస్తు చేసుకునేందుకు అర్హులైన వ్యక్తులకు అవకాశం కల్పించింది.

ఈ నేపథ్యంలో ఆ వ్యక్తులు ఆధాయ దృవీకరణ పత్రం పొందడానికి తమసీల్దార్ కార్యాలయంలో ఎలాంటి పైరవీలు లేకుండా మీ సేవలో దరఖాస్తు చేసుకొని 48గంటల లోపు పొందాలని ఆమె సూచించారు. నేరుగా మీ సేవాలోనే దరఖాస్తు చేసుకోవాలి తప్ప ఎలాంటి పైరవీకారులు అవసరం లేదని ఆమె పేర్కొన్నారు.

## జీవో 69ని వెంటనే రద్దు చేయాలి




నల్లబెల్లి,ఆగస్టు 27, ప్రభాతవార్త

రాష్ట్ర ప్రభుత్వం కొత్తగా తీసుకొచ్చిన జీవో నెంబర్ 69ని వెంటనే రద్దు చేయాలని అదేవిధంగా గతంలో ఉన్న జీవో నెంబర్ 55ను అమలు పరచాలని కోరుతూ స్థానిక తహసీల్దార్ దూలం మంజులకు తెలంగాణ విశ్వబ్రాహ్మణ, విశ్వకర్మ ఐక్య సంఘం ఆధ్వర్యంలో వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆసంఘం మండల అధ్యక్షుడు ఆసం చంద్రమౌళి మాట్లాడుతూ వడ్రంగి చేతి వృతి పతి చేసుకునే వారికి గతంలో జీవో నెంబర్ 55ను ప్రభుత్వం అమలు చేసిందని దీంతోఎన్‌హెచ్‌పి లోడ్ కరెంట్ వాడుకోవడానికి ఎలాంటి పర్మిషన్ లేకుండా వాడుకునే అర్హత ఉండేదని అలాంటిది కులవృత్తి నమ్ముకొని రెక్కాడితే గాని డొక్కాడని కుటుంబాలకు ఈ జీవో రద్దుతో ఆర్థిక పడే ప్రమాధం ఉందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఈ నెల 5న రాష్ట్రప్రభుత్వం ప్రవేశపెట్టిన69 జీవోను అమలు చేయుటకు ప్రభుత్వంతో పాటు ఫారెస్ట్ అధికారులు ముందుకు పోతున్నట్లు ప్రకటణ చేశారని ఈ 69వ జీవోను అమలు చేస్తే తమ కుటుంబాలు వీదిన పడే అవకాశం ఉందని ఆయన వాపోయారు. వెంటనే కలవృత్తిని నమ్ముకొని జీవనం కొనసాగిస్తున్న తెలంగాణ విశ్వబ్రాహ్మణ, విశ్వకర్మ కుటుంబాలకు ఇబ్బంది కలిగే ప్రమాధం ఉందని వెంటనే ఈ జీవోను రద్దు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. అనంతరం మండల కేంద్రంలోని సుమారు 150మందితో భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆసంఘం కార్యదర్శి రమణాచారి, సదాచారి బ్రహ్మాచారి, లక్ష్మయ్య, నర్సింహస్వామి,సంతోషచారి, కోటిలింగాచారి, నాగభూషణచారి తదితరులు పాల్గొన్నారు.

## నర్సంపేట డిపోలో మెగా రక్తదాన శిబిరం




నర్సంపేట,ఆగస్టు 27, ప్రభాతవార్త

ఆర్టీసీ ఎండీ సజ్జనర్ ఆదేశాల మేరకు 75 సంవత్సరాల వజ్రోత్సవం ముగింపు సందర్భంగా నర్సంపేట ఆర్టీసి డిపో మేనేజర్ కే.బాబునాయక్ ఆధ్వర్యంలో శనివారం మెగా బ్లడ్ బ్యాంక్ ఏర్పాటు చేశారు. ఈ బ్లడ్ క్యాంప్‌కు నర్సంపేట శాసన సభ్యులు పెద్ది సుదర్శన్‌రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై బ్లడ్ క్యాంప్‌ను ప్రారంభించారు ఆయన మాట్లాడుతూ ఒక మనిషి ప్రాణాన్ని నిలపడానికి రక్తదానం ఎంతో ఉపయోగపడుతుందన్నారు. 18 సం.నిండిన వారు ఎవరైనా దాన చేయవచ్చు అన్నారు. 45వ మంది ఉదో ్యగులు రక్తదాన చేశారు. బ్లెడ్ క్యాంప్ ఏర్పాటు చేసిన డిపో మేనేజర్ కే.బాబునాయక్ రక్తదానం చేసిన ఉద్యోగులను ప్రశంస పత్రం అందజేసి అభినందించారు. ఈ కార్యక్రమంలో నర్సంపేట ఏరియా ఆసుపత్రి సూపరింటెండ్ డా.పి.గోపాల్, బ్లడ్ బ్యాంక్ మెడికల్ ఆఫీసర్ డా.స్నేహ ఎంఎఫ్ అమల, సెక్యూరిటీఆఫీసర్‌వీరారెడ్డి, గోలనకొండ వేణు, నాగిశెట్టి ప్రవీణ్, సోమ మాధవ్, 82 సార్లు రక్తదానం చేసిన రిటైర్డ్ ఉద్యోగి శ్రీనిధ్, భాగ్యమ్మ పుష్పలీల, సుజాత పాల్గొన్నారు.

# బరిగలపల్లిలో పేరెంట్స్ టీచర్స్ సమావేశం

### ప్రభుత్వ పాఠశాలల్లోనే చదివించాలి
### సర్పంచ్ గరిగ లత నర్సింగ రావు

*ములుగు, ఆగస్టు 27, ప్రభాతవార్త :*
మండలంలోని బరిగలపల్లి ప్రాథమిక పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు కొత్తపల్లి పోషన్న అధ్యక్షతన శనివారం పేరెంట్ స్, టీచర్స్ సమావేశం జరిగింది. ఈ సమవేశంలో విద్యార్థుల ప్రగతి, హాజరు, ప్రవర్తన, పాఠశాల అభివృద్ధి, మధ్యాహ్న భోజనం తదితరల అంశాలపై చర్చించారు. ఈ సందర్భంగా సర్పంచ్ గరిగ లత నర్సింగ రావు మాట్లాడుతూ పాఠశాలలో ఉపాధ్యాయులు సమర్థవంతమైన బోధన చేస్తున్నారని ఆయన తెలిపారు. విద్యార్థుల్లో కళా నైపుణ్యాలను మెరుగుపరిచేందుకు చేపట్టే కార్యక్రమాలు బాగున్నాయని అన్నారు. ఈ సమావేశంలో ఎస్ఎంసి చైర్మన్ కాయిత రమేష్, ఉపాధ్యాయులు పోరిక రతన్ సింగ్, ఉపసర్పంచ్ వైనాల రమేష్, వైస్ చైర్మన్ ఉడుత సరిత హరికిషన్ విద్యార్థుల తల్లిదండ్రులు వీరబోయిన రాజేందర్, లక్ష్మణ్, బిక్షపతి, నరి ్సంగరావు, విజయ లక్ష్మీ, సుధ, సుమలత తదితరులు పాల్గొన్నారు.



# కిసాన్ ఈకేవైసిని సద్వినియోగం చేసుకోవాలి

### సహాయ వ్యవసాయ సంచాలకులు కె.శ్రీపాల్
### వెంకటాపూర్ వ్యవసాయాధికారిణి ఎం.కళ్యాణి

*వెంకటాపూర్, ఆగస్టు 27, ప్రభాతవార్త :*
పిఎం కిసాన్ ఈకేవైసి ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని ములుగు సహాయ వ్యవసాయ సంచాలకులు కె. శ్రీపాల్ అన్నారు. వెంకటాపూర్ మండల వ్యవసాయాధికారిణి ఎం. కళ్యాణి ఆధ్వర్యంలో మండలంలోని వ్యవసాయ విస్తరణాధికారులు సర్వే నెంబర్ల వారిగా అంతర్జాలంలో నమోదు చేసిన పంటల వివరాలను నమోదు గురించి శనివారం క్షేత్రస్థాయి పర్యటన చేశారు. ఇందులో భాగంగా లక్ష్మీదేవిపేట రైతు వేదికను తనిఖీ చేశారు. గ్రామ సర్పంచ్ గట్టు కుమార స్వామి పాల్గొన్న ఈ సమావేశంలో వారు మాట్లాడుతూ పిఎం కిసాన్ లబ్దిదారులు ఈ నెల 31వ తేదీ లోపు వారి వివరాలు ఈకేవైసి సమీప కామన్ సర్వీస్ సెంటర్‌లో లేదా మీ సేవా కేంద్రంలో నమోదు చేసుకోవాలని లేనట్లైతే డబ్బులు రైతుల ఖాతాలో జమకావని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో వ యవసాయ విస్తరణాధికారి డి.దయాన, మీ సేవా కేంద్రం నిర్వాహకులు, రైతులు పాల్గొన్నారు.



# విద్యా వ్యవస్థను ప్రభుత్వం నిర్వీర్యం చేస్తుంది

### గౌట్ కాలేజీని సందర్శించిన ఎమ్మెల్యే సీతక్క

*ములుగు టౌన్, ఆగస్టు 27, ప్రభాతవార్త*
జిల్లా కేంద్రంలోని జూనియర్ కళాశాలలోని విద్యార్థులకు మెరుగైన వసతులు లేక ఇబ్బందులు పడుతున్నారని, కళాశాలలో ఉన్న ప్రధానమైన సమస్యలను పరిష్కరించాలని కమీషనర్‌కు, ములుగు జిల్లా కలెక్టర్‌కు ఫోన్ కాల్ ద్వారా ములుగు ఎమ్మెల్యే సీతక్క తెలిపారు. ప్రభుత్వ జూనియర్ కళాశాలను సందర్శించిన సందర్భంగా సీతక్క మాట్లాడుతూ మరుగుదొడ్లు, తాగునీరు సౌకర్యం సరిగా లేవని, ఉపాధ్యాయుల కొరత ఉందని, వొకేషనల్ కోర్సు లకు సంబంధించి జీఎఫ్‌సీ జనరల్ ఫౌండేషన్ కోర్సు లేకపోవడంతో పేద విద్యార్థులకు విద్య అందకుండా పోతుందన్నారు. కళాశాలలో కరెంటు , ఫ్యాన్లు, బెంచీలు, సరిగ్గా లేక పోవడంతో విద్యార్థులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. అనంతరం కళాశాల ప్రాంగణంలో ఉన్న పిచ్చి మొక్కలను విద్యార్థులతో కలిసి తొలిగించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు నల్లెల కుమారస్వామి, బానోత్ రవిచందర్, రేవంత్ యాదవ్, వంశీకృష్ణ, దేవ్‌సింగ్, గండి కుమార్, మావురపు తిరుపతి రెడ్డి, రమణాకర్, రాహుల్, శంకర్, శీలం అభిరామ్, శెట్టి చరణ్ గుర్రం స్వాతి, అభిరామ్, ఆకాశ్ తదితరులు పాల్గొన్నారు.



# మండల ఏర్పాటుపై బిజేపీ రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్‌కి వినతిపత్రం

*ములుగు టౌన్, ఆగస్టు 27, ప్రభాతవార్త*



ములుగు జిల్లాలోని మల్లంపల్లి మండల ఏర్పాటు గురించి మల్లంపల్లి మండల సాధన సమితి నాయకులు బిజేపీ రాష్ట్ర అధ్యక్షులు బండి సంజయ్‌ని కలిసి వినతిపత్రం అందజేశారు. తమ ఆకాంక్షను ప్రభుత్వానికి అందజేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మల్లంపల్లి మండల సాధన సమితి నాయకులు భూక్య లఖ్‌పత్, కత్తి హరీష్ గౌడ్, రామకృష్ణ, దాసరి వెంకటేష్, రాకేష్ శర్మ, రమేష్ పాల్గొన్నారు.

# దివ్యాంగురాలికి వీల్‌చైర్ అందజేత

*ములుగు టౌన్, ఆగస్టు 27, ప్రభాతవార్త*
మండలంలోని బండారుపల్లి గ్రామానికి చెందిన దివ్యాంగురాలైన లింగాల సంగీతకు ఎస్ఏజీ కిట్, వీల్ చైర్‌లను గ్రామ సర్పంచ్ అక్కల రఘోత్తం, ఉప సర్పంచ్ దొంగరి మహేందర్ చేతుల మీదుగా మహిళా శిశు మరియు దివ్యాంగుల శాఖ ఆధ్వర్యంలో అందించారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్లు వినోద, రాజలక్ష్మి, కవిత, ఆశాలు రమ, మంజుల వాణి తదితరులు పాల్గొన్నారు.



# చింతగూడెం పాఠశాలలో పీటీ సమావేశం

*కన్నాయిగూడెం, ఆగస్టు 27, ప్రభాతవార్త :*
కన్నాయిగూడెం మండలంలోని ఎంపీపీఎస్ చింతగూడెం పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు కోరగట్ల రవీందర్ అధ్యక్షతన పేరెంట్స్ టీచర్స్ సమావేశం శనివారం జరిగింది. ఈ సమావేశానికి సర్పంచ్ దుర్గం నారాయణ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సమావేశంలో విద్యార్థుల ప్రగతి, హాజరు, ప్రవర్తన, పాఠశాల అభివృద్ధి, మధ్యాహ్న భోజనం అమలు పై చర్చించారు. ఈ కార్యక్రమంలో ఎస్.ఎం.సి కమిటీ చైర్మన్ సునార్కని రాంబాబు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.



# ములుగు వార్త

# నోట్ బుక్స్ పంపిణీ చేసిన దేవ్‌సింగ్

*వెంకటాపూర్, ఆగస్టు 27, ప్రభాతవార్త :*
వెంకటాపూర్ మండలంలోని లక్ష్మీదేవిపేట ప్రభుత్వ ప్రాథమిక



పాఠశాలలో మున్సిపల్ కమీషనర్ (విఆర్ఎస్) భూక్య దేవ్‌సింగ్ శనివారం 40 మంది విద్యార్థులకు నోట్ పుస్తకాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ కుమారస్వామి, సామాజిక వేత్త దొంతి విజెందర్ రెడ్డి, ప్రధానో పాధ్యాయులు రాందేవ్ తదితరులు పాల్గొన్నారు.

# ఆరోగ్య కేంద్రాలలో వైద్యులు అందుబాటులో ఉండాలి

### సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి: పీఓ అకింత్

*ఏటూర్‌నాగారం,ఆగస్టు 27, ప్రభాతవార్త :*
ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో వైద్యాధికారులు అందుబాటులో ఉండి ప్రజలకు వైద్య సేవలు అందించాలనిఅలాగే సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని ఏటూర్‌నాగారం ఐటీడీఏ ప్రాజెక్ట్ అధికారి అంకిత్ (ఐఏఎస్) వైద్యాధికారులను ఆదేశించారు. స్థానిక ఐటీడీఏ కార్యాలయంలో పీఓ అంకిత్ శనివారం ములుగు జిల్లా వైద్యాధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పీఓ మాట్లాడుతూ అన్ని గ్రామాలలో వైద్య శిబిరాలు నిర్వహించాలని, ప్రతి శుక్రవారం డ్రై డే నిర్వహించాలని అన్నారు. ప్రతి ఇంట్లో ఐఆర్ఎస్ దోమల నివారణ మందు పిచికారి చేయించాలని, దోమ తెలర వినియోగం, పరసరాల పరిశుభ్రతపై ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. జిల్లాలో పరిధిలోని ప్రభుత్వ వైద్యశాలల్లో ప్రసవాల సంఖ్య తక్కువుగా ఉందని, ప్రసవాల సంఖ్య 100 శాతం పెరిగే విధంగా చర్యలు చేపట్టాలని, సహజ ప్రసవాల గురించి, కేసీఆర్ కిట్ ల గురించి గర్భిణులకు అవగాహన కల్పించాలని ప్రోగ్రాం అధికారిణి డాక్టర్ మృధులను ఆదేశించారు. కోవిడ్ వ్యాక్సినేషన్ అందరికీ 100 శాతం వేసే విధంగా చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో ఏపీఎఫ్ శిబిరాలు నిర్వహించి క్షయ వ్యాధి గ్రస్థులను త్వరిత గతిన నిర్ధారణ చేసి మందులను ఇవ్వాలని సూచించారు. మాతా శిశు, ఆరోగ్యం మరియు ఎపిడమిక్ మొబైల్ వైద్య బృంధాల పనితీరును క్రమం తప్పకుండా పర్యవేక్షించాలని ఎన్‌హెచ్ఎం ప్రోగ్రాం మేనేజర్‌ను ఆదేశించారు. ఆరోగ్య కమిషనర్ గిరిజన సంక్షేమ కమిషనర్ మార్గ దర్శకాల ప్రకారం ఆశ్రమ పాఠశాలలు, హాస్టల్స్, కళాశాలలు, ఇనిస్ట్యూట్స్‌లలో గల విద్యార్థులకు వైద్య శిబిరాలు ఏర్పాటు చేయాలని అన్నారు. అంగన్‌వాడీ కేంద్రాలను సందర్శించి వైద్య సేవలందించాలని అన్నారు. వైద్య సిబ్బంది ములుగు వెలుగు అటెండెన్స్ యాప్‌లోప్రతి రోజు హాజరు నమోదు చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ములుగు జిల్లా డిఎంఅండ్‌హెచ్ఓ డాక్టర్ అప్పయ్య, ఐటీడీఏ డిప్యూటీ డిఎం అండ్ హెచ్ఓ డాక్టర్ క్రాంతి కుమార్, ఎన్‌సీడీ ప్రోగ్రాం అధికారి డా. వెంకటేశ్వరరావు, ఎన్‌సీహెచ్ ప్రోగ్రాం అధికారిణి డా. మృధుల, అరుణ, ఎన్‌హెచ్ఎం ప్రోగ్రాం మేనేజర్ మహేందర్, టీబీ డీపీపీఎం కో ఆర్డినేటర్ సమ్మయ్య, మలేరియా సబ్ యూనిట్ అధికారి నర్సింగరావు తదితరులు పాల్గొన్నారు.



# పెండింగ్ కేసుల సత్వర పరిష్కారానికి కృషి చేయాలి



**భూపాలపల్లి, ఆగస్టు27, ప్రభాతవార్త**

నేరాల సంఖ్యను తగ్గించటంతో పాటు పెండింగ్ కేసులను సత్వరమే పరిష్కరించుకటు కృషి చేయాలని జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఎస్పీ జే సురేందర్‌రెడ్డి అన్నారు. నేరాల నియంత్రణ, పోలీస్ దర్యాప్తు తీరుతెన్నులపై శనివారం సమీక్షా సమావేశం జిల్లా పోలీస్ కార్యాలయంలో జరిగింది. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ నేరాల సంఖ్యను గణనీయంగా తగ్గించుటకు కృషి చేయటంతో పాటు పోలీస్ స్టేషన్‌లలో నమోదైన కేసులలో నాణ్యమైన దర్యాప్తు చేపడుతూ కోర్ట్ డ్యూటీ అధికారులతో సమన్వయం చేసుకుంటూ కోర్టు ట్రయల్‌కు ఎప్పటికప్పుడు హాజరు కావాలన్నారు. అలాగే పోలీస్ స్టేషన్‌లకు వచ్చే పిర్యాదుదారులతో మర్యాదపూర ్వకంగా ఉండాలని, వారు తీసుకువచ్చే పిర్యాదులను చట్టప్రకారం తక్షణమే పరిష్కరించాలన్నారు. అన్ని వర్టికల్‌లలో ప్రతిభ చూపిన 14 మంది పోలీస్ అధికారులు,




సిబ్బందికి ప్రశంస పత్రాలను అందజేశారు. జిల్లాలో మహిళలు, పిల్లల పట్ల జరుగుతున్న నేరాల పట్ల స్పందించి కేసు నమోదు చేసి నాణ్యతతో కూడిన దర్యాప్తు పూర్తిచేసి చార్జీషీట్లను నియమిత కాలంలో కోర్టుకు సమర్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు ఎస్పీ శ్రీనివాసులు, కాటారం, భూపాలపల్లి డీఎస్పీలు బోనాల కిషన్, రాములు, కిషోర్‌కుమార్, ఇన్స్‌పెక్టర్ పెద్దన్న కుమార్, జానీ నర్సింహులు, వాసుదేవరావు, అజయ్‌కుమార్, పులి వెంకట్, రంజిత్‌రావు, కిరణ్, సతీష్ పాల్గొన్నారు.

## రెండోసారి సిపిఐ జిల్లా కార్యదర్శిగా బి. విజయ్ సారథి ఎన్నిక

**మహబూబాబాద్ రూరల్, ఆగస్టు 27, ప్రభాతవార్త:**



మహబూబాబాద్ సిపిఐ పార్టీ జిల్లా కార్యదర్శిగా జిల్లా కేంద్రానికి చెందిన బి. విజయ్ సారధి ఎన్నికయ్యారు. ఈ నెల 24,25 తేదీలలో జిల్లా కేంద్రంలో జరిగిన సిపిఐ జిల్లా 2వ మహాసభ నిర్వహించగా రెండోసారి సిపిఐ రాష్ట్రకమిటీ సూచనల మేరకు బి. విజయ్ సారధిని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఈ ప్రాంతంలో రైతాంగ సమస్యలపై ఉద్యమాలు చేస్తూ పోడు రైతుల కోసం పోరాటాలు నిర్వహించడం జరిగిందని పేర్కొన్నారు. తనకు రెండోసారి పార్టీ నాయకత్వం కార్యదర్శిగా ఎన్నిక చేసినందుకు కృతజ్ఞతలు తెలుపుతూ జిల్లాలో పార్టీ అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానన్నారు.

## బొల్లికుంట వాగ్దేవి కాలేజీ నుంచి బండి సంజయ్ ప్రజా సంగ్రామ యాత్ర

**మామునూర్, ఆగష్టు 27, ప్రభాతవార్త**



బీజేపి రాష్ట్ర అధ్యక్షులు, కరీంనగర్ ఎంపీ బండిసంజయ్ చేపట్టిన ప్రజాసంగ్రామ యాత్రలో భాగంగా ఐనవోలులో యాత్ర ముగించుకుని శుక్రవారం రాత్రి బొల్లికుంట వాగ్దేవి ఇంజనీరింగ్ కళాశాలలో బస చేసిన బండి సంజయ్ శనివారం ఉదయం 10.30కు మూడో విడత ప్రజా సంగ్రామ యాత్రకు బయల్దేరడం జరిగింది. ఈ ప్రజా సంగ్రామ యాత్ర మామునూర్ గ్రామానికి రాగానే రాష్ట్ర కిసాన్ మోర్చ రాష్ట్ర అధికార ప్రతినిధి బండి సాంబయ్య యాదవ్,బీజేపి రాష్ట్ర అధికార ప్రతినిధి మాదిరెడ్డి దేవేందర్ రెడ్డి, సికింద్రాబాద్ మహంకాళి జిల్లా ఇంచార్జ్ బన్న ప్రభాకర్ సమక్షంలో పూలతో బండి సంజయ్ ప్రజా సంగ్రామ యాత్రకు స్వాగతం పలికారు. అధిక సంఖ్యలో బీజేపి నాయకులు, కార్యకర్తలు, యువతతో, పోలీస్‌ల బారీ బందోబస్తు మధ్య బండి సంజయ్ యాత్ర రంగశాయిపేట వైపుకు బయల్దేరడం జరిగింది.




## మల్లంపల్లి మండలం చేయాలని ముఖ్యమంత్రికి బహిరంగ లేఖ

### రిజిష్టర్ పోస్టు ద్వారా చేరవేత

**ములుగు టౌన్, ఆగష్టు 27, ప్రభాతవార్త**

మల్లంపల్లి మండల సాధన సమితి మండల ఏర్పాటు కోసం చేస్తున్న రిలే నిరహార దీక్షలు 32వ రోజుకు చేరాయి. ఈ సందర్భంగా మల్లంపల్లి మండల సాధన సమితి నాయకులు మాట్లాడుతూ ముఖ్యమంత్రికి మల్లంపల్లి మండల ఏర్పాటు ఆకాంక్షను తెలియజేసేందుకు బహిరంగ లేఖ పంపామని అన్నారు. ఈ లేఖలో 2018-19 సంవత్సరంలో ములుగులో జరిగిన ఎన్నికల సభలో కేసీఆర్ హామీని గుర్తు చేశారు. మూడు సంవత్సరాలుగా మల్లంపల్లి మండల సాధన సమితి చేస్తున్న ఉద్యమాన్ని నూతనంగా ఏర్పడిన 13 మండలాలలో మల్లంపల్లి పేరు లేకపోవడంతో ఆత్మహుతి ప్రయత్నం చేసుకున్న ఇద్దరు వ్యక్తుల ప్రస్తావనతో పాటు మూడు సంవత్సరాలుగా చేస్తున్న ఉద్యమ కార్యక్రమాలను లేఖలో పేర్కొన్నామని తెలిపారు. ఇప్పటికైనా మల్లంపల్లి మండలం ఏర్పాటు చేయాలని ముఖ్యమంత్రిని కోరామని అన్నారు. ఈ కార్యక్రమంలో సాధన సమితి నాయకులు గోల్కొండ రాజు, కానుగంటి సతీష్, అనిల్ రెడ్డి, సంపత్, చందా రాము, బక్కి నాగరాజు, తోటకూరి శ్రీకాంత్, బాబుల్, జింక వేణు, మాచర్ల రాజు, అల్లపు రాజు, చిమ్మని నరేష్, గొట్టెముక్కుల రాకేష్ వర్మ, బలుగు గణేష్, దాసరి వెంకటేష్, నల్లెల రాజేష్. అఖిల పక్ష నాయకులు ల్యాద శ్యామ్‌రావు, చిట్టి రెడ్డి రాంరెడ్డి, గోల్కొండ రవి, చెరుకుపెల్లి శ్రీకాంత్ రెడ్డి, ముత్యాల వెంకటేశ్వర్లు, కందగట్ల ప్రదీప్, కర్ణాకర్ రెడ్డి, గూడెపు రాజిరెడ్డి, ల్యాద లక్ష్మణ్, రాజేశ్వర్ రావు, భాషబోయిన సురేష్, తాళ్లపెల్లి సాంబన్న, కొంగరి నరేందర్, కొంగరి పైడి, లద్దునూరి రాజశేఖర్, మంద చింటు తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ అభివృద్ధి కేసీఆర్‌తోనే సాధ్యం



### - ఎమ్మెల్యే రెడ్యానాయక్

**మరిపెడ, ఆగస్టు 27, ప్రభాతవార్త:**

తెలంగాణ రాష్ట్ర సంపూర్ణ అభివృద్ధి ముఖ్యమంత్రి కేసీఆర్‌తోనే సాధ్యమవు తుందని ఎమ్మెల్యే డిఎస్ రెడ్యానాయక్ అన్నారు. శనివారం మున్సిపాలిటీ కేంద్రం లోని జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ గుడిపుడి నవీన్ రావు అతిథి గృహంలో ఆసరా ఫించన్ల పంపిణీ విషయమై నియోజకవర్గ స్థాయి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నేటినుండి వచ్చే నెల 7 వరకు నియోజక వర్గంలోని ఆరు మండలాల్లో సుమారు 9 వేల మందికి ఆసరా ఫించన్లు పంపిణీ చేస్తున్నామన్నారు. 57 సం॥లు నిండిన ప్రతి ఒక్కరికి ఆసరా ఫించన్లు పంపిణీ చేయడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉందన్నారు. ఈ సమావేశంలో ఎంపీపి గుగులోతు అరుణా రాంబాబు, జెడ్పీటీసి తేజావత్ శారదా రవీందర్, మున్సిపల్ చైర్‌పర్సన్ గుగులోతు సింధూర కుమారి, నర్సింహులపేట, దంతాలపల్లి, కురవి, డోర్నకల్, చిన్నగూడూరు మండలాల ఎంపీపీలు, జెడ్పీటీసీలు, ఎంపీటీసీలు, సర్పంచులు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## దళితుల అభ్యున్నతికి దళితబంధు పథకం

### ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి

**పరకాల, ఆగస్టు 27, ప్రభాతవార్త**



అర్ధికంగా అట్టడుగున ఉన్న దళితుల అభ్యున్నతికి సీఎం కేసీఆర్ తీసుకున్న సాహ సోపేత నిర్ణయంతోనే దళితబందు అమల వుతుందని రాష్ట్రంలో ఇవిజయవంత అయితే పరకాల ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి పరకాల మున్సిపాలిటి 16వ వార్డు పరిధిలో దళితబందు పథకంలో నూతనంగా ఏర్పాటు చేసిన హోల్‌సేల్ కూలడ్రింక్స్ షాపును ప్రారంభించారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ సీఎం కేసిఆర్ రూ 17500 కోట్లతో ధళితబందు పథకాన్ని అమలు చేస్తున్నారని తెలిపారు. లబ్ధిదారులు స్వయం ఉపాధితో పాటు పదిమందికి పని కల్పించే స్థాయికి ఎదగాలని ఆకాక్షించారు. తెలంగాణ దళితులు దేశానికి దిక్సూచిలా మారాల న్నారు. 75 ఏళ్లలో ఏ ప్రధాని, ఏ ముఖ్య మంత్రి ఆలోచన చేయని విధంగా సీఎం కేసిఆర్ దళిత బందును ప్రారంభించా రన్నారు. కేసిఆర్ 1987-88 ప్రాంతంలో సిద్దిపేట ఎమ్మెల్యేగా ఉండగా... దళిత చైతన్య జ్యోతి పథకాన్ని ప్రారంభించి దళితులను చైతన్యవంతులను చేశారని గుర్తు చేశారు. ముఖ్యమంత్రి కేసిఆర్ పాలనలో తెలంగాణరాష్ట్రం ఎంతో అభివృద్ధి సాధించి దేశానికి మార్గ దర్శి అయిందన్నారు. సీఎం కేసిఆర్ అంటే పరివర్తనకు, మార్పునకు చిహ్నామన్నారు. ఈ కార ్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్, వైస్ చైర్మన్, కౌన్సిలర్లు, కోఆప్షన్ సభ్యులు, మార్కెట్ చైర్మన్ కమిటీ సభ్యులు పరకాల, పట్టణ తెరాస నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## మోడల్ స్కూల్‌ను సందర్శించిన మున్సిపల్ కమిషనర్

**గోవిందరావుపేట, ఆగస్టు 27. ప్రభాతవార్త:**



గోవిందారావుపేట మండలం చల్వాయిలోగల మోడల్ స్కూల్‌ను మున్సిపల్ కమిషనర్ దేవ్‌సింగ్ (వీఆర్ఎస్)పాఠశాల ప్రిన్సిపల్ నిజాముద్దీన్ ఆహ్వానం మేరకు శనివారం సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మోడల్ స్కూల్‌ను సందర్శించి విద్యార్థులతో ముచ్చటించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు పర్యావరణ పరిరక్షణపై పూర్తి అవగాహన కల్పించడం జరిగింది. అనంతరం సుమారు 500 జ్యూట్ బ్యాగ్‌లను పంపిణీ చేశారు. కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, సిబ్బంది పాల్గొన్నారు.

## తప్పని సరిగా బూస్టర్‌డోస్ తీసుకోవాలి

**గార్ల, ఆగష్టు27 ప్రభాతవార్త:**



కరోనా వైరస్ భారినుండి రక్షించుకోవడానికి అర్హులైన ప్రతి ఒక్కరు బూస్టర్‌డోస్ వ్యాక్సిన్ తీసుకోవాలని జిల్లా ఉపవైద్యాధికారి డాక్టర్ అంబరిషా పెర్కొన్నారు. బూస్టర్‌డోస్ వ్యాక్సినేషన్ స్పెషల్‌డ్రైవ్‌లో భాగంగా శనివారం స్థానిక ఆరోగ్యఉపకేంద్రం3, బుద్దారం యుఐపి,లను అకస్మికంగా సందర్శించి తనిఖీ చేశారు. ఈసందర్భంగా రికార్డులను పరిశీలించి ఇమ్యునైజేషన్ పక్రీయ వివరాలను అడిగితెలుసుకొని పలుసూచనలు, సలహాలు చేశారు. ఈ కార్యక్రమంలో సిహెచ్ఓ కృష్ణార్జునరావు, ఎస్‌యుఓ శ్రీనివాస్, హెచ్ఈఓ శ్రీహరి, ఏఎన్ఎంలు లలిత, దివ్య, అంగన్‌వాడి టీచర్ నాగమణి, తదితరులున్నారు.

# ఆడవాళ్లపై అఘాయిత్యాలు అరికట్టడంలో ప్రభుత్వాలు వైఫల్యం

**-ఏఐఎఫ్ డీడబ్ల్యూ రాష్ట్ర సహాయ కార్యదర్శి వంగాల రాఘుసుధ**

*ఖిలావరంగల్, ఆగష్టు 27, ప్రభాతవార్త*




ఆడవాళ్లపై అఘాయిత్యాలు అరికట్టడంలో పాలకులకు ఎలాంటి చిత్తశుద్ధి లేదని ఇలాంటి స్థితిలో మహిలలు తమను తాము రక్షించుకోవడానికి తగిన విధంగా తిరగబడాలని ఏఐఎఫ్ డీడబ్ల్యూ రాష్ట్ర సహాయ కార్యదర్శి వంగలా రాగసుధ పిలుపనిచ్చారు. శనివారం అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సమాఖ్య (ఏఐఎఫ్డీడబ్ల్యూ) జిల్లా ముఖ్య కార్యకర్తల సమావేశం కేసరి ఇందిర అధ్యక్షతన స్థానిక ఓంకార్ భవన్‌లో జరిగింది. దీనికి ముఖ్య అతిథిగా విచ్చేసిన వంగల రాగసుధ మాట్లాడుతూ సమాజంలో సగభాగమైన మహిళలపై రోజు రోజుకీ అఘాయిత్యాలు హత్యలు విపరీతంగా పెరిగిపోతున్నాయని వీటిని అరికట్టాల్సిన పలాకులు అదివిస్మరించి మరింత పెంచి పోషించే విధంగా ఆడవాళ్లను ఆటవస్తువుగా చేస్తు కార్పోరేట్ శక్తుల లాభాల కోసం అంగాంగ ప్రదర్శనలు నిర్వహించి మహిళలపై వేధింపులకు మానభంగాలకు ఆత్మహత్యలకు పరోక్ష కారణం అవుతున్నారని అలాగే చట్టాలు సైతం వత్తాసు పలికే విధంగా నిర్వహిస్తున్నారని ఇలాంటి నేరాలు ఘోరాలు పాల్పడే వారికి వత్తాసు పలికే విధంగా నిర్వహించారని ఇలాంటి పరిస్థితుల్లో మహిళలు అబల కాదని సబల అని నిరూపించుకునే విధంగా తమపై జరుగుతున్న అఘాయితానయల పట్ల అప్రమత్తంగా ఉండాలని అందుకోసం స్వీయ రక్షణ తిరుగుబాటుకు సిద్దపడాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఎస్సారెస్పీ కెనాల్ గ్రామ కమిటీని ఎన్నుకోవడం జరిగింది. గ్రామ అధ్యక్షులుగా మట్టెడ కవిత, గ్రామ కార్యదర్శిగా కీసరి ఇందిర గ్రామ కమిటీ సభ్యులుగా తొమ్మిది మందిని ఎన్నుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఏఐఎఫ్డీఎస్ రాష్ట్ర గర్ల్స్ కన్వీనర్ మాస్ సావిత్రి, రాచమల్ల జానకి, మట్టెడ పద్మ, మట్టెడ జమున, మేకల రాధ, మేకల సుజాత, మేకల పూలమ్మ, పులపాక స్వర్ణ తదితరులు పాల్గొన్నారు.

# మంచినీళ్ళు త్రాగితే దళిత విద్యార్థి ప్రాణం తీస్తారా ?

**-విద్యాబుద్ధులు నేర్పే పంతులు మనస్సులో కులాహంకారం**
**-మాటలకే పరిమితం అయిన అంటరానితనం అమానుషం**
**-దళితులు చేసే తప్పు అగ్రకులాలకు పాలన అప్పచెప్పడం**
**-కేవీపీఎస్ రంగశాయిపేట ఏరియా కమిటీ కార్యదర్శి ఉసిల్లకుమార్**

*మామునూర్, ఆగష్టు 27, ప్రభాతవార్త*



భారతదేశంలోని అంటరానితనంపై అలు పెరుగని పోరాటం చేసి మనుషుల మధ్య విలువలు పెంచి స్త్రీ పురుషులందరూ సమానం, మనుషులందరూ ఒక్కటే అంటూ భారతదేశంలో సాంఘీక అసమానతలను రూపుమాపి, మూఢ నమ్మకాలను మంట కలిపి సాంఘిక సంఘ సంస్కర్తలు తలదించుకునేలా భారతదేశంలో అంటరానితనం ఆనవాల్లు కనిపిస్తునే ఉన్నాయి. అంటూ కుల వివక్ష పోరాట సమితి రంగ శాయిపేట ఏరియా కార్యదర్శి ఉసిల్ల కుమార్ కుల అహంకార ధోరణిపై ఆగ్రహం వ్యక్తం చేశారు. అనంతరం ఉసిల్ల కుమార్ మాట్లాడుతూ కేంద్ర బీజేపి పార్టీ ఎనిమిదేండ్ల పాలనలో దళితులకు రక్షణ పూర్తిగా కరువైందని మంచనీళ్ల కుండను ముట్టుకున్నాడని రాజస్థాన్‌లో తొమ్మిదేండ్ల దళిత విద్యార్థి ఇంద్రకుమార్ మేగ్వాల్‌ను కొట్టి చంపారని అన్నారు. హంతక టీచర్‌ను కఠినంగా శిక్షించాలని, ఇలాంటి ఘటనలు పున రావృతం కాకుండా చూడాలని కేంద్ర ప్రభుత్వంపై డిమాండ్ చేశారు. భారతీయ విద్యావ్యవస్థ ఇప్పటికీ పూర్తిగా మనువాద చాందస భావాలతో ఉందన్నారు. భారతీయ విద్యావ్యవస్థలో కుల, మతం మతోన్మాదం వంటిదుర్మార్గాలు నేటికి కొనసాగడం సిగ్గుచేటన్నారు. భారత స్వాతంత్ర్యం వచ్చి 75 ఏళ్లు గడిచినా, దళితులు సమాజంలోని ఇతర బలహీన వర్గాలు వారికి అర్హులైన స్వేచ్ఛను పొందలేకపోతున్నారని విమర్శించారు.

# ఆసరా ఫించన్లు పంపిణీ చేసిన ఎమ్మెల్యే రాజయ్య

*వేలేరు, ఆగష్టు 27, ప్రభాతవార్త*



అర్హులైన ప్రతి ఒక్కరికి ఆసరా పించన్లు పంపిణీ చేస్తామని ఎమ్మెల్యే రాజయ్య అన్నారు. శనివారం మండలంలోని రైతు వేదిక వద్ద వేలేరు ఎంపీపీ కేశిరెడ్డి సమ్మిరెడ్డి అధ్యక్షతన ఏర్పాటుచేసిన సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరై లబ్ధిదారులకు ఆసరా ఫించన్ కార్డులు, 16 మంది లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మి చెక్కుల పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వేలేరు మండలానికి కొత్తగా 855 మందికి ఆసరా ఫించన్లు కార్డులు పంపిణీ చేసినట్లు తెలిపారు .దేశంలో ఎక్కడా లేని విధంగా ఒక తెలంగాణ రాష్ట్రంలోనే వృద్ధాప్య ఫించన్లు ఇచ్చే వయోపరిమితిని 57 సంవత్సరాలకు తగ్గించి 57 సంవత్సరాలు పైబడిన వారందరికీ వృద్ధాప్య పెన్షన్స్ ఇస్తున్న ఏకైక ముఖ్యమంత్రి కేసీఆర్ మాత్రమేనని తెలిపారు. ఇటీవల కాలంలో ప్రకటించినవిధంగా రాష్ట్ర వ్యప్తంగా 10 లోల క్తొ ఫింజన్లు మంజూరు చేశారన్నారు. అందుకు సంబంధించిన ఆసరా ఫించన్ల కార్డ్స్ లబ్ధిదారులకు మండలాల వారీగా ఈ రోజునుంచి పంపిణీచేస్తున్నట్లు తెలిపారు. ఆ తర్వాత మీ గ్రామాలలో ఆసరా ఫించన్ కార్డులు పంపిణీ చేయడం జరుగుతుందని తెలిపారు. అదేవిధంగా దేశంలో ఏ రాష్ట్రంలో లేని విధంగా వృద్ధాప్య చేనేత కార్మికులకు బీడీ కార్మికులకు గీత కార్మికులకు, వితంతువులకు, ఒంటరి మహిళలకు బోదకాలు వ్యాధిగ్రస్తులకు, ఎయిడ్స్ కిడ్నీ వ్యాధిగ్రస్థులకు డయాలసిస్ కోసం రూ. 2016/- ఫించన్లు మంజూరు చేస్తున్నామని తెలిపారు. దేశంలో ఎక్కడా లేని విధంగా బీడీకి భీమా అనే పేరుతో బీడీ కార్మికులు ప్రమాదవశాత్తు చనిపోతే రైతు భీమా మాదిరిగా రూ. 5లక్షలు ఇచ్చే బీడీ భీమా కార్యక్రమాన్ని కూడా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తీసుకొచ్చిందనే విషయాన్ని తెలిపారు. అనంతరం వేలేరు మండలంలోని వివిధ గ్రామాలకు సంబంధించిన 16 మంది లబ్ధిదారులకు రూ. 16,01,586ల కళ్యాణలక్ష్మి, షాదీముబారక్ చెక్కులను లబ్ధిదారులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ చాడ సరిత, ఎంపీపీ కేసిరెడ్డి సమ్మిరెడ్డి వైస్ఎంపీప సంపత్, సంర్పచ్‌ల ఫోరం అధ్యక్షుడు కాయిత మాధవరెడ్డి, తహశీల్దార్ సమ్మయ్య, ఎంపీడీఓ రవీందర్, కోఆప్షన్ సభ్యులు జానీ, వివిధ గ్రామాల సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, లబ్ధిదారులు పాల్గొన్నారు.

# ఈ నెల 30న గురుకులం కళాశాలలో స్పాట్ అడ్మిషన్లు

*భీమదేవరపల్లి, ఆగష్టు 27, ప్రభాతవార్త*

వంగర గురుకులం కళాశాలలోస్పాట్ అడ్మిషన్లు కలవని ప్రిన్సిపల్ ఏ సురేఖ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. బైపీసీ ఇంగ్లీష్ మీడియంలో ఓపెన్ ఒకటి అర్ఫాన్ ఒకటి ఎస్సీలో మూడు బీసీలో ఒకటి ఎంపీసీలో బీసీఏ కేటగిరిలో రెండు బీసీఈ కేటగిరీలో ఒకటి ఈడబ్ల్యూఎస్ కేటగిరి లో రెండు అడ్మిషన్లు ప్రథమ సంవత్సరంలో ఈ నెల 30న నిర్వహిస్తున్నట్లు ప్రిన్సిపల్ తెలిపారు. టీఎస్ఆర్‌జేసి ప్రవేశ పరీక్ష రాసిన ఆసక్తి గల అభ్యర్థులు ఈ నెల 30న ఉదయం 10 గంటలకు జరిగే స్పాట్ అడ్మిషన్లు పాల్గొనాలని ప్రిన్సిపల్ తెలిపారు.

# సీఎం రిలీఫ్ ఫండ్ పంపిణీ చేసిన టీఆర్ఎస్ నాయకులు

*భీమదేవరపల్లి, ఆగష్టు 27, ప్రభాతవార్త*

భీమదేవరపల్లిలో సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు టీఆర్ఎస్ నాయకులు పంపిణీ చేశారు. శనివారం మండల టీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు మహేందర్ రెడ్డి ఆధ్వర్యంలో కన్నారం గ్రామానికి చెందిన బైరగుని లావణ్యకు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ టీఆర్ఎస్ నాయకులైన మైనార్టీ సెల్ రాష్ట్ర నాయకుడు నవాబ్ పాషా ముల్కనూర్ మేజర్ గ్రామ పంచాయితీ సర్పంచ్ మాడుగుల కొమురయ్య చేతుల మీదుగా సీఎం రిలీఫ్ పండ్ చెక్కు అందజేశారు.

# వరంగల్ వార్త

# రత్నగిరిలో ఘనంగా లక్ష్మీ నరసింహాస్వామి జాతర

**-లక్ష్మీనరసింహాస్వామిని దర్శించుకున్న జడ్పీ చైర్మన్ సుధీర్**

*భీమదేవరపల్లి, ఆగష్టు 27, ప్రభాతవార్త*



రత్నగిరి గ్రామంలో లక్ష్మీనరసింహాస్వామి జాతర ఘనంగా జరిగిది. శనివారం శ్రీనివాస శర్మ గోపి శర్మ వేద పండితులు లక్ష్మీనరసింహాస్వామి జాతర ఘనంగా జరిగింది. శనివారం గోపి శర్మ వేద పండితులు లక్ష్మీ నరసింహాస్వామి తెల్లవారు జాముున గణపతి పూజతో ప్రారంభించి నరసింహాస్వామికి ముడుకులు నైవేద్యాలు మండల పరిధిలోని 22 గ్రామాల భక్తులుగా తరళివచ్చి తమ మొక్కులను తీర్చుకున్నవారు చెల్లించి కొత్తగా కోరికలు కోరుకునే భక్తులు ముడుపు కట్టి కోరికలు తీరిన తర్వాత తమ ముడుపులు చెల్లించి దేవుని దర్శించుకుని భక్తులు ప్రసాదాలు పంచి తమ నివాస ప్రాంతాలకు తిరిగి వెళ్లిపోతారు లక్ష్మీనరసింహాస్వామి జాతరకు జడ్పీ చైర్మన్ సుధీర్ కుమార్ పాల్గొన్నిరు. జడ్పీ చైర్మన్‌కు స్థానిక సర్పంచ్ వంగ సురేష్ ఎంపీటీసీ మహ్మద్ వలి గ్రామపంచాయితీ వార్డ్‌మెంబర్స్ ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ జక్కుల అనిత రమేష్ ఎంపీడీఓ భాస్కర్ మైనార్టీ రాష్ట్ర నాయకుడు నవాబ్ భాషా ఎంపీటీసీ మహమ్మద్ వలి మాణిక్యాపురి ఎంపీటీసీ గోపిశర్మ తదితరులు పాల్గొన్నారు.

# పర్యావరణ హితం కోసం మట్టి ప్రతిమలను పూజించండి

**బల్దియా మేయర్ గుండు సుధారాణి**

**మట్టి విగ్రహాలను అందజేసిన మేయర్, కమీషనర్**

*పోచమ్మమైదానం, ఆగష్టు 27, ప్రభాతవార్త*



పర్యావరణ హితం కోసం మట్టి ప్రతిమలను పూజించాలని బల్దియా మేయర్ గుండు సుధారాణి పేర్కొన్నారు. శనివారం ప్రధాన కార్యాలయంలోని కౌన్సిల్‌హాల్‌లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో నగర మేయర్ గుండు సుధారాణి కమీషనర్ పి.ప్రావీణ్యలు పాల్గొని మట్టి వినాయక విగ్రహాలను ఆర్పిలు బల్దియా సిబ్బందికి పంపిణీ చేశారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో మేయర్ మాట్లాడుతూ వివిధ రకాల రసాయనాలు, ప్లాస్టర్ ఆఫ్ పారీస్‌తో తయారు చేసి విగ్రహాల వల్ల ఏర్పడిన కాలుష్యంతో పర్యావరణానికి ముప్పు వాటిల్లుతోందన్నారు. పర్యావరణాన్ని పరిరక్షించి భవిష్యత్ తరాలకు ఆరోగ్యకరమైన, అందమైన సమాజాన్ని ఇవ్వాల్సిన బాధ్యత మనపై ఉందని, పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరు కృషి చేయాల్సిన అవసరం ఉందని తెలిపారు. ఇందుకోసం నగర ప్రజలకు ఆదర్శంగా నిలవడానికి బల్దియా తరుపున ఆర్పిలు ఉద్యోగులు, సిబ్బందికి మట్టి విగ్రహలను అందజేయడం జరిగిందని, నగర ప్రజలు పర్యావరణ స్ఫూర్తిని కొనసాగిస్తు మట్టి వినాయకులను ప్రతిష్టించి పూజించాలని బల్దియా వ్యాప్తంగా 66వ డివిజన్‌లలోమట్టి వినాయక ప్రతిమలను అందజేయడం జరుగుతుందని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో సెక్రటరీ విజయలక్ష్మి, సీఎంహెచ్ఓ డాక్టర్ జ్ఞానేశ్వర్, ఎం.హెచ్ఓ డాక్టర్ రాజేష్, వెటర్నరీ, డాక్టర్ గోపాల్ రావు, బల్దియా సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

జనగామ వార్త

# ఆసరా పింఛన్లు మంజూరు నిరంతర ప్రక్రియ

## ఎమ్మెల్యే డాక్టర్ టి.రాజయ్య

**రఘునాథపల్లి, ఆగస్టు27, ప్రభాతవార్త:**
మండలంలోని వివిధ గ్రామాలకు కొత్తగా మంజూరైన 1987మందికి నూతన ఆసరా పెన్షన్ల కార్డులను లబ్ధిదారులకు స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ టి.రాజయ్య పంపిణీ చేశారు. శనివారం మండలకేంద్రంలోని ఖిలాషాపూర్ రోడ్డులోగల ఏఎస్ఆర్ ఫంక్షన్‌హాల్‌నందు రఘునాథపల్లి మండలంలోని వివిధ గ్రామాలకు నూతనంగా మంజూరైన ఆసరా పింఛన్ కార్డుల పంపిణీ కార్యక్రమం జిల్లా సర ్పంచ్‌ల ఫోరం అధ్యక్షులు, స్థానిక సర్పంచ్ పోకల శివకుమార్ గుప్తా అధ్యక్షత వహించగా, ఎమ్మెల్యే రాజయ్య ముఖ్య అతిథిగా పాల్గొని జిల్లా అదనపు కలెక్టర్ అబ్దుల్‌హమీద్, డీఆర్‌డీవో జి.రాంరెడ్డి సమక్షంలో పంపిణీ చేశారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ దేశంలోని 28రాష్ట్రాలలో 46లోల మందికి వివిధరకాలైన ఆసరా పెన్షన్లు ఇస్తున్న తెలంగాణ రాష్ట్రం అన్నారు. దేశంలో ఎక్కడా లేని విధంగా వృద్ధాప్య పెన్షన్లు ఇచ్చే వయోపరిమితిని 57సంవత్సరాలకు తగ్గించి 57సంవత్సరాలు పైబడిన వారందరికి పెన్షన్లు ఇచ్చే గొప్ప కార్య క్రమాన్ని సీఎం కేసీఆర్ మాత్రమే నిర్వహించారన్నారు. ఇటీవల రాష్ట్రవ్యాప్తంగా పదిలక్షల కొత్తపెన్షన్లు మంజూరు చేయడం జరిగిందన్నారు. కార్యక్రమంలో ఎంపీడీవో హాషీం, నాయకులు నామాల బుచ్చయ్య, వీరస్వామి, రాంరెడ్డి, యాదగిరి, శంకర్, అనిత, శ్రీనివాస్, బొల్లపల్లి మంజుల, రమ్య, సునీత పాల్గొన్నారు.



# రాష్ట్ర అభివృద్ధికి విరోధి కేంద్రం

## ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగిరిరెడ్డి



**బచ్చన్నపేట, ఆగస్టు27, ప్రభాతవార్త:**
నాలుగున్నర కోట్ల రాష్ట్రప్రజలు పోరాడి సాధించుకున్న తెలంగాణ రాష్ట్రాన్ని అన్నిరంగాలలో ఎదగనీయకుండా కేంద్ర ప్రభుత్వం అభివృద్ధి విరోధిగా మారినదని ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగిరిరెడ్డి అన్నారు. శనివారం మండలకేంద్రంలోని ప్రధాన చౌరస్తాలో ధర్నా, రాస్తారోకో నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ జనగామనుంచి బచ్చన్నపేట మీదుగా దుద్దెడ వరకు ఫోర్‌లైన్ నిర్మాణం కోసం కేంద్రం నిధులను మంజూరు చేసి నిర్మాణ పనులను మాత్రం చేపట్టడం లేదన్నారు. బచ్చన్నపేట నుంచి దుద్దెడ వరకు ఉన్న రోడ్డు పెద్దపెద్ద గుంతలు ఏర్పడడంతో ఆ గుంతలలో వాహనదారులు అదుపుతప్పి పడి రోజుకోప్రమాదం జరుగుతుందన్నారు. ఈదారిగుండా ప్రయాణం చేయాలంటే నరకానికి దారిలా మారిందన్నారు. ఫోర్‌లైన్ నూతన రోడ్డునిర్మాణానికి టెండర్లు పిలిచి పనులు తొందరగా జరిగేలా చూడాలని అన్నారు. కార్యక్రమంలో రైతుబంధు సమితి జిల్లా కో-ఆర్డినేటర్ ఇద్రి రమణారెడ్డి, జడ్పీవైస్‌చైర్‌పర్సన్ గిరబోయిన భాగ్యలక్ష్మి, ఎంపీపీ భావండ్ల నాగజ్యోతి, తెరాస మండల అధ్యక్షులు చంద్రారెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ పులిగిల్ల పూర్ణచందర్, సర ్పంచ్‌ల ఎంపీటీసీ ఫోరం మండల అధ్యక్షుడు గంగం సతీష్‌రెడ్డి,దూడల కనకయ్య, మల్లారెడ్డి, చల్లాశ్రీనివాస్‌రెడ్డి, వెంకటేశ్వర్‌రెడ్డి, కొండివెంకట్‌రెడ్డి, ఆయా గ్రామా సర్పంచ్‌లు, ఎంపీటీసీలుపాల్గొన్నారు.

# జనగామ ఏసీపీగా కె.దేవేందర్ రెడ్డి

**ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :**



జనగామ ఏసీపీగా కొత్త దేవేందర్‌రెడ్డిని నియమిస్తూ తెలంగాణ రాష్ట్ర డీజీపీ మహేందర్ శనివారం ఉత్తర్వులు జారీ చేశారు. జనగామలో పనిచేస్తున్న ఏసీపీ గజ్జి కృష్ణను డీజీపీ కార్యాలయంలో రిపోర్టు చేయాలని ఉత్తర్వులను వెలువరించారు. కాగా, జనగామ ఏసీపీగా గజ్జి కృష్ణ నియమితులై పదకొండు నెలల కాలంలోనే ఇక్కడి నుంచి బదిలీ కావడం విశేషం.

# అభినయశ్రీకి డీఈవో రాము అభినందనలు

**స్టేషన్‌ఘన్‌పూర్, ఆగస్టు27, ప్రభాతవార్త:**
మండలంలోని చాగల్లు గ్రామ ఉన్నత పాటశాల విద్యార్థిని ఆకుల అభినయశ్రీ నేషనల్ మీన్స్ కం మెరిట్ స్కాలర్‌షిప్ పొందడం జరిగింది. ఈసందర్భంగా శనివారం జనగామ జిల్లా విద్యాధికారి కె.రాము అభినయశ్రీని అభినందించారు. ఈకార్యక్రమంలో సర్పంచ్ పోగుల సారంగపాణి, ప్రధానోపాధ్యాయులు కొమురయ్య, ఎస్ఎంసీ చైర్మన్ సమ్మయ్య, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



# ఆంగ్లమాధ్యమ బోధనపై అవగాహన కల్పించాలి



## డీఈవో కె.రాము

**స్టేషన్‌ఘన్‌పూర్, ఆగస్టు27, ప్రభాతవార్త:**
స్టేషన్‌ఘన్‌పూర్ మండలం చాగల్లు, తాటికొండ గ్రామంలోని ఉన్నత పాఠశాలలో నిర్వహించిన పేరెంట్స్ టీచర్స్ సమావేశాన్ని జనగామ జిల్లా విద్యాధికారి కె.రాము శనివారం తనిఖీ చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విద్యాశాఖ ఉన్నతాధికారుల ఆదేశానుసారం ప్రతినెలా మూడవ శనివారం పాఠశాలలో విద్యార్థులు తల్లిద్రండులతో సమావేశం నిర్వహించాలని తెలిపారు. ఒకవేళ మూడవ శనివారం సెలవు దినం అయితే నాల్గవ శనివారం రోజున సమావేశం నిర్వహించాలని తెలిపారు.ప్రతీ పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు ఒక ఆహ్వానపత్రం ద్వారా విద్యార్థుల తల్లిదండ్రులకు సమావేశానికి ఆహ్వానించాలని సూచించారు. ప్రతీ తరగతిలోని విద్యార్థుల యొక్క ప్రగతిని, వివిధ రంగాలలో విద్యార్థులు కనబరిచిన సామర్థ్యాన్ని వారి తల్లిదండ్రులకు తెలియచేయాలన్నారు. అలాగే ఈసమావేశంలో విద్యాపరమైన, సాంస్కృతిక పరమైన, ప్రథమిక పాఠశాలలో తొలిమెట్టు కార్యక్రమం అమలుపై విషయ అవగాహన కల్పించాలని తెలిపారు. మన ఊరు, మనబడి ఆంగ్లమాధ్యమ బోధనపై తల్లిదండ్రులకు అవగాహన కల్పించాలన్నారు. విద్యార్థుల హాజరుపెంపుదల కోసం తీసుకునే చర్యలపై చర్చలు నిర్వహించాలని, విద్యార్థుల శారీరక, మానసిక ఆరోగ్యంపై తల్లిదండ్రులతో చర్చించాలని, పాఠశాల ప్రగతికి తగుసూచనలు, సలహాలు తీసుకోవాలన్నారు. ప్రధానోపాధ్యాయులు బాధ్యతగా గ్రామసర్పంచ్, ఎస్ఎంసీ చైర్మన్, ఎస్ఎంసీ సభ్యులు, ఉపాధ్యాయులు, స్వయంసహాయ సంఘాల సభ్యులు మొదలగు వారితో ముందుగా సమావేశం ఏర్పాటుచేయాలన్నారు. ప్రతీ సమావేశంలో చేసిన తీర్మానాలను ఒకే రిజిష్టర్‌లోనమోదు చేయాలని, వాటిపైతదుపరి సమావేశంలో సమీక్ష నిర్వహించాలన్నారు. పాఠశాలలో నిర్వహించు వివిధ రకాల పోటీపరీక్షలు ఇన్‌స్పైర్, ఎన్ఎంఎంఎస్, ఎన్‌టీఎస్ఈ, ఒలింపియాడ్స్, మండల విద్యాశాఖ, మండల నోడల్ అధికారులు నిరంతరం పాఠశాలలను పర్యవేక్షిస్తూ తల్లిదండ్రుల సమావేశాలు కొన్నింటికి ప్రత్యక్షంగా హాజరు కావాలని, డీఆర్‌డీవో, మెప్మా, ఎస్‌హెచ్‌జీ వంటి వారి సహకారంతో సమావేశాలను విజయవంతం చేసేలా చర్యలు తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ సెక్టోరియల్ అధికారి బి.నర్సింగరావు, శ్రీనివాస్, నోడల్ అధికారి అజామోయినుద్దీన్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు జి.కొమురయ్య, కె.రాజేందర్, ఎస్ఎంసీ చైర్మన్‌లు, సీఆర్‌పీలు లవన్, జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

# గణేష్ ఉత్సవ సమితి సమావేశం

**జనగామ, ఆగస్టు27, ప్రభాతవార్త:**
జనగామ పట్టణంలోని సంతోషిమాత దేవాలయంలో గణేష్ ఉత్సవ సమితి ఆధ్వర్యంలో మండప నిర్వాహకుల సమావేశం శనివారం నిర్వహించారు. సమావేశంలో ఈ సంవత్సరం జరిగే నిమజ్జనాన్ని నెల్లుట్ల చెరువులో ఏర్పాటు చేయాలని ఏకగ్రీవంగా తీర్మానించారు. అలాగే మండప నిర్వాహకులను వేధించవద్దని విజ్ఞప్తిచేశారు. సాంస్కృతిక కార్యక్రమాలతోపాటు గోపూజ చేయాలని మండప నిర్వాహకులను కోరారు. కార్యక్రమంలోఉత్సవ సమితి జిల్లా అధ్యక్షులు మంచాల రవీందర్, విశ్వహిందూ పరిషత్ జిల్లా కార్యదర్శి బచ్చు బాలనారాయణ, పట్టణ అధ్యక్షుడు గునిగంటి రామకృష్ణ, రమేష్, రంగ నర్సింగరావు, బుస కేదార్, ఎల్లయ్య, వివిధ మండపాల నిర్వాహకులు పాల్గొన్నారు.



# ప్రజాసంగ్రామ యాత్రకు తరలిన బీజేపీ నాయకులు



**బచ్చన్నపేట, ఆగస్టు27, ప్రభాతవార్త:**
బచ్చన్నపేట మండలం నుంచి బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు బండిసంజయ్‌కుమార్ చేపట్టిన మూడోవిడత ప్రజాసంగ్రామ యాత్రకు పెద్దఎత్తున బయలుదేరి వెళ్లారు. యాత్రకు వెళ్లిన వారిలో బీజేపీ మండల అధ్యక్షులు సద్దిసోమిరెడ్డి, జిల్లాఉపాధ్యక్షులు బెజాడి బీరప్ప, మండల ప్రధాన కార్యదర్శి జూకంటి గణేష్,పోతుల వెంకటేశ్,నరేందర్‌రెడ్డి, కొడ్వటూరుఎంపీటీసీ నీల శైలజ రమేష్, కిసాన్‌మోర్చ మండల అధ్యక్షులు మల్లారెడ్డి, దళితమోర్చ అధ్యక్షులు నీలం సిద్దులు, యువమోర్చ మండల అధ్యక్షులు బంగారు మహేష్, దబ్బకుంటపల్లి ఉపసర్పంచ్ రాపాక రాజు, జిల్లా కార్యవర్గ సభ్యులుశీలం కోటి రాజు తదితరులు ఉన్నారు.

### పాలకుర్తిలో..:

బండిసంజయ్ ప్రజాసంగ్రామ యాత్ర ముగింపు సందర్భంగా హన్మకొండ ఆర్ట్స్ కళాశాల మైదానంలోజరిగే బహిరంగ సభకు మండల అధ్యక్షులు కమ్మగాని శ్రీకాంత్ ఆధ్వర్యంలో శనివారం తరలివెళ్లారు. ఈ సందర్భంగా జిల్లా ఉపాధ్యక్షులు దొంగరి మహేందర్, కార్యదర్శి శ్రీనివాస్‌రెడ్డి హాజరై మాట్లాడుతూ రానున్న రోజుల్లో బీజేపీ అధికారంలోకి రావడం ఖాయం అన్నారు. కార్యక్రమంలోనాయకులు దుంపల సంపత్, రవికుమార్, నిరంజన్‌రెడ్డి, రామారావు, మహేందర్, సోమేశ్వర్, మహేష్, హరికృష్ణ, మల్లయ్య పాల్గొన్నారు.

# బీజేపీలో చేరికలు..

**దేవరుప్పుల, ఆగస్టు27, ప్రభాతవార్త:**
దేవరుప్పుల మండలకేంద్రంలో టీఆర్ఎస్‌పార్టీ నుంచి భారీగా బీజేపీ రాష్ట్ర నాయకులు లేగ రాంమోహన్‌రెడ్డి ఆధ్వర్యంలో బీజేపీ పార్టీలో చేరారు. ఈసందర్భంగా లేగ రాంమోహన్‌రెడ్డి మాట్లాడుతూ నియోజకవర్గంలో ఎర్రబెల్లి అకృత్యాలు భరించలేక నేడు అన్ని అన్నివర్గాల ప్రజలకు సముచిత స్థానం కల్పిస్తున్నందుకే నేడు బీజేపీకి ఆకర్షితులై పెద్దఎత్తున చేరుతున్నారన్నారు. కార్యక్రమంలో బీజేపీ జిల్లా ఉపాధ్యక్షులు దుబ్బ రాజశేఖర్‌గౌడ్, మండల అధ్యక్షులు భాగాల నవీన్‌రెడ్డి, చింత సృజన్, పెద్దగోని రాజు పాల్గొనగా, బీజేపీలో చేరిన వారిలో గడ్డం స్వామి, బాకి ఉప్పలయ్య, జలగం యాదగిరి, గట్టగల్లరాజు, ఉప్పలశ్రీను, ఎలగర్తిసోమయ్య, బొందుల రాజు తదితరుల నాయకులు ఉన్నారు.



# అధిక సాంద్రత పద్ధతితో అధిక దిగుబడి..

### జిల్లా వ్యవసాయాధికారి విజయ భాస్కర్



**చిట్యాల, ఆగష్టు 27, ప్రభాతవార్త**

పత్తి పంటలో అధిక సాంద్రత పద్ధతిలో పత్తి సాగు చేస్తే అధిక దిగుబడులు పొందవచ్చునని జిల్లా వ్యవసాయ అధికారి విజయ భాస్కర్ అన్నారు. మండలంలోని చల్లగరిగ గ్రామానికి చెందిన సామల వెంకటేశ్వర్లు పత్తి పంటలో క్షేత్ర ప్రదర్శన నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ..ఈపద్ధతిలో సాగు చేస్తే అక్టోబర్, నవంబర్ నెలల్లో పంట చేతికి వస్తుందని పేర్కొన్నారు. గులాబి రంగు పురుగు ఉధృతి తగ్గుతుందన్నారు. పత్తి మొక్క పెరుగుదలను నియంత్రించడానికి మెపీక్యాట్ క్లోరైడ్‌ని ఒక లీటర్ నీటికి 1ఎంఎల్ మందుని పిచికారి చేయాలని సూచించారు. ఆయన వెంట మండల వ్యవసాయ అధికారి నాలిక రఘుపతి, వ్యవసయా విస్తరణ అధికారులు మసున, రూపిక, రైతులు పాల్గొన్నారు.




# బిజేపి యాత్రకు తరలిన బిజేపి శ్రేణులు

**కాటారం, ఆగష్టు 27, ప్రభాతవార్త**

బిజేపి రాష్ట్ర అధ్యక్షుడు, కరీంనగర్ ఎంపి బండి సంజయ్ మేడవ విడత ప్రజా సంగ్రామ యాత్ర ముగింపు సభకు జాతీయ అధ్యక్షుడు జగత్ ప్రకాష్ నడ్డా ముఖ్య అతిధిగా విచ్చేస్తున్న సందర్భంగా కాటారం మండలం నుండి బిజేపి మండల పార్టీ అధ్యక్షుడు బొమ్మన భాస్కర్ రెడ్డి ఆధ్వర్యంలో వరంగల్‌లో జరిగే బహిరంగ సభకు తరలి వెళ్లారు. ఈకార్యక్రమంలో జిల్లా కోశాధికారి దుర్గం తిరుపతి, జిల్లా మహిళా మెర్చా ప్రధాన కార్యదర్శి, చింతకాని ఎంపిటీసీ విజయా రెడ్డి, కిసాన్ మెర్చా ప్రధాన కార్యదర్శి బండం మల్లారెడ్డి, జిల్లా ఎస్పీ కార్యదర్శి సకినారం శ్రీహరి, మండల ప్రధాన కార్యదర్శి గంట అంకయ్య, మండల యూత్ అధ్యక్షుడు ముద్ర కోళ్ల సుధాకర్, మండల మైనార్టీ అధ్యక్షుడు యూత్ ప్రధాన కార్యదర్శి మంత్రి




సునీల్, బూత్ అధ్యక్షుడు మధుసూదన్ రావు, పాడి నరేష్, కంకణాల మల్లారెడ్డి, నాయకులు, కార్యకర్తలు తరలి వెళ్లారు.

# సంగ్రామ యాత్రకు తరలిన బిజేపి శ్రేణులు

**పలిమెల, ఆగష్టు 27, ప్రభాతవార్త**

ప్రజా సంగ్రామ యాత్రకు బిజేపి రాష్ట్ర రథసారధి బండి సంజయ్ మొదలు పెట్టిన ప్రజా సంగ్రామ యాత్ర మూడవ విడత ముగింపు సందర్భంగా వరంగల్‌లో జరుగుతున్న సమావేశానికి జాతీయ అధ్యక్షుడు జేపి నడ్డా హజరౌతున్నట్లు తెలుపుతూ పలిమెల మండలం నుండి బిజేపి శ్రేణులు శనివారం తరలి వెళ్లారు. రాష్ట్ర నాయకులు చంద్రుపట్ల సునీల్ రెడ్డి ఆదేశాల మేరకు మండల అధ్యక్షుడు కోయల్కర్ నిరంజన్ ఆధ్వర్యంలో పలిమెల బిజేపి నాయకుఉల, కార్యకర్తలు తరలి వెళ్లారు.



# మండలానికి 1260 ఆసరా ఫెన్షన్‌లు మంజూరు

### చిట్యాల ఎంపిడిఓ రామయ్య

**చిట్యాల, ఆగష్టు 27, ప్రభాతవార్త**



ప్రభుత్వం ఇటీవల నూతనంగా మంజూరు చేసిన ఆసరా ఫెన్షన్‌లు మండలానికి 1260 మంజూరయ్యాయని ఎంపిడిఓ రామయ్య, ఎంపిఓ రామకృష్ణలు తెలిపారు. ఇందులో 481 57-64 ఏండ్లు నిండిన వారికి మంజూరు అయ్యాయని, 305 వృద్ధాప్య ఫింఛన్‌లు, 274 వితంతు, 100 వికలాంగుల ఫించన్‌లు, 37చేనేత, 50గీత కార్మికుల ఫించన్‌లు, 12 ఒంటిరి మహిళ ఫించన్‌లు, ఒకటి బీడీ కార్మాకురాలికి ఫించన్‌లు మంజూరు అయినట్లు వారు తెలిపారు. నూతనంగా మంజూరైన ఫించన్ కార్డులను ఆదివారం ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణా రెడ్డి చేతుల మీదుగా పంపిణీ చేయనున్నట్లు వారు తెలిపారు. మొదటి విడుతలో దూద్‌పల్లి, ఒడితల, గోపాలపురం, కొత్తపేట, ముచినిపర్తి, చల్లగరిగ, జూకల్ గ్రామాలలో పంపిణీ చేయడం జరుగుతుందని తెలిపారు. పించన్‌లు మంజూరు అయిన లబ్దిదారులు స్వయంగా వచ్చి ఫించన్ కార్డును పొందాలని వారు తెలిపారు.

# బహిరంగ సభకు తరలిన బిజేపి శ్రేణులు



**చిట్యాల, ఆగష్టు 27, ప్రభాతవార్త**

హన్మకొండలో జరిగే బిజేపి ప్రజా సంగ్రామ యాత్ర ముగింపు బహిరంగ సభకు బిజేపి మండల అధ్యక్షుడు వెంకటేష్ గౌడ్ జెండా ఊపి వాహన శ్రేణిని ప్రారంభించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ..ప్రజా సమస్యలను తెలుసుకునేందుకు తమ నేత బండి సంజయ్ చేపట్టిన పాదయత్రాకు టిఆర్ఎస్ నాయకులు అడుగడుగునా అడ్డు తగిలి ఆటంకాలు సృష్టిస్తూ, అక్రమ కేసులను బనాయించారని ఆరోపించారు. ధర్మబద్ధంగా సాగే ఏపోరాటం అయినా చివరికి విజయం సాధిస్తుందని గుర్తు చేశారు. ఈకార్యక్రమంలో మండల, గ్రామ, బూత్ కమిటీ నాయకులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ బీసీ సెల్ మండల అధ్యక్షునిగా మాదాటి శ్రీనివాస్ గౌడ్



**నెక్కొండ, ఆగస్టు 27, ప్రభాతవార్త**

నెక్కొండ మండల కాంగ్రెస్ పార్టీ అనుబంధ సంఘమైన బీసీ సెల్ మండల అధ్యక్షునిగా సూరిపల్లి గ్రామానికి చెందిన సొసైటి మాజీ చైర్మన్ మాదాటి శ్రీనివాస్ గౌడ్,ఉపాధ్యక్షులుగా బోళ్ల వీరస్వామి, జంగిలి రాములు, ప్రధాన కార్యదర్శిగా ఎడ్ల వెంకన్న, సహయ కార్యాదర్శులుగా కావటి కోటేశ్వర్, బత్తిని శ్రీధర్, కోశాధికారిగా కొనుగోటి సురేష్, కార్యవర్గ సభ్యులుగా నర్రా సరేష్, పసునూటి యాకయ్య, మట్ట భిక్షపతి, సంగని వీరన్న, జంగిలి ఉపేందర్‌లను నియామిస్తూ వరంగల్ జిల్లా కాంగ్రెస్ బీసీ సెల్ అధ్యక్షుడు ఓర్సు తిరుపతి నియామక పత్రాన్ని అందించారు. శనివారం నెక్కొండ మండల కేంద్రంలో ఆర్ అండ్ బీ అతిథి గృహంలో ఏఐసీసీ సభ్యులు, నర్సంపేట మాజీ ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి ఆదేశాల మేరకు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బక్కి అశోక్ అధ్యక్షతన కాంగ్రెస్ పార్టీ సమావేశం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా బీసీ సెల్ అధ్యక్షులు ఓర్సు తిరుపతి, నర్సంపేట కాంగ్రెస్ పార్టీ కన్వీనర్ తక్కలపల్లి రవీంద్రరావు, జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి రావుల హరీష్ రెడ్డి , బీసీ సెల్ జిల్లా ఉపాధ్యక్షుడు సాంబయ్య హాజరై మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ బీసీ కులాలకు తగిన ప్రధాన్యతనిస్తుందని, జనాభా లో సగ భాగం ఉన్న బీసీలకు రాబోయే రోజులలో, పార్టీ పదవులలో సముచిత స్థానం కల్పిస్తుందని, తెలంగాణ వచ్చేది కాంగ్రెస్ ప్రభుత్వమే అన్నారు. నూతనంగా ఎన్నికైనా కమిటీ సభ్యులందరూ రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభివృద్ధి కోసం పాటుపడాలని కోరారు. ఈ కార్యక్రమంలో నెక్కొండ పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పెండ్యాల హరిప్రసాద్, కాంగ్రెస్ నాయకులు కొల్లి వెంకటసుబ్బారెడ్డి, ఈదునూరి సాయికృష్ణ, మాజీ ఉపసర్పంచ్ కుసుమ చెన్నకేశవులు, మూసిన శ్రీనివాస్, రాచకొండ రఘు, బండి శివకుమార్, బక్కి నరేష్ తదితరులు పాల్గొన్నారు.

# డాక్టరేట్ పొందిన ఉపాధ్యాయుడికి సన్మానం

**జఫర్‌గడ్, ఆగస్టు27, ప్రభాతవార్త:**

మండలంలోని కూనూరు జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాల, ప్రాథమిక పాఠశాలలో పనిచేస్తూ రాష్ట్ర గవర్నర్ డాక్టర్ తమిళిసై సౌందర రాజన్ చేతుల మీదుగా డాక్టరేట్ పొందిన డాక్టర్ కుందూరు సుధాకర్‌ను ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు శనివారం సన్మానించారు. సుధాకర్ చరిత్ర విభాగంలో పోర్ట్స్ అండ్ మిలటరీ అడ్మినిస్ట్రేషన్ అండర్ కాకతీయ అనే అంశంపై పరిశోధన చేసినందుకు గాను డాక్టరేట్ పట్టా అందుకున్నారు. ఈ సందర్భంగా డాక్టర్ సుధాకర్‌ను ప్రధానోపాధ్యాయులు పర్వేజ్, ఉపాధ్యాయులు వెంకటేశ్వర్లు, రమేష్‌బాబు, చంద్రమోహన్, రవి, గిరిజ, ప్రభాకర్, స్వరూప, అనిల్, వేణుగోపాల్, విజయశ్రీ, సిరాజుద్దీన్, శంకర్, యాదగిరి, ఉమా, సంఘ సేవకులు పల్లెరాజిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# మృతుల కుటుంబాలకు మంత్రి పరామర్శ

**పాలకుర్తి / దేవరుప్పుల, ఆగస్టు27, ప్రభాతవార్త:**

పాలకుర్తి మండలంలోని విష్ణుపురం శివారు వడ్డెర కాలనీకి చెందిన బొమ్మశెట్టి కుమార్ మరణించడంతో శనివారం రాష్ట్ర పంచాయతీరాజ్‌శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు ఆయన పార్థివదేహంపై పుష్పగుచ్ఛం ఉంచి నివాళులర్పించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ మృతుడి కుటుంబానికి అండగా ఉంటానని తెలిపారు. అన్నివిధాల సహాయ సహకారాలు అందిస్తామన్నారు. మంత్రి వెంట ఎంపీపీ నల్లనాగిరెడ్డి, గ్రామసర్పంచ్ బుర్క కుమారస్వామి, జడ్పీటీసీ పి.శ్రీనివాసరావు, ఎంపీటీసీ మాటూరి యాకయ్య, మండల పార్టీ అధ్యక్షుడు పి.నవీన్, ఉపసర ్పంచ్ వి.రవి తదితరులు పాల్గొన్నారు.

### దేవరుప్పుల మండలంలో..:

దేవరుప్పుల మండలంలోని రాంబోజిగూడెం గ్రామ ఉపసర్పంచ్ గొడుగు



వేణు తండ్రి గొడుగు అబ్బయ్య మరణించగా ఆయన భౌతికకాయంపై రాష్ట్ర పంచాయతీరాజ్‌శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు పూలమాలవేసి నివాలుర్పించారు. అనంతరం వారి కుటుంబాన్ని పరామర్శించారు. కార్యక్రమంలో పలువురు టీఆర్ఎస్ కార్యకర్తలు, నాయకులు, ప్రజలుపాల్గొన్నారు.

జయశంకర్ వార్త
భూపాలపల్లి, కాటారం, ఏటూర్‌నాగారం, ములుగు

## జీఎంను సన్మానించిన ఉద్యోగులు

భూపాలపల్లి, ఆగస్టు27, ప్రభాతవార్త

సింగరేణి ఎస్సీ, ఎస్టీ ఉద్యోగుల సంఘం భూపాలపల్లి ఏరియా వైస్ ప్రసిడెంట్ బందెల చందర్‌రావు ఆద్వర్యంలో జనరల్ మేనేజర్ బళ్లారి శ్రీనివాసరావును శనివారం సాయంత్రం ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా జీఎం శ్రీనివాసరావును శాలువా కప్పి సనా ్మనం చేసి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పర్సనల్ మేనేజర్ అజ్మీర తుకారాం, జనరల్ సెక్రటరి ఆంతోటి నాగేశ్వర్‌రావు, వ్యవస్థాపక అధ్యక్షుడు ఎంవి రావు, లైజన్ ఆఫీసర్ చంద్రశేఖర్‌రావు, నాయకులు డి కిష్టస్వామి, సిహెచ్ ప్రసాద్, పి శ్రావన్, పర్స శ్రీనివాస్, సంజీవరావు, రాజేష్, భద్రయ్య, సురిమిల్ల శ్రీనివాస్, వెంకటేష్, సోతుకు సమ్మయ్య పాల్గొన్నారు.



## కాంగ్రెస్‌లో చేరిన కిషోర్‌రెడ్డి



భూపాలపల్లి, ఆగస్టు27, ప్రభాతవార్త

భూపాలపల్లి పట్టణ బీజేపీ ప్రధాన కార్యదర్శి ఉప్పుగళ్ల కిషోర్‌రెడ్డి శనివారం భూపాలపల్లి నియోజక వర్గ కాంగ్రేస్ పార్టీ ఇంచార్జీ గండ్ర సత్యనారాయణరావు సమక్షంలో చేరారు. ఈ కార్యక్రమంలో నాయకులు మహేందర్, తోట రంజిత్, రాకేష్, సాయితేజ తదితరులు పాల్గొన్నారు.

## జంగేడు విద్యార్థికి బాసర ఐఐఐటిలో సీటు



భూపాలపల్లి, ఆగస్టు27, ప్రభాతవార్త

భూపాలపల్లి మున్సిపాలిటి పరిధిలోని జంగేడు ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో చదువుతున్న విద్యార్థి నీరటి అంజలీదేవికి బాసర ట్రిపుల్ ఐటీలో సీటు సంపాదించారు. ఈ సందర్భంగా శనివారం పాఠశాల ఆవరణలో ఇంచార్జీ హెచ్ఎం బిఎస్‌రెడ్డి అధ్యక్షతన జరిగిన కార్యక్రమంకు డీఈఓ రాజేందర్ ముఖ్య అతిధిగా హాజరూ ట్రిపుల్ ఐటికి ఎంపికైన విద్యార్థిని శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. ప్రభుత్వ పాఠశాలలో నాణ్యత కలిగిన విద్య అందుతుందని అనటానికి ఇదే నిదర్శనమని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ దేవానాయక్, కో ఆప ్షన్ మెంబర్ దొంగల అయిలయ్య, పోషయ్య, హనీఫ్, బాబురావు, హేమలత, షరీఫ్, రవీందర్, వాణి, రాజేంద్రమ్మ, సుభాకర్‌రెడ్డి, ముస్తాక్, వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

## మాగోడు పట్టించుకోరా సీఎం సారూ

స్టేషన్‌ఘన్‌పూర్, ఆగస్టు27, ప్రభాతవార్త:

పేస్కేలు జీవో విడుదల చేయాలని డిమాండ్‌చేస్తూ రాష్ట్ర కమిటీ మేరకు స్టేషన్‌ఘనపూర్ డివిజన్‌కేంద్రంలో వీఆర్‌ఏలు చేపట్టిన నిరవధిక సమ్మె శనివారం నాటికి 34వ రోజుకు చేరుకుంది. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ అసెంబ్లీ సాక్షిగా తమ పేస్కేల్ జీవో విడుదల చేస్తామని చెప్పిన సీఎం కేసీఆర్ ఆ ఊసే మరిచిపోయారని వాపోయారు. నిరవధిక సమ్మె చేపట్టి 34రోజులు కావస్తున్నా సీఎం నిమ్మకునీరెత్తినట్లు ఉన్నారని విమర్శించారు. ఇప్పటికైనా సీఎం స్పందించి పేస్కేల్ జీవోను వెంటనే విడుదల చేయాలని వారు కోరారు. అర్హత కలిగిన వీఆర్‌ఏలకు పధోన్నతులు కల్పించాలని, సీనియర్ వీఆర్‌ఏల స్థానంలో వారి వారసుకుల ఇవ్వాలని డిమాండ్‌చేశారు. కార్యక్రమంలో మండల అధ్యక్షుడు పాలెపు శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి ఎలిశాల రాము, శివ,రమ్యజ్యోతి,సరోజ, రాజేశ్వరి, యాదేవ్, అభి, రాజు, రాజ్‌కుమార్, యాకయ్య, కనకయ్య పాల్గొన్నారు.



## ప్రభుత్వ పాఠశాలలను భలోపేతం చేయాలి



దుగ్గొండి, ఆగస్టు 27, ప్రభాతవార్త

గ్రామాల్లో ప్రభుత్వ పాఠశాలలను భలోపేతం చేసేవిధంగా ప్రతి ఒక్కరు కృషి చేయాలని ప్రధానోపాధ్యాయుడు ప్రవీన్‌కుమార్ అన్నారు. మండల కేంద్రం ప్రభుత్వ హైస్కూల్‌లో విద్యార్థుల తల్లిదండ్రులతో శనివారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థుల సంఖ్యను పెంచే విధంగా ప్రతి ఒక్కరు పాటుపడాలన్నారు. ఉచిత విద్య, పాఠ్యపుస్తకాలు, రవాణా సౌకర్యం మధ్యాహ్నభోజనం ఉపకార వేతనం, ప్రభుత్వమే అందిస్తున్నారు. ప్రభుత్వ పాఠశాలలో ఉత్తమ ఫలితాలు వస్తాయన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు భద్రయ్య, గణేష్, బూర్గు అశోక్, యాదగిరి, కర్ణాకర్, రాజు తదితరులు పాల్గొన్నారు.

## వీఆర్‌ఏలకు పే స్కేలు అమలు చేయాలి




దుగ్గొండి, ఆగస్టు 27, ప్రభాతవార్త

వీఆర్‌ఏలకు పేస్కేలు అమలు చేసి ఆదుకోవాలని వీఆర్‌ఏల సంఘం మండల శాఖ అధ్యక్షుడు తాళ్ల సారయ్య అన్నారు. మండల కేంద్రంలో శనివారం నాటికి నిరవదిక సమ్మె 34వ రోజుకు చేరుకుంది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత 34 రోజుల నుండి సమ్మె చేస్తున్నా పాలకులు నిమ్మకు నీరెత్తినట్లుగా వ్యవహరిస్తున్నారని విమర్శించారు. చాలిచాల వేతనాలతో అనేక ఇబ్బందులు పడుతున్నా ఎవరు పట్టించుకోవడం లేదన్నారు. ఎన్నికల ముందు ఇచ్చిన వాగ్ధానాలను నెరవేర్చడంలో పాలకులు పూర్తిగా విఫలం అయ్యారన్నారు. ఈ కార్యక్రమంలో పర్లపల్లి రవీందర్, దాసరి సారంగం, తెప్పపైడి, సుద్దపల్లి రాజు, కీసరి ఎల్లయ్య, గై నాగరాజు, బూమ రంజిల్, పూజరి స్రవంతి, బందెల శ్రీనివాస్, రావుల బిక్షపతి, సుధాకర్, సంజీవ, ఐలు, స్వామి, శ్రీలత, నర్సయ్య, మురళి, శ్రీమాత, పాషా, రమేష్, సదానందలు పాల్గొన్నారు.

## తండాలను జీపీలుగా మార్చిన తెరాస ప్రభుత్వం

పాలకుర్తి, ఆగస్టు27, ప్రభాతవార్త:

తండాలను జీపీలుగా మార్చిన ఘనత తెరాస ప్రభుత్వానికి దక్కిందని టీఆర్‌ఎస్ మండలపార్టీ అధ్యక్షుడు పి.నవీన్ అన్నారు. శనివారం మండలంలోని హట్యాతండా కాశగూడెం, ముస్కోళ్లగూడెంలో టీఆర్‌ఎస్‌పార్టీ కార్యకర్తల సమాఏశం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన హాజరై మాట్లాడుతూ రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి దయాకర్‌రావు ఆదేశాల మేరకు సమావేశాలునిర్వహిస్తున్నామని తెలిపారు. ప్రతీ కార్యకర్తను కంటికి రెప్పలా కాపాడుకుంటామని అన్నారు. కార్యకర్తలు అధైర్యపడవద్దని మంత్రి అండగాఉంటారని అన్నారు. ఎలాంటి సమస్యలున్నా తన దృష్టికి తీసుకరావాలన్నారు. సమావేశంలో సర్పంచ్ మహేందర్, నాయకులు మనోహర్, వెంకన్న, రసూల్, కరీం,కాశీ, మదార్,నాగుల్, చంద్రయ్య, లక్ష్మణ్ పాల్గొన్నారు.

## సీఎం చిత్రటానికి పాలాభిషేకం



భూపాలపల్లి, ఆగస్టు27, ప్రభాతార్త

జయశంకర్ భూపాలపలిల జిల్లా కేంద్రంలో మైనార్టీ గురుకుల విద్యాలయం, స్టడీ సెంటర్ కోసం సీఎం కేసిఆర్ ఐదు ఎకరాల స్థలంను కేటాయించినందున శనివారం ఆయన చిత్ర పటంకు పాలాభిషేకం చేశారు. పట్టణంలోని అంబేద్కర్ సెంటర్ వద ్ద నిర్వహించిన కార్యక్రమంలో టిఆర్‌ఎస్ నాయకులు, ముస్లీం పెద్దలు, విద్యార్థులు సీఎం కేసిఆర్ చిత్రపటంకు క్షీరాభిషేకం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ముస్లీం మైనార్టీ విద్యార్థుల కోసం భూపాలపల్లి మారుమూల ప్రాంతంలో విద్యాలయ భవన నిర్మాణం కోసం ఐదు ఎకరాలను కేటాయించినందుకు సీఎం కేసిఆర్‌కు, మైనార్టీ శాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్, భూపాలపల్లి ఎంఎల్ఎ గండ్ర వెంకటరమణారెడ్డి, రాష్ట్ర మైనార్టీ విద్యా సంస్థల సెక్రటరి షఫీ ఉల్లా, టిఆర్‌ఎస్ జిల్లా అధ్యక్షురాలు గండ్ర జ్యోతి, కలెక్టర్ భవేష్‌మిశ్రా, జిల్లా మైనార్టీ అధికారి బుర్ర సునిత, భూపాలపల్లి ఆర్డీఓ శ్రీనివాస్, తహసీల్దార్ ఇక్బాల్‌లకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ సెగ్గెం వెంకటరాణి, వైస్ చైర్మన్ కొత్త హరిబాబు, పట్టణ అధ్యక్షుడు కటకం జనార్ధన్, జిల్లా నాయకులు బుర్ర రమేష్, క్యాతరాజు సాంబమూర్తి, బండారి రవి, కో ఆప్షన్ మెంబర్ ఎండి ఇర్ఫానీ, పట్టణ అధ్యక్షుడు బాబుమియా, ఎండి రహీం, ఎండి యాకుబ్, రాష్ట్ర కో ఆప్షన్ మెంబర్ సభ్యుల సంఘం అధ్యక్షుడు రహీంమహ్మద్, రాజ్‌మహ మ్మద్, మసీద్ అధ్యక్షుడు ఎండి కమల్‌పాష, ఎండి వాలీపాష, మైనార్టీ కాలేజీ ప్రిన్సిపాల్ తాటి వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## ఈనెల 29న జాతీయ క్రీడా దినం

భూపాలపల్లి, ఆగస్టు27, ప్రభాతవార్త

ఈనెల 29న జాతీయ క్రీడా దినోత్సవం మేజర్ ద్యాన్ చంద్ జన్మదినంను పురస్కరించుకొని జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలో జిల్లా స్థాయి బాస్కెట్ బాల్ పోటీలు నిర్వహించటం జరుగుతుందని స్పోర్ట్స్ సూపర్‌వైజర్ పర్స శ్రీనివాస్, కోచ్ తిరుపతి, శరత్ తెలిపారు. పట్టణంలోని బిఆర్ అంబేద్కర్ స్టేడియంలో నిర్వహించే ఈ పోటీలు అండర్ 19 విద్యార్థులకు మాత్రమే వర్తిస్తుందని, ఉదయం 8 గంటలకు నిర్వహించే ఈ పోటీలకు క్రీడాకారులు అధిక సంఖ్యలో హాజరు కావాలని కోరారు.

## జనగామ ఆర్‌టీసీ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం

జనగామ, ఆగస్టు27, ప్రభాతవార్త:

తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ ఆధ్వర్యంలో శనివారం రక్తదాన శిబిరం నిర్వహించారు. శిబిరంలో 50మంది రక్తదానం చేయడం జరిగింద న్నారు. రక్తదానం చేసిన వారికి ధ్రువపత్రాలు అందచేసినట్లు డిపో మేనేజర్ తెలిపారు. ఈ కార్యక్రమానికి డిపో మేనేజర్ జ్యోత్స్న, డిస్ట్రిక్ట్ ఆస్పత్రి సూపరింటెండెర్ సుగుణాకర్‌రాజు, డాక్టర్ నరేష్‌బాబు, డాక్టర్ రామనర్సయ్య, బ్లడ్‌బ్యాంక్ ల్యాబ్‌టెక్నిషియన్ సంపత్,కౌన్సిలర్ చందు పాల్గొన్నారు.



## గ్రామంలో సమస్యలు పరిష్కరించాలి

మరిపెడ, ఆగస్టు 27, ప్రభాతవార్త:

గ్రామంలో మౌళిక సదుపాయాలు లేక ప్రజలు అనేక ఇబ్బందులు పడుతున్నారని సిపిఎం మండల నాయకులు బాణాల రాజన్న అన్నారు. శనివారం మండలంలోని తాళ్లఊకల్ గ్రామంలో సిపిఎం గ్రామశాఖ సమావేశం శివకృష్ణ అధ్యక్షతన జరగగా ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ భారతదేశానికి స్వాతంత్ర్యం వచ్చి 75 సం॥లు గడిచిన నేటి వరకు గ్రామాల సమస్యలు పూర్తి స్థాయిలో పరిష్కరించడంలో పాలకులు విఫలమయ్యారన్నారు. 57 సం॥లు నిండిన ప్రతి ఒక్కరికి ఆసరా ఫించన్లు మంజూరు చేయాలని కోరారు. ప్రజలకు సీజనల్ వ్యాధులు దరి చేరకుండా గ్రామాలతో పాటు గిరిజన తండాలలో ఉచిత వైద్య శిబిరాలను ఏర్పాటుచేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో దేవయ్య, లచ్చయ్య, రామకృష్ణ, క్రాంతి కుమార్, తదితరులు పాల్గొన్నారు.



## మహబూబాబాద్ వార్త

మహబూబాబాద్, తొర్రూరు

## రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయాలి

బయ్యారం, ఆగస్టు 27, ప్రభాతవార్త:

వచ్చే నెల 4న ఖమ్మం జిల్లా కేంద్రంలో రామనర్సయ్య విజ్ఞాన కేంద్రంలో జరగనున్న ప్రగతిశీల, హమాలీ, మిల్ వర్కర్స్ రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయాలని భారత కార్మిక సంఘాల సమైఖ్య జిల్లా ప్రధాన కార్యదర్శి బిల్లకంటి సూర్యం అన్నారు. శనివారం మండల కేంద్రంలోని సంఘం కార్యాలయంలో కార్మికులతో కలిసి గోడపత్రికలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కార్మికులకు ఎలాంటి భద్రత లేదని వివిధ రంగాలలో పని చేస్తున్న కార్మికులకు సరైన సౌకర్యాలు కల్పించక ఇబ్బందులు పడుతున్నారన్నారు. అందుకే హక్కుల సాధన కోసం చేపట్టే ఈ మహాసభలకు కార్మికులు హాజరై విజయవంతం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో లచ్చయ్య, ధనుంజయ, రమేష్, గుట్టయ్య, జాని, నారాయణ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.



## బండి సభకు బయలుదేరిన బిజెపి నాయకులు

తొర్రూర్, ఆగస్టు 27, ప్రభాతవార్త:



బండి సంజయ్ ప్రజా సంగ్రామ యాత్రకు పాలకుర్తి నియోజక వర్గ ఇంచార్జి పెదగాని సోమయ్య ఆధ్వర్యంలో తొర్రూరు ప్రాంత బిజెపి నాయకులు వరంగల్ సభకు బయలు దేరారు. శనివారం పట్టణ కేంద్రంలోని అతిధి గృహం ముందు పార్టీ శ్రేణులనుద్దేశించి ఆయన మాట్లాడుతూ వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో బండి సంజయ్ సారధ్యంలో కాషాయ జెండా తెలంగాణలో ఎగురవేయాలన్నారు. ఈ కార్యక్రమంలో పల్లె కుమార్, రాంమోహన్ రెడ్డి, పైండ్ల రాజేష్, శ్రీమాన్, కొలుపుల శంకర్, నవీన్, రాజ్‌కుమార్, తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించాలి

బయ్యారం, ఆగస్టు 27, ప్రభాతవార్త:

ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు ఉపాధ్యాయులు నాణ్యమైన విద్యను అందించేందుకు కృషి చేయాలని ప్రభుత్వ పాఠశాల ప్రధానోపాధ్యాయులు గుగులోతు రవీందర్ నాయక్ అన్నారు. శనివారం మండలంలోని కొత్తగూడ ప్రభుత్వ పాఠశాలలో ఉపాధ్యాయులు విద్యార్ధులతో కలిసి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాఠశాలకు మూడు గదులు మంజూరు కాగా టెండర్లు కూడా పూర్తయ్యా యని పిల్లల కోసం గ్రామస్తులు దుస్తులు, టై, బెల్టుల కోసం ఆర్థిక సాయాన్ని చేశారన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ చింత వెంకట రమణ, పాఠశాల చైర్మన్ రమాదేవి, కార్యదర్శి వట్టం సురేందర్, తల్లిదండ్రులు, తదితరులు పాల్గొన్నారు.



## విద్యార్థులకు ఏకరూప దుస్తులు పంపిణి

గార్ల, ఆగష్టు27 ప్రభాతవార్త:



తెలంగాణ రాష్ట్రప్రభుత్వం ఉచితంగా అందిస్తున్న ఏకరూప దుస్తులను మండల పరిధి మర్రిగూడెం పంచాయితీ తిర్లాపురం ప్రాథమిక పాఠశాలలో శనివారం ఏర్పాటు చేసిన దుస్తుల పంపిణి కార్యక్రమంలో సర్పంచ్ భూక్య బుజ్జి ముఖ్య అతిథిగా పాల్గొని విద్యార్థులకు పంపిణి చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతు ధనికపేద తారతమ్యాలు చూపకుండా ఏకరూప దుస్తులు విద్యార్థుల మద్య క్రమశిక్షణ కలిగిస్తుందన్నారు. ప్రభుత్వ పాఠశాలలో నాణ్యమైన ఉచిత విద్యతో పాటు మద్యాహన భోజనం ఉచిత పాఠ్యపుస్తకాలు రాష్ట్రప్రభుత్వం అందిస్తుందని, విద్యార్థులు సద్వినియోగం చేసుకొని పట్టుదలతో చదివి భవిష్యత్‌లో ఉన్నతస్థాయి చేరుకోవాలని కోరారు. ఈకార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాద్యాయులు నాగేశ్వరరావు, వార్డు సభ్యురాలు బాణోత్‌సింధు, కాంగ్రేస్ పార్టి మండల మహిళా అద్యక్షురాలు యనుముల గంగ, ఉపాద్యాయులు, విద్యార్థులు, తదితరులున్నారు.

## రక్తదానం చేయడం మరొకరికి ప్రాణం కాపాడినట్లే

### - డిపో మేనేజర్ కె. కల్పన

మహబూబాబాద్ రూరల్, ఆగస్టు 27, ప్రభాతవార్త:

సమాజంలో ప్రతి ఒక్కరు తన వంతు బాధ్యతగా రక్తదానం చేసి ఆపదలో ఉన్నవారిని ఆదుకోవాలని డిపో మేనేజర్ కె. కల్పన అన్నారు. శనివారం జిల్లా కేంద్రంలోని ఆర్టీసీ డిపో ఆవరణలో ఆర్టీసీ చైర్మన్ ఆదేశాల మేరకు స్వతంత్ర భారత వజ్రోత్సవ ఉత్సవాలలో భాగంగా రాష్ట్ర వ్యాప్తంగా ఆర్టీసీ డిపోలలో రక్తదాన శిభిరం ఏర్పాటుచేయాలని పిలుపు మేరకు ఈ కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రక్తదాన శిభిరం నిర్వహించడానికి సహకరించిన రెడ్‌క్రాస్ సొసైటీ అధ్యక్షులు వరప్రసాద్‌తో పాటు ఇతర స్వచ్ఛంద సంస్థల సభ్యులు, డిపో ఉద్యోగులు, కార్మికులందరికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పట్టణ ట్రాఫిక్ ఎస్సై ఎండి గాలీబ్, విద్యావిధాన పరిషత్ సభ్యులు డా॥ భార్గవ్, నేత్ర అవయవదాన కన్వీనర్ పరకాల రవీందర్, నిజాముద్దీన్, అజీముద్దీన్, వీరారెడ్డి, పట్టాభి లక్ష్మయ్య, ఏబి చారి, తదితరులు పాల్గొన్నారు.



## ఆపదలో ఉన్నవారికి ముఖ్యమంత్రి సహాయ నిధి

చిన్నగూడూరు, ఆగస్టు 27, ప్రభాతవార్త:

కొంతమంది ఆపదలో ఉన్నప్పుడు ముఖ్యమంత్రి సహాయ నిధికి ధరఖాస్తులు చేసుకుంటే దాని ద్వారా ప్రభుత్వం వారికి ఆసరా కల్పించేందుకుగాను కృషి చేస్తుందని డోర్నకల్ ఎమ్మెల్యే రెడ్యానాయక్ అన్నారు. శనివారం మండలంలోని ఉగ్గంపల్లి గ్రామ తన నివాసంలో నియోజకవర్గంలోని వివిధ మండలాలకు చెందిన బాధిత కుటుంబాలకు సిఎం సహాయ నిధి ద్వారా మంజూరైన చెక్కులను అందచేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం పేద వర్గాలకు అండగా ఉంటుందని, అనేక సంక్షేమ పథకాలు అమలుచేస్తుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు పెద్ది వెంకన్న, యాదగిరి రెడ్డి, దేవేందర్, అయూబ్ పాషా, తదితరులు పాల్గొన్నారు.



## ఈ నెల 29న డివిజన్ కేంద్రంలో జాతీయ పతకావిష్కరణ

తొర్రూరు, ఆగస్టు 27, ప్రభాతవార్త:



స్వతంత్ర భారత వజ్రోత్సవాలలో భాగంగా ఈ నెల 29న రెవెన్యూ డివిజన్ కేంద్రంలో 100 ఫీట్ల జాతీయ పతాకాన్ని ఆవిష్కరించడం జరుగుతుందని ఆర్డీవో రమేష్ తెలిపారు. శనివారం డివిజన్ కేంద్రంలోని ఆర్డీవో కార్యాలయంలో వివిధ శాఖల అధికారులతో, ప్రజాప్రతినిధులతో కలిసి సమావేశంలో ఆయన మాట్లాడుతూ జెండా ఆవిష్కరాణానంతరం దేశభక్తి గీతాలాపన ఉంటుందని, అందుకు ప్రజాప్రతినిధులు, అధికారులు ఈ వేడుకలకు హాజరు కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీపి చిన్న అంజయ్య, జెడ్పీటీసి మంగళంపల్లి శ్రీనివాస్, మున్సిపల్ చైర్మన్ రాంచంద్రయ్య, అధికారులు, ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల అధ్యాపకులు, తదితరులు పాల్గొన్నారు.

## అధిక సాంద్రత పత్తి పంటను పరిశీలన

పెద్దవంగర,ఆగష్టు 27,ప్రభాతవార్త



మండలంలోని ఆలేరు గ్రామంలో వ్యవసాయ అధికారుల సూచనల మేరకు 18 ఎకరాల్లో రైతులు వేసిన అధిక సాంద్రత పత్తి పంటను శనివారం కెవికె మల్యాల కోఆర్డినేటర్ డాక్టర్ మాలతీ,జిల్లా వ్యవసాయ అధికారి ఛత్రునాయక్,వ్యవసాయ సంచాలకులు లక్ష్మీనారాయణతోపాటు మండల వ్యవసాయ అధికారి నెలకుర్తి రవీందర్‌రెడ్డిలు పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ....జిల్లాలో అధిక సాంద్రత పత్తి పంటను 100 ఎకరాల్లో రైతులు పంటను వేసుకోగా,నెల్లికుదురు మండలంలోని ఆలేరు గ్రామానికి చెందిన రైతులు 18ఎకరాల్లో సాగుచయగా,గ్రామానికి చెందిన రూపిరెడ్డి గోపాల్‌రెడ్డి,కాలేరు గోపాల్ పత్తి పంటను పరిశీలించి,తగిన సలహాలు,సూచనలు చేసినట్లు తెలిపారు.



# తొర్రూరు వార్త

## బాధిత కుటుంబాలకు మంత్రి పరామర్శ



పెద్దవంగర,ఆగష్టు 27,ప్రభాతవార్త

మండల కేంద్రంలోని కొరిపల్లి గ్రామానికి చెందిన తెరాస సీనియర్ నాయకులు దోనాల కరుణాకర్,రత్నకర్‌ల తల్లి సుగుణమ్మ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన విషయం తెలిసిందే,బాధిత కుటుంబానికి శనివారం మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు పరామర్శించారు.వారి కుటుంబానికి పార్టీ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు.అనంతరం ఇటివల రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన ఊట్ల గణేష్ కుటుంబాన్ని పరామర్శించారు.అనంతరం గ్రామ నాయకులతో కాసేపు ముచ్చటించారు.గ్రామంలో అభివృద్ధి పనుల గురించి అడిగి తెలుసుకున్నారు.ఆయన వెంట మండల అధ్యక్షుడు ఈదురు ఐలయ్య,మండల అభివృద్ధి కమిటీ చైర్మన్ రామచంద్రయ్య శర్మ,మండల ప్రధాన కార్యదర్శి సంజయ్ కుమార్,సర్పంచ్ గాజుల శోభప్రసాద్, ఎంపిటిసి ఎర్ర సబితావెంకన్న,మాజీ సర్పంచ్ జ్ఞానేశ్వరచారి,నాయకులు సుధీర్‌బాబు,ముజీబుద్దిన్,ముత్తినేని శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## తల్లిదండ్రులు భాగస్వాములవ్వాలి



పెద్దవంగర,ఆగష్టు 27,ప్రభాతవార్త

పాఠశాల అభివృద్దిలో తల్లిదండ్రులు భాగస్వాములవ్వాలని ఇంచార్జి ప్రధానోపాధ్యాయుడు సిహెచ్ రాజలింగం అన్నారు.శనివారం మండల కేంద్రంలోని జడ్పీ ఉన్నత పాఠశాలలో విద్యార్థిల తల్లిదండ్రులతో మనఊరు మనబడి కార్యక్రమంలో భాగంగా సమావేశం నిర్వహించారు.ఈ సంరద్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి తరగతిలోని విద్యార్థి తల్లిదండ్రులు ప్రతి నెల మూడో శనివారం సమావేశం ఉంటుందని ఆ సమావేశానికి హజరుకావలన్నారు. పాఠశాల విద్యార్థుల సమస్యలు, లోపాలు ఉంటే సరిదిద్దుకోవాడానికి ఇది ఎంతో ఉపయుక్తంగా ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు,విద్యార్థుల తల్లిదండ్రులు తదితరుల పాల్గొన్నారు.

## ఈనెల 31లోపు ఈకేవైసీ చేయించుకోవాలి

లింగాలఘణపురం, ఆగస్టు27, ప్రభాతవార్త:

రైతులు పీఎం కిసాన్ కోసం ఈకేవైసీ చేయించుకోవాలని లింగాలఘణపురం మండల ఏవో వెంకటేశ్వర్లు ఒక ప్రకటనలో తెలిపారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రధానమంత్రి కిసాన్ సమ్మాన్‌నిధి(పీఎం కిసాన్)పథకం ద్వారా ప్రతి విడతలో 2వేల చొప్పున సంవత్సరానికి రూ.6వేలు రైతులు లబ్ధిపొందుతుండగా ఇప్పటివరకు 11విడతలలో రైతుల బ్యాంక్ ఖాతాలో డబ్బులు జమచేయబడినవి. కానీ ఈనెల 31లోపు బ్యాంక్ అకౌంట్‌నంబర్‌కి ఆధార్ నంబర్ అనుసంధానం చేసుకోకపోతే రైతులకు 12వ విడత నుంచి డబ్బులు జమచేయబడవన్నారు.. కావున వెంటనే రైతులు సమీప మీసేవా కేంద్రంలో ఈనెల 31లోపు ఈకేవైసీ చేయించుకోవాలన్నారు. లింగాలఘణపురం మండలంలో ఇంకా 2500మంది రైతులు ఈకేవైసీ చేయించుకోవాల్సిన వారు ఉన్నారన్నారు.

## సామాజిక వేత్తకు ఘన సన్మానం



నల్లబెల్లి, ఆగస్టు 27, ప్రభాతవార్త

ఇటీవల రాష్ట్రస్థాయి ఉత్తమ సామాజిక సేవ సార్వభౌమ అవార్డు అందుకున్నసామాజిక వేత్త కవి బట్టు సాంబయ్యను పిఆర్‌టియు తెలంగాణ నల్లబెల్లి మండల శాఖ ఆధ్వర్యంలో స్థానిక జిల్లా పరిషత్ సెకండి పాఠశాలలో భోజన విరామ సమయంలో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న మండల అధ్యక్ష కార్యదర్శులు నకిరెడి మహేందర్, ఉడుత రాజేందర్‌లు మాట్లాడుతూ దళిత బిడ్డఅయిన బట్టు సాంబయ్య, గత పుష్కర కాలంగా మండలంలోని అనేక సామాజిక సేవా కార్యక్రమాలు, పలు సమస్యల పరిష్కార కోసం ఉద్యమమే ఊపిరిగా ముందుకు సాగుతూ తన గలంతో పాటులు రాసిప్రజలను చైతన్యవంతం చేసిన మహనీయుడని వారు గుర్తు చేశారు. ప్రభుత్వ పాఠశాలల్లోని మౌళిక వసతుల కల్పన ఏర్పాటు కోసం కృషి చేసిన సాంబయ్య అభినందనీయుడన్నారు. బట్టు సాంబయ్యకు ఈ అరుదైన గౌరవం దక్కడం సంతోషకరమని ఇంకా సేవారంగాలలో ముందుకు సాగి జాతీయ స్థాయిలో పేరు తెచ్చుకోవాలని వారు పేర్కొన్నారు. అనంతరం పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఏ.రామస్వామి, చేతుల మీదుగా శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షుడు పోలోజు బిక్షపతి, ఏ రామచంద్రు, గౌను చంద్రశేఖర్, రాష్ట్ర ఉపాధ్యక్షుడు జక్కుల సుభాష్, జిల్లా ఉపాధ్యక్షుడు కందకట్ల నాగరాజు, మండల అధ్యక్షుడు శనిగరం శ్రీనివాస్, సీనియర్ ఉపాధ్యాయులు పురంభద్రీనాద్,పద్మజ, మోహన్‌లాలు, స్వర్ణలత,చమంత తదితరులు పాల్గొన్నారు.

## విశ్వమాత మథర్ థెరిస్సా



నల్లబెల్లి, ఆగస్టు 27, ప్రభాతవార్త

ప్రపంచంలోని అనేక దేశాలను పర్యటించి భారతదేశంలో అట్టడుగు పేద వర్గాలకు అనేక రకాల జబ్బులతో కూడిన వ్యక్తులకు సేవ చేసి విశ్వమాతగా పేరుతెచ్చుకున్న మహనీయురాలు మథర్ థెరిస్సా అని నల్లబెల్లి సర్పంచ్ నానబోయిన రాజారం పేర్కొన్నారు. శనివారం మండల కేంద్రంలోని గ్రామ పంచాయతీ కార్యాలయం ఆవరణంలో మథర్ థెరిస్సా జన్మదిన వేడుకలు పీస్ ఫర్ ఆల్ నేషన్ స్వచ్ఛంద సంస్థ అధ్యక్షుడు సాల్మాన్ రాజ్ అధ్యక్షత నిర్వహించగా ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న సర్పంచ్ రాజారాం ఎంపిటిసి జన్ను జయరావులు మాట్లాడుతూ మానవ సమాజంలో సామాజిక సేవా అనేది పవిత్రమైనదని ఇలాంటి మహత ్తర సేవలు ఎంచుకొని కుష్టి రోగులకు అనాథలకు,అన్నార్థుల కేకలు పెడుతున్న పేదవారిని అక్కున చేర్చుకొని ఆకలి తీర్చిన మతృముర్తి మథర్ థెరిస్సా అని అందుకే ఆమె విశ్వమాత అయ్యారపి ఆయన గుర్తు చేశారు. నేటి యువత విద్యార్థులు, మథర్ థెరిస్సా సేవలను ఆదర్శంగా తీసుకొని సమాజ సేవలో అనునిత్యం నిమగ్నం కావాల ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి దర్మేందర్, సామాజిక వేత్త బట్టుసాంబయ్య, పరికి రత్నం నాగెల్లి ప్రకాష్, పొడేటి సాగర్, కొండి అశోక్, కోడూరి చందు, నాగెల్లి సుమన్ తదితరులు పాల్గొన్నారు.

## కార్యకర్తలను కంటికి రెప్పలా కాపాడుకుంటాం



నెల్లికుదురు,ఆగష్టు 27,ప్రభాతవార్త

తెరాస పార్టీకి చెందిన కార్యకర్తను కంటికి రెప్పలా కార్యకర్తలను కాపాడు కుంటామని ఎమ్మెల్సీ తక్కెళ్ళపల్లి రవీందర్‌రావు అన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... మండలంలోని శ్రీరామగిరి గ్రామానికి చెందిన తెరాస కార్యకర్త గొల్లపెల్లి నరేష్‌గౌడ్ అనారోగ్యంతో హైద్రాబాద్‌లోని యశోద సూఫర్ స్పెషాలిటీ అస్పత్రిలో వెను న్నపూస నొప్పికి శస్త్రచికిత్సకోసం అస్పత్రి యాజమాన్యంతో మాట్లాడి శస్త్రచికిత్స చేయించామన్నారు.అంతే కాకుండా ప్రభుత్వంచే సిఎం సహాయనిధి ద్వార కుటుంబానికి ఆర్థిక సహాయం చేపిస్తామని కుటుంబానికి హామీ ఇచ్చారు.ఆపదలో ఉన్న పార్టీ కార్యకర్తలను ఎల్లవేళల ఆదుకోవడానికి తాముశాయశక్తులా కృషిచేయనున్నట్లు తెలిపారు.

## రాజస్థాన్ యువకుల పాదయాత్ర



నెల్లికుదురు,ఆగష్టు 27,ప్రభాతవార్త

రాజస్థాన్ యువమండల్ తొర్రూరు వారి ఆధ్వర్యంలో పాదయాత్రగా తొర్రూరు నుండి బయల్దేరి శనివారం నెల్లికుదురు మండలానికి చేరుకున్నారు.ఈ సందర్భంగా బాద్యులు కళ్యాణ్‌సింగ్,అర్‌పి సింగ్,వి గోపాల్‌రావు,సర్వన్‌లు మాట్లాడుతూ...ప్రతియేటా భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని ఇల్లందు ప్రాంతంలో ఉన్న బాబ రాందేవ్ దేవాలయాన్ని సందర్శించేందుకు తొ ర్రూరు నెల్లికుదురు,మహ-బాద్ దాదాపు 150 కిలో మీటర్లు కాలినడకన మీదుగా దేవాలయం చేరుకుని క్రపత్యేక పూజలు నిర్వహించనున్నట్లు తెలిపారు.

## ధరలను పెంచి సామాన్య మానవుడిపై పెనుభారం

దుగ్గొండి, ఆగస్టు 27, ప్రభాతవార్త

పెట్రోల్ డిజిల్ వంట గ్యాస్ ధరలు పెంచి సామాన్య మానవుడిపై పెనుభారం మోపుతున్నారని ఏఐఎఫ్‌డిడబ్ల్యూ జిల్లా కార్యదర్శి వంగాల రాగసుద అన్నారు. మండలంలోని గిర్నిబావిలో శనివారం సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు నిత్యవసర సరుకుల ధరలను పెంచి సామాన్య మానవుడు కొనలేని పరిస్థితి నెలకొందన్నారు. బస్‌చార్జీలు విద్యుత్ చార్జీలు పెంచి నిరుపేద బస్సు ఎక్కలేని పరిస్థితి నెలకొందన్నారు. కరోనా విపత్తులో ప్రజల జీవితాలతో చలగాటం ఆడుతున్నారన్నారు. కార్పొరేట్ శక్తులకు ప్రజాధనాన్ని దారపోస్తూ సంపన్నుల సేవలో తెలియాడుతున్నారన్నారు. మహిళలపై రోజు రోజుకు అగాయిత్యాలు హత్యలు విపరీతంగా పెరిగిపోతున్నాయన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కమిటీ నాయకులు పేరబోయిన రమ, గటిక జమున, గానిపాక బిందు, ఇటుకాల స్వాతి, బెల్లంపల్లి భారతి, పెండ్యాల మాధవి, కల్లెపెల్లి సాంబలక్ష్మి తదితరులు ఉన్నారు.






## హాజరుశాతం మెరుగు పరచడానికి సహకరించాలి

*గూడూరు, ఆగస్టు 27, ప్రభాతవార్త*

విద్యార్థుల హాజరుశాతం మెరుగు పరచడానికి వారి తల్లిదండ్రులు సహకరించాలని గూడూరు బాలికల ఉన్నతపాఠశాల హెచ్ఎం స్వరూప కోరారు. పాఠశాల ప్రాంగణంలో శనివారం నిర్వహించిన టీచర్ ్స అండ్ పేరేంట్ ్స సమావేశంలో హెచ్ఎం మాట్లాడారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు ప్రతి నెల మూడవ శనివారం ఈ సమావేశాలు నిర్వహించడం జరుగుతుందని, విద్యార్థుల తల్లిదండ్రులు ఈ సమావేశాలకు తప్పకుండా హాజరై తమ పిల్లల ప్రగతిని సమీక్షించాలని కోరారు. ఈ సమావేశాల్లో విద్యార్థుల విద్యా ప్రగతి, హాజరు తీరు, విద్యార్థుల ప్రవర ్తనా సమస్యలు, పాఠశాల అభివృద్ధి, మధ్యాహ్నభోజనం అమలు తదితర అంశాలను ఎజెండాగా పెట్టుకొని సమీక్షించడం జరుగుతుందన్నారు. ఈ అంశాలపై విద్యార్థుల తల్లిదండ్రులు తమ సూచనలు, సలహాలు ఇవ్వడంతో పాటు పిల్లలను క్రమం తప్పకుండా పాఠశాలకు పంపించేందుకు అవసరమై చర్యలపై చర్చించవచ్చన్నారు. పిల్లల గురించి మాట్లాడే సమావేశానికి తల్లిదండ్రులు తక్కువ సంఖ్యలో హాజరు కావడం విచారకరమన్నారు. వసతిగృహాల్లో ఉంటున్న విద్యార్థుల తల్లిదండ్రులు కూడా హాజరు కావాలని కోరారు. పాఠశాలలోజరిగిన ఈ మొదటి సమావేశంలో ఎస్ఎంసి చైర్మన్ బల్సుకూరి సంపత్, ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.



## అసంక్రమిత వ్యాధుల సర్వేపై పరిశీలన

*గూడూరు, ఆగస్టు 27, ప్రభాతవార్త*

రక్తపోటు, మధుమేహం వంటి అసంక్రమిత వ్యాధులతో భాధపడుతున్న వారిని గుర్తించేందుకు నిర్వహించిన సర్వే వివరాలను డబ్ల్యుహెచ్ఓ కన్సల్టెంట్ డాక్టర్ సురేష్ శనివారం పరిశీలించారు. ఈమేరకు మండలంలోని అయోధ్యాపురం ప్రాథమిక ఆరోగ్య కే ంద్రాన్ని డిఐఓ డాక్టర్ రాజేంద్రప్రసాద్‌తో కలిసి సందర్శించారు. ఈ సందర్భంగా పిహెచ్‌సి పరిధిలో అసంక్రమిత వ్యాధులు కలిగి ఉన్న వారి సంఖ్య సర్వే ప్రకారం ఎంత ఉందన్నదానితో పాటు వారికి ప్రభుత్వ, ప్రైవేటు పరంగా అందిస్తున్న మందుల వివరాలపై కూడా అడిగి తెలుసుకున్నారు. సర్వే సందర్భంగా తయారు చేసిన రికార్డులను ఈ సందర్భంగా పరిశీలించారు. అదే విధంగా పిహెచ్‌సి పరిధిలో కోవిడ్ బూస్టర్ డోస్ అందరికీ వేసే విధంగా చర్యలు చేపట్టాలని వైద్యాధికారులు, సిబ్బందిని కోరారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారి సాయినాథ్, హెచ్ఇఓ లోక్యా తదితరులు పాల్గొన్నారు.



## పట్టింపులేని అధికారులను బదిలీ చేయాలి

*గంగారం, ఆగస్టు 27, ప్రభాతవార్త*

ఏజెన్సీలోని కొత్తగూడ, గంగారం మండలాల ఆదివాసీ ప్రజల సమస్యల పట్ల పట్టింపులేని అధికారులను బదిలీ చేయాలని తుడుందెబ్బ రాష్ట్ర కార్యదర్శి బూర్క యాదగిరి డిమాండ్ చేసారు. గంగారంలో శనివారం జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఏజెన్సీ ఆదివాసీల సమస్యల గురించి తెలుసుకునేందుకు ఐటిడిఎ పిఓ అంకిత్ ఆధ్వర్యంలో ఈనెల 25న కొత్తగూడలో నిర్వహించిన గిరిజన దర్బార్‌కు హాజరైన ఈ రెండు మండలాల వివిధ శాఖల అధికారులు తమకేమీ పట్టనట్లు వ్యవహరించడం భాధాకరమన్నారు. ప్రాజెక్టు అధికారి ఒకవైపు ఆదివాసీల నుండి ధరఖాస్తులు స్వీకరిస్తూ వారి సమస్యలను అడిగి తెలుసుకుంటుంటే మండల అధికారులు మాత్రం దర్జాగా సెల్‌ఫోన్లలో చాటింగ్‌లు చేస్తూ, గేమ్స్ ఆడుతూ కాలక్షేపం చేయడం విడ్డూరంగా ఉందన్నారు. ఏజెనీ ్స ప్రజల సమస్యలు పట్టించుకోకపోవడమే కాకుండా, ఏజెన్సీ ప్రాంత మేజిస్ట్రేట్ అయిన పిఓను కూడా గౌరవించకుండా ప్రవర్తించిన అధికారులను సస్పెండ్ చేయాలని డిమాండ్ చేసారు. ఈ సమావేశంలో తుడుందెబ్బ నాయకులు సువర్ణపాక వెంకటరత్నం, ఈసం నాగేశ్వర్‌రావు, పొడుగు సురేష్, పెసా కమిటి అధ్యక్షుడు ఈక సురేందర్, పర్షక వీరస్వామి పాల్గొన్నారు.



## మధ్యాహ్నభోజన కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

*కేసముద్రం, ఆగస్టు 27, ప్రభాతవార్త*

ప్రభుత్వ పాఠశాలల్లో పని చేస్తున్న మధ్యాహ్న భోజన కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని ఎంసిపిఐయు జిల్లా కార్యదర్శి కంచ వెంకన్న డిమాండ్ చేసారు. మండలంలోని ఉప్పరపల్లి, అర్పనపల్లి, కాట్రపల్లి గ్రామాలలోని ప్రభుత్వ పాఠశాలలను ఎఐకెఎఫ్ ఆధ్వర ్యంలో శనివారం సందర్శించి అక్కడ పని చేస్తున్న మధ్యాహ్నభోజన కార్మికులతో మాట్లాడి వారి సమస్యలను తెలుసుకున్నారు. ఈ సందర్భంగా వెంకన్న మాట్లాడుతూ పెరిగిన ధరలకు అనుగుణంగా భోజన కార్మికులకు ఇచ్చే రేట్లను పెంచాలని, గత ఐదు మాసాలుగా పెండింగ్‌లో ఉన్న బిల్లులను వెంటనే చెల్లించాలని డిమాండ్ చేసారు. బిల్లులు సకాలంలో రాకపోవడం వల్ల కార్మికులు బయట అప్పులు తెచ్చి భోజనం వండి వడ్డిస్తున్నారని అన్నారు. బిల్లుల చెల్లింపులో జాప్యం వల్ల మధ్యాహ్న భోజన కార్మికులకు ఎలాంటి ప్రయోజనం లేకుండా పోతున్నదన్నారు. పాఠశాలల్లో మధ్యాహ్నభోజనం తయారీకి ఉచితంగా గ్యాస్ పంపిణి చేయాలని డిమాండ్ చేసారు. ఉప్పరపల్లి ప్రాథమిక పాఠశాలలో కూలిపోయి ఉన్న వంట షెడ్డు స్థానంలో కొత్తది నిర్మించాలని కోరారు. మధ్యాహ్నభోజన కార్మికుల సమస్యలు పరిష్కరించన పక్షంలో దశలవారీ ఆందోళనలు చేపడతామన్నారు. ఈ కార్యక్రమంలో ఎఐకెఎఫ్ రాష్ట్ర కమిటి సభ ్యుడు జాటోతు బిచ్యా, భోజన కార్మికులు రజిత, పద్మ, రేణుక, యాదమ్మ, సావిత్రి పాల్గొన్నారు.



## రోటరి క్లబ్ ఆధ్వర్యంలో సైకిల్ అందజేత

*గంగారం, ఆగస్టు 27, ప్రభాతవార్త*

మండలంలోని కోమట్లగూడెం గ్రామానికి చెందిన నిరుపేద విద్యార్థిని శ్రీరామోజు శ్రీవనికి రోటరీ క్లబ్‌వారి ఆధ్వర్యంలో ఉచితంగా సైకిల్ అందజేసారు. ఈ సందర్భంగా గ్రామానికి చెందిన కోదండరామాలయ చైర్మన్ సైప సురేష్ మాట్లాడుతూ సమాజిక సేవలో భాగంగా నర్సంపేట రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో మండలంలో ఉన్న పేద విద్యార్థులను గుర్తించి వారికి అవసరమైన సహాయసహకారాలు అందించే లక్ష్యంతో ఉన్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో రోటరీక్లబ్ అధ్యక్షుడు గుడుపురి పవన్, కార్యదర్శి బాదం రంజిత్, గండు నవీన్, శ్రీరాం కిరణ్, మాధవరెడ్డి, పాల్గొన్నారు.



## అసత్య ఆరోపణలు తగదు

*కేసముద్రం, ఆగస్టు 27, ప్రభాతవార్త*

వాస్తవాలు తెలుసుకోకుండా తప్పుడు ప్రచారాలు చేయడం తగదని ఎంపిడిఓ ఐత రోజారాణి అన్నారు. మండలంలోని పాతతండాకు చెందిన ఇస్లావత్ చందు తాను కట్టించిన 280 ఇంకుడు గుంతలకు బిల్లులు చేయడానికి డబ్బులు డిమాండ్ చేసినట్లు చేసిన ఆరోపణలను ఎంపిడిఓ ఖండించారు. తనపై, కంప్యూటర్ ఆపరేటర్‌పై ఆరోపణలు చేస్తూ మండల పరిషత్ కార్యాలయం ముందు ఈనెల 24న చందు దంపతులు నిరసనకు దిగారని, దీనిపై పోలీసలుకు సమాచారం ఇవ్వగా వీరిద్దరిని స్టేషన్‌కు తరలించి కౌన్సిలింగ్ ఇచ్చారని ఎంపిడిఓ పేర్కొన్నారు. ఆ తర్వాత పాతతండా సర్పంచ్ బాలునాయక్, కోమటిపల్లి ఎంపిటిసి భర్తతో కలిసి చందు మండల పరిషత్ కార్యాలయానికి వచ్చారని, వారి సమక్షంలో కూడా చందును ప్రశ్నించగా తౌర్యతండాలో తాను నిరి ్మంచింది 70 ఇంకుడు గుంతలు మాత్రమేనని స్పష్టం చేసాడని ఎంపిడిఓ తెలిపారు. బిల్లుల కొరకు తనను డబ్బులు ఎవరు డిమాండ్ చేయలేదని వెల్లడించారని తెలిపారు. ఈనెల 25న ఎంపిఓ, టిఎలు, పంచాయతి కార్యదర్శితో ఫీల్డ్ ఎంక్వైరీ నిర్వహించగా తండా డిమాండ్ రిజిష్టర్ ప్రకారం 182 ఇండ్లు మాత్రమే ఉండగా చందు స్వయంగా తాను ఇంకుడు గుంతలు కట్టించినట్లు 54 ఇండ్లను మాత్రమే చూపించారని ఎంపిడిఓ తెలిపారు. అందులో 19 ఇంకుడు గుంతలు అసలు కట్టనేలేదని, మరో 14 ఇంకుడు గుంతలు డ్యామేజి అయ్యాయని గుర్తించడం జరిగిందన్నారు. మిగితా వాటికి రికార్డు చేసి పేమేంట్ ఇవ్వాల్సి ఉందని తెలిపారు. చందు చేసిన ఆరోపణలు తనను మనస్తాపానికి గురి చేసాయన్నారు.

## జూనియర్ కళాశాలలో హరితహారం

*కేసముద్రం, ఆగస్టు 27, ప్రభాతవార్త*

కేసముద్రం జూనియర్ కళాశాల ప్రాంగణంలో శనివారం హరితహారం కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈమేరకు కళాశాల ఎన్ఎస్ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో ప్రాంగణంలో 100 పూలమొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఎన్ఎస్ఎస్ పిఓ కృష్ణప్రసాద్ మాట్లాడుతూ జిల్లా అడిషనల్



కలెక్టర్ అభిలాషఅభినవ్, ఇంటర్మీడియట్ జిల్లా అధికారి సత్యనారాయణల సూచనల మేరకు కళాశాల ప్రాంగణంలో హరితహారం కార్యక్రమం చేపట్టినట్లు తెలిపారు. కార్యక్రమంలో అదా ్యపకులు రమేష్‌బాబు, సంతోష్, కొమ్మాలు, వీరన్న, ప్రసాద్, బాలకృష్ణ, జ్యోతి, రాజు, శేఖర్, మధులతో పాటు కళాశాల అధ్యాపకేతర బృందం పాల్గొన్నారు.

## నిరుద్యోగ యువతకు పెన్నుల పంపిణి

*కేసముద్రం, ఆగస్టు 27, ప్రభాతవార్త*

కానిస్టేబుల్ అర్హత పరీక్షలకు సిద్దమవుతున్న నిరుద్యోగ యువకులకు నేషనల్ హ్యూమన్ రైట్ ్స జిల్లా బృందం ఆధ్వర్యంలో పెన్నులు పంపిణి చేసారు. ఈమేరకు శనివారం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మంగళంపల్లి హుసేన్ మాట్లాడుతూ ఉన్నత విద్యను అభ్యసించిన ప్రతి విద్యార్థి ప్రభుత్వ ఉద్యోగం సంపాదించాలని కోరారు. కేసముద్రం ఎంపిడిఓ రోజారాణి సహకారంతో ఈ పెన్నుల పంపిణి ప్రక్రియ చేపట్టినట్లు తెలిపారు. కార్యక్రమంలో సంస్థ మండల వర్కింగ్ ప్రసిడెంట్ పానుగంటి విష్ణువర్ధన్, రాష్ట్ర, జిల్లా జనరల్ సెక్రెటరీలు శ్రీనివాస్, రమేష్, సలహాదారు వీరయ్య, విద్యా విభాగం సంయుక్త కార్యదరి ్శ వీరభద్రం, లైబ్రరీ ఇంచార్జి రవికుమార్, శ్రీరాంప్రసాద్, సంపత్, మైబెల్లి పాల్గొన్నారు.



# కార్పోరేట్ విద్యకు ధీటుగా ప్రభుత్వ విద్య

**- నాణ్యమైన విద్య కోసం ప్రతి ఒక్కరు పని చేయాలి**

**- రాష్ట్ర గిరిజన, మహిళా శిశు సంక్షేమ శాఖమంత్రి సత్యవతి రాథోడ్**



**ప్రతినిధి, ప్రభాతవార్త, మహబూబాబాద్:**
కార్పోరేట్ విద్యకు ధీటుగా ప్రభుత్వ పాఠశాలలో నాణ్యమైన విద్యతో పాటు మెరుగైన వసతులు రాష్ట్ర ప్రభుత్వం కల్పిస్తుందని, అందుకే ఉత్తమ ఫలితాలు సాధిస్తున్నామని రాష్ట్ర గిరిజన, మహిళా శిశు సంక్షేమ శాఖామంత్రి సత్యవతి రాథోడ్ అన్నారు. శనివారం జిల్లా కేంద్రంలోని నందన గార్డెన్‌లో ఏర్పాటుచేసిన సమావేశంలో మంత్రి మాట్లాడుతూ జిల్లాలో ఈ విద్యా సంవత్సరం పదవ తరగతి పరీక్షల్లో వంద శాతం ఉత్తీర్ణత సాధించిన ప్రనభుత్వ పాఠశాలల విద్యార్థులను అభినందించినడం జరిగిందని, అలాగే పదవ తరగతి చదువుతున్న విద్యార్థులకు అవగాహన కల్పిస్తూ వారికి భరోసా ఇవ్వడం జరిగిందన్నారు. విద్యా రంగానికి ప్రభుత్వం నిధులను కేటాయించడం జరుగుతుందని, ప్రభుత్వ పాఠశాలలను ఆధునిక సౌకర్యాలతో మెరుగైన విద్యను అందించడం జరుగుతుం దన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ కె. శశాంక, ఎంపీ మాలోత్ కవిత, ఎమ్మెల్యే బానోత్ శంకర్ నాయక్, జెడ్పీ చైర్మన్ ఆంగోతు బిందు, మున్సిపల్ చైర్మన్ పాల్వాయి రాంమోహన్ రెడ్డి, జెడ్పీ కోఆప్షన్ సభ్యులు మహ్మద్ పాషా, జిల్లా విద్యా శాఖాధికారి అబ్దుల్ హై, మధుకర్ రెడ్డి, మార్నేని వెంకన్న, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# పోలీసులు, బీజేపి శ్రేణుల మధ్య ఘర్షణ



**వరంగల్ క్రైమ్, ఆగష్టు 27, ప్రభాతవార్త**
తెలంగాణ రాష్ట్ర బీజేపి అధ్యక్షుడు, కరీంనగర్ ఎంపీ బండి సంజయ్ చేపట్టిన మూడవ విడత ప్రజాసంగ్రామ యాత్ర శనివారం మధ్యాహ్నం వరంగల్‌కు చేరుకుంది. బొల్లికుంట నుంచి ప్రారంభమైన యాత్ర మిల్స్ కాలనీకి చేరుకుని అక్కడి నుంచి శివానగర్ మీదుగా బట్టల బజార్, ఎంజీఎం మీదుగా భద్రకాళీ ఆలయం వద్దకు చేరుకుంది. ఈ సందర్భంగా శివానగర్‌లోని ఇసుక అడ్డా ఏరియాకు పాదయాత్రచేరుకోగా, ఎమ్మెల్యే నరేందర్ ఇంటి ఎదుట నుంచి ర్యాలాగా వెళ్లేందుకు బీజేపి నేతలు ప్రయత్నం చేశారు. అయితే షెడ్యూల్ ప్రకారమే వెళ్లాలని పోలీసులు సూచించారు. అయినా అటువైపు నుంచే వెళ్లేందుకు బీజేపి నేతలు యత్నించారు. ఈ క్రమంలో బీజేపి నేతలకు పోలీసులకు మధ్య ఘర్షణ వాతావరణం చోటుచేసుకుంది. ఏసీపీ కలకోట గిరికుమార్ ఎర్రబెల్లి ప్రదీప్ రావువాగ్వాదానికి చోటు చేసుకుంది. ఏసీపీ కలకోట గిరికుమార్ ఎర్రబెల్లి ప్రదీప్ రావు వాగ్వాదానికి దిగగా, అనుమతి లేదని చెబితే అర్థం చేసుకోవాలని ఆగ్రహం తోసేయడంతో బీజేపి కార్యకర్తలు నాయకులు పోలీసులకు వ్యతిరేకంగా నినాదాలు చేసి నిరసణ వ్యక్తం చేశారు.



# పింఛన్‌దారులకు అండగా ప్రభుత్వం

**మంత్రి సత్యవతి రాథోడ్**

**మహబూబాబాద్ రూరల్, ప్రభాతవార్త:**
ఎంతోమందికి రాష్ట్ర ప్రభుత్వం ఆసరా పథకం ద్వారా ఫించన్లను మంజూరు చేసి అండగా నిలుస్తుందని రాష్ట్ర గిరిజన, మహిళ, శిశు సంక్షేమ శాఖామంత్రి సత్యవతి రాథోడ్ అన్నారు. శనివారం మండలంలోని కంభాలపల్లి గ్రామంలో నూతనంగా మంజూరైన ఆసరా ఫించన్ల కార్డులను లబ్దిదారులకు పంపిణీ చేశారు. అనంతరం మంత్రి మాట్లాడుతూ జిల్లాలో నూతనంగా మంజూరైన ఆసరా ఫించన్లను ఇప్పటికే పలు దఫాలుగా ఆయా ప్రాంతాలలో పంపిణీ చేయడం జరిగిందని అన్నారు. కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ కె. శశాంక, ఎంపీ మాలోత్ కవిత, ఎమ్మెల్యే బానోత్ శంకర్ నాయక్, జెడ్పీ చైర్‌పర్సన్ ఆంగోతు బిందు, జెడ్పీటీసీ లునావత్ ప్రియాంక, ఎంపీపి బానోత్ మౌనిక, ఎంపీటీసి శ్రీపాల్ రెడ్డి, సర్పంచులు సంద వీరన్న, సత్యమ్మ, జక్క లక్ష్మి, బానోత్ సుమన్, జిల్లా అధికారులు సన్యాసయ్య, రమాదేవి, నాయకులుపాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాలలను సద్వినియోగం చేసుకోవాలి

**సమగ్రమైన విద్యనందించడమే లక్ష్యం**

**విద్యార్థుల అభ్యున్నతికి కృషి**

**పేరెంట్స్,టీచర్స్ సమావేశాలకు హాజరుకావాలి**

**ములుగు జిల్లా విద్యాశాఖ అధికారి జి. పాణిని**



**వెంకటాపూర్, ఆగస్టు 27, ప్రభాతవార్త :**
నిరుపేద విద్యార్థులకు నాణ్యమైన విద ్యనందించి వారి అభ్యున్నతికి పాటుపడటమే ప్రభుత్వ లక్ష్యమని ములుగు జిల్లా విద్యాశాఖ అధికారి జి. పాణిని అన్నారు. వెంకటాపూర్ మండల కేంద్రంలోని జడ్పీహెచ్ఎస్, ఎంపీపీఎస్ పాఠశాలల్లో ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు జనగాం బాబురావు, పెండ్యాల సలేం ద్రంల ఆధ్వర్యంలో శనివారం జరిగిన పేరెంట్స్, టీచర్స్ సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజర య్యారు. విద్యార్థుల తల్లిదండ్రులు అధిక సంఖ్య లో హాజరుకావడంతో డీఈఓ సంతోషం వ్యక్తం చేశారు. విద్యార్థుల తల్లిదండ్రుల అభిప్రాయాన్ని అడిగి తెలుసుకున్నారు. కొంత మంది విద్యార్థులకు పుస్తకాలు, యూనిఫాంలు అందించాలని వారు కోరగా వెంటనే ఆయన జిల్లా టెక్స్ ట బుక్స్ ఇంచారీ జ జయదేవ్‌కు ఫోన్‌లో మాట్లాడి ప్రాథమిక స్థాయి విద్యార్థులు 1వ, 4వ తరగతులకు తెలుగు, ఇంగ్లీషులు అందజేశారు. ఉపాధ్యాయులు విద్యార్థులకు విద్యా బోధన మంచిగా చేస్తున్నారని, తమ పిల్లలు విద్యాభివృద్ధి చెందుతున్నారని, కాని విద్యార్థులకు మధ్యాహ్న భోజనం మరింత మెరుగుగా అందించాలని తల్లిదండ్రులు డీఈఓను కోరారు. ఈ సందర్భంగా డీఈఓ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో కార్పోరేట్ స్థాయి విద్యాబోధన జరుగుతుందని, పాఠశాలలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ప్రభుత్వ పాఠశాలల్లో ఈ విద్యాసంవత్సరం నుండి 1వ తరగతి నుండి 8వ తరగతి వరకు ఇంగ్ ్లషు మీడియంలో బోధన చేస్తున్నామని, విద్యార్థులకు ఉచితంగా పాఠ్య పుస్తకాలు, యూనిఫాంలు, మధ్యాహ్న భోజనం అందజేస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. ఎంఓఎం లో భాగంగా పాఠశాలలకు నిధులు కేటాయించి మౌళిక వసతులు కల్పిస్తు న్నామని అన్నారు. వెంకటాపూర్‌లో ప్రాథమిక పాఠశాలకు రూ. 6 లక్షలు, ఉన్నత పాఠశాలకు రూ. 40 లక్షలు నిధులు కేటాయించారని ఆయన తెలిపారు. విద్యార్థులను తల్లిదండ్రులు రెగ్యులర్‌గా పాఠశాలకు పంపించాలని, విద్యార్థుల ప్రగతిని ఎప్పటికప్పుడు ఉపాధ్యాయులను అడిగి తెలుసుకున్నారు. ప్రతి నెల నిర్వహించే పేరెంట్ ్స, ఉపాధ్యాయుల సమావేశానికి తల్లిదండ్రులు విధిగా హాజరయ్యారు. ఈ సమావేశంలో ఎస్ఎంసి చైర్మన్ చీకుర్తి రమేష్, ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు ఫిరోజ్, సాంబయ్య, అంబేద్కర్, మహేష్, పీఈటి నాగేందర్, రికార్డు అసిస్టెంట్ సత్యం పాథమిక పాఠశాల ఉపాధ్యాయులు వేణుగోపాల్, ప్రవీణ, రాజయ్య, జమున, లావణ్య విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.



# దెబ్బతిన్న రోడ్లకు వెంటనే మరమ్మతులు చేపట్టాలి

**-జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా**

**కాటారం, ఆగష్టు 27, ప్రభాతవార్త**



జిల్లాలో నఉరిసన భారీ వర్షాల వలన పాడైన రహదారులను వెంటనే మరమ్మతులు చేసి వాడుకలోకి తేవాలని దాని అనుగుణంగా అధికారులు వెంటనే తగు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా సంబంధిత అధికారులను ఆదేశించారు. ఇటీవల జిల్లాలో కురిసిన భారీ వర్షాల నేపథ్యంలో కాటారం మండలంలో పలు గ్రామాల్లో దెబ్బతిన్న రోడ్లను కలెక్టర్ శనివారం ఎంపిపి పంతకాని సమ్మయ్య, ఆర్అండ్‌బి, పిఆర్ అధికారులతో కలిసి పరికిపల్లి, గుమ్మల్లపల్లి, వీరాపూర్ గ్రామాలలో పర్యటించారు. రోడ్డం వద్ద నీటి వరద ప్రవాహం వల్ల మరియు వరద నీటి ప్రవాహానికి రహదారి పక్కన మట్టి కొట్టుకపోవడం వలన పలు గ్రామలకు రాకపోకలకు లేక ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని ఎంపిపి సమ్మయ్య తెలిపారు. ప్రస్తుతం పూర్తిగా ధ్వంసం అయిన రోడ్లను అం,నా వేసి వెంటనే మరమ్మతులు చేసి రాకపోకలు జరిగేలా చేడాలని, ప్రజలకు ఎలాంటి ఆటంకం కలగకుండా చర్యలు చేపట్టాలని కలెక్టర్ ఆర్అండ్‌బి అధికారులను ఆదేశించారు. భవిష్యత్తులో ఎలాంటి ఇబ్బందులు రాకుండా రోడ్డం వద్ద వందెన నిర్మాంచాలని కోరగా అంచనా వ్యయం 50లక్షలు వ్యయం అవుతుందని అధికారులు తెలుపగా ప్రభుత్వం దృష్టికి తీసుకెల్తామని కలెక్టర్ తెలిపారు. ఎంపిపి సమ్మయ్య, పిఆర్ ఈఈ వెంకటేశ్వర్లు, ఆర్అండ్‌బి డిఇలు రమేష్, సాయిలు, ఏఈలు, మండల స్పెషల్ అధికారి అక్బర్, కాటారం తహశీల్దార్ తిప్పర్తి శ్రీనివాస రావు, ఎంపిడిఓ పెద్ది ఆంజనేయులు మరియు సంబంధిత సర్పంచ్‌లు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# గణేష్ విగ్రహాల ఏర్పాటుకు తప్పనిసరి అనుమతి

**-జిల్లా ఎస్పీ సురేందర్‌రెడ్డి**

**భూపాలపల్లి, ఆగస్టు27, ప్రభాతవార్త**
ఈనెల 31 నుండి సెప్టెంబర్ 10 వరకు జరిగే వినాయక చవితి ఉత్సవాలను సక్రమంగా నిర్వహించుటకు తప్పకుండా అనుమతి పొందాలని జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఎస్పీ సురేందర్‌రెడ్డి తెలిపారు. వినాయక చవితి మండపాల ఏర్పాటు చేసే నిరా ్వహకులు తప్పనిసరిగా ఆయా ఎస్ఐ, సీఐ, డీఎస్పీల నుండి అనుమతి తీసుకోవాలన్నారు. డీఎస్పీ కార్యాలయం నందు అనుమతి కోరే ముందు పంచాయతి లేదా మున్సిపాలిటి ఫైర్ డిపార్ ్టమెంట్, విద్యుత్ శాఖ అనుమతులను జతచేయాలన్నారు. బలవంతంగా చందాలు వసూలు చేయరాదని, అటువంటి చర్యలకు పాల్పడితే 100 డయల్ చేసి సమాచారం అందించాలని సూచించారు. ప్రతి మండపంకు ఒక పోలీస్ కో ఆర్డినేటర్‌ను నియమించటం జరుగుతుందని, పాస్టర్ ఆఫ్ ప్యారీస్, కృత్రిక రంగులు ఉపయోగించిన విగ్రహాలు పర్యావరణ పరిరక్షణ నిమిత్తం ఉపయోగించరాదని, మట్టితో తయారు చేసిన విగ్రహాలను మాత్రమే వాడాలని కోరారు. వివాదస్పద స్థలంలో విగ్రహాలు పెట్టరాదని, వివరాలను పోలీసులకు ముందస్తుగా తెలియపరచాలని సూచించారు. దీపారాధన సమయం నందు విద్యుత్ షార్ట్ సర్క్యూట్ వలన అగ్ని ప్రమాదాలు జరగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు. మండపాల వద్ద రాత్రి సమయంలో కమిటీ సభ్యులు కాపలా ఉండాలని, తప్పనిసరిగా సీసీటీవీలను ఏర్పాటు చేయాలని, మండలపాల వద్ద ట్రాఫీక్‌కు అంతరాయం కలగకుండా చూడాలని, ఊరేగింపు సమయంలో నిభందనలకు విరుద్దంగా వ్యవహరించరాదని ఎస్పీ సూచించారు.